(c) Due to non-availability of labour and water because of drought conditions in the area and also due to the reported disinclination of the contractors to take up the work which is in the hilly tract.

(d) The road roller broke down on the road after 3-12-1966. It was on the road for a period of 15 to 20 days.

(e) Rs. 77,500.

శ్రీ వి మునిస్వామప్ప (వేపంజేర) : —అధ్యక్ష, ఈ రోడ్ 8 మైళ్ళే ప్రస్తుతం స్పెట్టింగ్ చేయబడింది. మిగిలిన రోడ్ ఎప్పుడు చేస్తారు? ఆ రోడ్ మీద బస్సు పోతుంది. ఇపుడు బస్సుపోవటానికి వీల్లేకుండా కష్టపడుతున్నారు. ఆ రోడ్ ఇంటీరియర్ విలేజెస్ మీదుగా పోతుంది. ఆ రోడ్ ఇప్పటికైనా ప్రారంభిస్తే బాగుంటుంది. ఇంతవరకు చేసిన పనికి దుడ్డు ఇవ్వకుండా ఉన్నారు. 13 కల్వర్ట్స్ కట్టారు. దానికి 53 వేలు ఇవ్వాలి. దానిని ఇవ్వకుండా, ఇపుడు కేటాయించిన డబ్బును తిరిగి రీ పే చేయవలసిందని అర్డర్ వేసినట్లు తెలుస్తున్నది. కాబట్టి వారికి చేసిన పనికి డబ్బు ఇచ్చి మిగిలిన పని పూర్తి చేయించాలని కోరుతున్నాను.

శ్రీ టి. రామస్వామి : —ఈ పాల సముద్రం ఫిర్కా తిరుత్తని తాలూకా నుండి పటాస్కర్ ఎవార్డువల్ల మనకు వచ్చింది. 2 న్నర లక్షల రుపాయల వర్క్ శాంక్షన్ చేసి డబ్బు కూడ ఇవ్వటం జరిగింది. కంట్రాక్టర్స్ దొరకకపోవుట చేతనో, మరొక కారణం చేతనో వారు ఆ పని చేయక పోవటమువలన ఆ డబ్బు లేప్స్ అయిపోతే రెండుసార్లు రివేలిడేట్ చేయటం జరిగింది. మళ్ళీ మూడవసారి రివేలిడేట్ చేయటానికి ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ఒప్పుకోలేదు. అయినప్పటికి సెక్రెట్ ఇయర్ దీనికోసం మన బడ్జెట్‌లో 50 వేల రుపాయలు ప్రొవైడ్ చేశాము. తప్పనిసరిగా ఖర్చు చేస్తాము.

(శ్రీ జి. శివయ్య :—పంచాయితీరాజ్‌కు సంబంధించిన సమస్య. This area was formerly in Chittor District. Regarding that can you . . .

(శ్రీ టి. రామస్వామి :—ఇదివరకు నేను మనవి చేశాను. రెండుసార్లు రివాలిడేట్ చేయడం జరిగింది. మూడవసారి రివాలిడేట్ చేయడము. ఎన్నిసార్లు చేయము? అయినప్పటికి next year 50 వేల రూపాయలు ఈ వర్క్ కోసం కేటాయించడం జరిగింది. ఇంకా అవసరం అయితే చైర్మన్‌గారి రిపోర్టు వచ్చిన తరువాత ఆలోచిస్తాము.

Sugarcane Cess Roads

508—

* 39 (5912) Q.—Sri K. Govinda Rao (Anakapalli):—Will the hon. Minister for Panchayat Raj be pleased to state :

(a) whether any roads have been proposed to be included in the Master Plan of the Sugarcane Cess roads by the Zilla Parishad, Visakhapatnam, in the last 5 years , and

(b) if so, whether they have been to included ?

Sri T. Ramaswamy:—(a) Yes, Sir.

(b) 172 works were included in the Master Plan for Sugarcane roads. The question of including further works in the supplemental list to the "Master Plan" will be considered after receipt of the particulars called for from the Chief Engineer (Panchayati Raj).

(శ్రీ కె. గోవిందరావు :—ఈ 172 రోడ్స్‌లో ఎన్ని రోడ్స్ పని ప్రారంభించబడినవి? ఎన్ని పూర్తి అయినవి.

(శ్రీ టి. రామస్వామి :—ఈ 172 రోడ్స్‌ను మాస్టర్ ప్లాన్‌లో ఇన్‌క్లూడ్ చేశాము. ఎన్ని పనులు ప్రారంభించారు; స్పిల్ ఓవర్ వర్క్స్ పూర్తి చేస్తున్నారా, లేదా, చేయకుండా కొత్త వర్క్స్ కాంషన్ చేస్తున్నారా—యీ ఇన్‌ఫర్మేషన్‌ను చీఫ్ ఇంజనీర్‌ను మేము అడిగాము, ఈ ఇన్‌ఫర్మేషన్ ఇస్తేనే కొత్తగా మాస్టర్ ప్లాన్‌లో ఇన్‌క్లూడ్ చేస్తామని—వారిని అడగటం జరిగింది. ఆ ఇన్‌ఫర్మేషన్ ఇంకా రాలేదు.

Bridge Near Konduru Village

509—

* 520 (7420) Q.—Sri P. Venkatasubbaiah —Will the hon. Minister for Communications be pleased to state:

(a) whether the Government are aware of the fact that the bridge under construction near Konduru village, Sullurpet taluk at the 48th mile of Grand Trunk Road from Madras to Nellore is not in any way useful to the public ;

(b) whether it is a fact that a bridge was constructed over the Pamulakalva (a distance of one furlong from that bridge on the northern side) in olden days and during rainy season the water is overflowing near this bridge resulting in heavy loss to the neighbouring fifty villages ; and

(c) whether the Government will take steps to widen the said bridge to protect the villages from the pressure of the water ?

Sri J.V. Narasimha Rao–(a)No Sir. It is not correct to say that the new bridge under construction at M. 47/7 (and not at 48th mile is not useful to the public.

(b) Yes,Sir But the overflowing of water does not occur at the old bridge at M. 48/2 but at the Dip in M. 47/7 where the new bridge construction was taken up to prevent the overflow and interruptions to traffic. There is however no report that the overflowing water results in heavy loss to neighbouring villages.

(c) No Sir, as the construction of new bridge at M. 47/7, already taken up will serve the purpose.

(శ్రీ ఎ. మాధవరావు :—గూడూరు–నూళ్ళూరుపేట రోడ్డు–జి ఎన్. టి రోడ్ ఇపుడు చాలా అధ్వాస్నంగా ఉంది. అక్కడ ఉండే బ్రిడ్జి పడిపోయి ఉంది. ట్రాఫిక్ బంద్ అవుతున్నది. దానిని గురించి ఆలోచించి సత్వరంగా ఏమైనా చేస్తారా ?

(శ్రీ జె. వి. నరసింగరావు :—చేస్తూనే ఉన్నాము. చాలావరకు ఆ రోడ్ బాగై పోయింది. నేను స్వయంగా చూసి వచ్చాను.

(శ్రీ బి. పాపిరెడ్డి (అల్లూరు) :—ఆ బ్రిడ్జి ఎపుడు ప్రారంభించారు ? ఏ పరిస్థితులలో ఉన్నది ? ఎపుడు పూర్తవుతుంది ?

(శ్రీ జె. వి. నరసింగరావు :—బ్రిడ్జి 21–5–66 న ప్రారంభించారు. దానికి జనవరి 69 వరకు రూ. 3,89,491 ఖర్చు అయినవి. తర్వాత డబ్బు కొరత ఉంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఇచ్చిన కాంక్షన్ తక్కువ ఉంది. ఇపుడు కెండర్స్ పిలిచాము. వచ్చే ఫైనాన్షియల్ ఇయర్‌లో అది కంప్లీట్ చేయాలనే ఉద్దేశ్యంతో కెండర్స్ పిలిచాము.

PEDDA PANJANI TANK

510 –

*553 (7312) Q.—Sri T. C. Rajan : —Will the hon. Minister for Irrigation be pleased to state:

(a) whether the revised estimates for Pedda Panjani Tank of Punganoor taluk, Chittoor district have been finalised;

(b) if so, what is the total estimated amount;

(c) when it is going to be taken up ; and

(d) the estimated ayacut under the said tank ?

Sri S. Sidda Reddy : -(a) No Sir.

(b), (c), (d) } Dos not arise.

(శ్రీ టి. సి. రాజన్ :—62 అసెంబ్లీలో రాజగోపాలనాయుడుగారు అడిగితే ఎస్టిమేట్స్ వేస్తున్నాము అన్నారు. నేను 67 లో ఎలక్ట్ అయి వచ్చిన తర్వాత అడిగితే ఎస్టిమేట్స్ రివైజ్ చేస్తున్నాము అన్నారు. ఇపుడు లేదంటున్నారు. ఇది నాకు అర్థం కావటంలేదు.

(శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—ఫైనలైజ్ అయినదా అని అడిగితే కాదన్నాను. మిగతావి వారు చెప్పినవన్నీ నిజమే.

శ్రీ టి. సి. రాజన్ :—67 లో మేము ఎలక్ట్ అయి వచ్చిన వెంటనే రివైజ్డ్ ఎస్టిమేట్స్‌కు పంపించాము త్వరలో వస్తుంది అన్నారు ఇంకా ఇప్పటికి సైనలైజ్ కాలేదంటే ఎట్లా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—ఇపుడు మూడు నాలుగుసార్లు దానికి ఎస్టిమేట్స్ చేయటం జరిగింది. అసలు ఆ నదిలో నీరు ఉన్నదా, లేదా, అన్నది డిస్‌ప్యూటెడ్ వ్యవహారము. అది ఆలోచనలో ఉంది.

శ్రీ టి. సి. రాజన్ :—అదే నేను అడుగుతున్నాను—నీరు లేదని చెప్పి మీరు దానిని డ్రాప్ చేయాలని అనుకొంటున్నారా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—ఇంకా ఆ మాట అనుకోలేదు.

DISTILLATION OF OIL FROM CHILLIES

511—

* 716 (6417) Q.—Sri T. C. Rajan :—Will the hon. Minister for Labour be pleased to state:

(a) whether it is a fact that Semicrushed chillies are bein used for distilation of oil and resoids, etc., in U. S. A.

(b) if so will the Government try to purchase one such machine for our State; and

(c) what would be the estimated cost of that machinery ?

Sri K. V. Narayana Reddy : —(a) Yes, Sir.

(b) Yes, Government proposed to examine the possibilities of establishing such a unit after satisfying itself about its feasibility.

(c) Information is not, at present, available, however, it will be collected as soon as possible.

శ్రీ డి. వెంకటేశం :—ఇది కొత్త టైప్ ఆఫ్ ఇండస్ట్రీగా కనబడుతున్నది. మా ప్రాంతంలో పెప్పర్ యింకా యితర ఆయిల్స్ చేస్తున్నారు. ఈ ప్రత్యేకమైన ఫ్యాక్టరీయొక్క డిటెయిల్స్ బుక్‌లెట్‌గా తయారు చేయించి సరఫరా చేయించే దానికి ప్రభుత్వము పూనుకుంటుందా ?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :—Director of Central Food and Technical Research Institute, Mysore వారికి కమ్యూనికేషన్ అందజేశాము. వారి దగ్గరనుంచి డిటెయిల్స్ రాగానే సభ ముందర పెడతాము.

Sri G. Sivaiah :—Sir, I request you to allow me to put a supplementary on Question No. 507, Sir.

Mr. Speaker :—No, Sir.

శ్రీ సి. వి. కె. రావు :—చిల్లీస్ ఎక్కువ కారంగా ఉంటాయో, చిల్లీస్ నుంచి వచ్చే నూనె ఎక్కువ కారంగా ఉంటుందో చెప్పగలరా ?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :—చిల్లీ ఆయిల్ కూడ ఉంటుంది. చిల్లీస్ ఎసెన్స్ కూడ ఉంటుంది. ఇది స్టోరెజెస్‌లో ఉపయోగిస్తారు.

శ్రీ టి. సి. రాజన్ :—మంత్రిగారు విదేశీ పర్యటనకు పోయినప్పుడు వారు యిలాంటి మెషిన్స్ చూశాము అని వారు ఎక్కడనో ఒక రిపోర్టులో వ్రాసినట్లు

చదివాను. ఆ మెషిన్‌యొక్క వియిబు ఎంత ఉంటుంది. ఎప్పుడు తెప్పిస్తారు, త్వరలో తెప్పించి మన రాష్ట్రంలో ఆ పరిశ్రమ స్థాపించే దానికి ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ) కె. వి. నారాయణరెడ్డి :—దీనికి ప్రత్యేకమైన డిమాండు ఆ మెరికా కెనడాలో ఉన్నది. నేను అమెరికా, కెనడా వెళ్ళలేదు.

(శ్రీ) డి. వెంకటేశం :—దీనియొక్క ఇన్‌ఫర్మేషన్ మైసూరు గవర్నమెంటును అడిగాము అన్నారు. కాని ఈ ఫాక్టరీ ఉండడం U. S. A. లో అన్నారు. మైసూరు గవర్నమెంటులో లేదు కాబట్టి U. S. A. ప్రభుత్వాన్ని అయినా అడిగి ఆందజేస్తారా ?

(శ్రీ) కె. వి. నారాయణరెడ్డి :—దీని విషయంలో food technology department మైసూరులో ఉంది. వారు వివరాలు సేకరిస్తున్నారు.

BUSINESS OF THE HOUSE

(శ్రీ) ఎస్. జగన్నాధం (నరసన్నపేట) :—నేను ఒక షార్ట్ నోటీస్ క్వశ్చన్ యిచ్చాను.

Mr. Speaker :—His short notice question is posted to 18th March. It will be taken up on 18th.

(శ్రీ) సి. వి. కె. రావు :—వారం రోజులు అయింది తమకు ప్రివిలేజ్ మోషన్ నోటీసు యిచ్చాను.

Mr. Speaker : They have not yet put up. As soon as they put up the papers to me, I will give my ruling.

(శ్రీ) ఎస్. జగన్నాధం :—షార్ట్ నోటీసు క్వశ్చన్ 18th అంటున్నారు. 18th last date ఏ కారణం చేతనైనా 18th ఆగిపోతే next session కు పోతుంది. If the information is available....

Mr. Speaker :—I will see that the information is given.

(శ్రీ) పి. సుబ్బయ్య :—మనకు లలిత్‌కుమార్ రిపోర్టు నిన్న చదివారు. 18th తో అసెంబ్లి ముగుస్తున్నది. అసెంబ్లిలో చర్చ జరగాలిగదా ? ఎప్పుడు దానిని చర్చకు పెడతారు ?

Mr. Speaker :—When copies of the Report are being circulated to the Members, they are circulated for the information of the Members. Second thing is that there is no point in simply circulating such a valuable report to the Members without allowing a discussion on that. So, I will consult the Members of the Business Advisory Committee and I will act as per their decision.

(శ్రీ) కె. గోవిందరావు :—లలిత్ రిపోర్టు వచ్చిన తరువాత దానిపైన గవర్నమెంటు వాళ్ళే ఒక మోషన్ పెట్టి డిసకషన్ పెడతారని యింతకు ముందు వచ్చినది చెపుతున్నాను. అది 18th లోపల ఉంటుందా, లేదా ?

Mr. Speaker :—That I do not know.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—రిపోర్టు సప్లయి చేస్తాము అన్నారు.

Mr. Speaker :—When a matter under Rule 95 was under discussion, I specifically asked the Chief Minister whether the Government intend to move a motion, he said that they cannot say at present. That is what he said.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (యెల్లారెడ్డి) :—నేను ఒక కాల్ ఆటెన్షన్ మోషన్ పెట్టాను. ఎల్లారెడ్డిలో గుడిసెలు తగలబడిపోయి ప్రజలు చాలా బాధ పడుతున్నారు. అది యింతమటుకు రాలేదు.

Mr. Speaker :—It will come day after tomorrow.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—శ్రీశైలం ప్రాజెక్టు నుంచి వార్తలు వచ్చాయి. అక్కడ నుంచి కొంత మంది వర్కర్స్ కూడ వచ్చారు. అక్కడ యింకా టెన్షన్ ఉన్నది.

Mr. Speaker :—Regarding that please give me notice.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఒకనాడు కె. ఎల్. రావు గారి విషయంలో నేను అడిగితే నన్ను ఆలా చేయలేదు. వావిలాల గోపాలకృష్ణయ్యగారు, సి. వి. కె. రావు గారు అడిగితే without notice allow చేశారు.

Mr. Speaker :—So, you say that I made distinction between Andhra and Telangana Members.

(Laughter)

Sri C. V. K. Rao :—Distinction between lady and male Members, Sir.

Mr. Speaker :—That is alright. Now, I will take up the Call Attention Motions.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re : MAINTENANCE OF BUCKINGHAM CANAL FROM MILEAGE 36 to 175.

శ్రీ ఎస్. వేమయ్య :—బకింగ్‌హామ్ కెనాల్ విషయం మన అందరికి తెలుసు. ఈ బకింగ్‌హామ్ కెనాల్ కమ్యూనికేషన్స్‌లో ప్రధానమైనది. రైలులోను, మోటారు రవాణా మీద పోయేదానికంటె బకింగ్‌హామ్ కెనాల్‌లో పడవలలో సరకులు వేయడం చాల అనుకూలంగాను తక్కువ ఖరీదుతో కూడుకొన్నట్లుగా కనబడుతున్నది కాని ఒక ముఖ్యమైన విషయం ఏమంటే—Boats మీద పనిచేసే workers గాని, Boat owners గాని చాలమంది దగ్గర దగ్గర 5 వేల మంది వరకు దానిమీద ఆధారపడి చాల నష్టాలకు గురి అవుతున్నారు. బకింగ్‌హామ్ కెనాల్‌లో సిల్ట్ రిమూవ్ చేయడంలో కాన్ట్రాక్టర్స్, అధికారులు సరిగా అజమాయిషి చేయక పోవడంవల్ల కాంట్రాక్టర్స్ నీళ్ళలో మట్టి తీయడం, తరువాత మట్టి పూడిపోవడం, పడవలు ఇరిచిపోవడం ఈ విధంగా జరుగుతున్నది. ముఖ్యంగా 36 వ మైలు నుంచి 176 వ మైలు వరకు చాలా అధ్వాన్నస్థితిలో వున్నట్లుగా తెలుస్తున్నది. ఇంతకుముందు కూడా యీ విషయం పదేపదే రావడం జరిగింది. దీనిపై ఆధారపడి జీవించేవారు అక్కడ చాలా మంది వున్నారు. సముద్రపుతీరాన వారు చాలా వికృష్టమైన జీవితం గడుపుతున్నారు. వారు నివసించే ఇళ్ళు చాలా ఘోరమైన పరిస్థితిలో వున్నాయి, వారు యీనాటికీ ఘోరమైన, దుర్భరమైన జీవితాన్ని అక్కడ గడుపుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కంటె మద్రాసు రాష్ట్రంలో బకింగ్‌హామ్ కెనాల్ మెయిన్‌టెనెన్స్ బాగుగావున్నది. మన ప్రాంతములో మాత్రమే యీ

కెనాల్ మెయిన్‌టెనెన్స్ చాలా నిర్లక్ష్యం చేయబడింది. ఇది కొన్నివేల మందికి సంబంధించిన విషయం కాబట్టి, ద్రష్టర్స్ తీసుకువచ్చి, పడవల ప్రయాణానికి, [illegible] ఏర్పాటుచేసి, వారు తమ జీవనభృతిని కొనసాగించుటనే పీలు చేయగలరని కోరుతున్నాను.

Sri J. V. Narasing Rao: —The Buckingham canal is a tidal one and mostly running through back waters, depressions, low-lying lands and estuaries of all rivers in its length. The Buckingham canal may be divided into two reaches, viz. North canal which extends to 196 miles north of Madras and south canal which extends to about 62 miles south of Madras. The lengt of the canal in the Andhra Pradesh is about 100 miles i e., from M. 35/6 plus 270 to 1952 plus 330 i. e. upto Pedaganjam lock.

The latest navigability reports to the end of January 1969 received from local officers show that the navigation in the reaches from M. 36/0 to M. 175/0 was average and hence it is considered that the navigation is nearly normal. Whenever any difficulties are brought to the notice of the local officers, action is being taken to remove the silt from the difficult reaches promptly. Silting in the canal is quite a usual feature and it is not possible to tackle the entire length of the canal under the present difficult financial conditions.

In 1968-69 about Rs. 8.20 lakhs only could be spent on work of silt clearing nature in view of meagre allotment For 1969-70, a sum of Rs. 7,00,000 has been proposed and Rs. 5,85,000 is allotted in the budget. The present position is that during high tide there is no difficulty for navigation. But during low tide there is some difficulty at certain places, which could not be helped. All efforts are being made to see that the navigation is made as easy as possible. If any difficulty in any particular reach is reported, prompt action will be taken. In the circumstances, it is not corret to say that maintenance is grossly neglecred in the Buckingham canal.

It can also be mentioned that there is a proposal for the integrated development of Buckingham canal in Andhra Pradesh limits at an estimated cost of Rs. 200 lakhs. Out of this, an amount of Rs. 60 lakhs is proposed in IV Plan tenatively. The Government is anxious to improve the Buckingham canal as early as possible and further action is being purused with Government of India and the Inland Water Transport Committee.

re : RELASE OF WATER FOR DALVA CROP IN KRISHNA WATER DELTA

శ్రీ వై. వెంకటరావు :—అధ్యక్ష, కృష్ణా వెస్ట్రన్ డివిజను(పి.డబ్ల్యు.డి.)లో ఒక లక్ష రొంబై ఆయిదువేల ఎకరాలకు, దాళ్వాకు పర్మిషను యిచ్చారు. రైతులు చాలా కష్టపడి హైయిర్లింగ్ పెరైటీ వేశారు. దాదాపు ఇరవై వేల ఎకరాల వరకు రైజ్ చేశారు. సీడ్ బెడ్స్ పైములోగాని, ట్రాన్స్‌ప్లాంటేషన్ పైములోగాని నీళ్ళు సరిగా అందలేదు. రెండు వేల ఎనిమిది వందల క్యూసెక్స్ ఆఫ్ వాటర్ ఎలవ్ చేశారు. అది హెడ్ స్లూయిస్ దగ్గర. దానిలో ట్రాన్స్‌మిషన్ లాసెస్ వుంటాయి. దిగువకు వెళ్ళేకొలదీ నీళ్ళు చాలడంలేదు. నార్మల్, యాక్సిడెడ్ డ్యూటీకి, ఒక

క్యూసెక్, 40 ఏకర్స్ అంటే, యీ వేసవిలో ఒక క్యూసెక్ 70 డ్యూటీ పెట్టారు. నీళ్ళు చాలడం లేదు. అదీగాక చీఫ్ ఇంజినీరుగారు ఒక సర్కులర్ యిచ్చారు. ఏప్రిల్ ఒకటవ తేదీనుండి 15వ తేదీవరకు నీళ్ళు రాకపోవచ్చునన్నారు. నేను మనవి జేసేదేమంటే-అది చాలా క్రూషియల్ పిరియడ్. మీరు పండించమన్నారు ; హైయిల్డింగ్ వెరైటీ వేయించమన్నారు. కరెక్టరుగారు నవంబరు 15న కాన్ఫరెన్స్‌లో చెప్పారు. రైతులచేత మేము వేయించాము. రైతులు ఒక్కొక్క ఎకరాకి నాలుగైదు వందలు యిప్పటికే పెట్టుబడి పెట్టారు. ఆ పీరియడ్‌లో నీళ్ళు రాకపోతే చాలా యిబ్బంది పడతారు. ఏడెనిమిది కోట్ల రూపాయల సమస్య. తప్పనిసరిగా ఏప్రిల్ ఒకటవ తేదీనుండి పదిహేనవ తేదీవరకు నీళ్లు చేసేట్లు చూడవలసినదిగా కోరుతున్నాను.

Sri S. Silda Reddy : – Sir, in December 1968, the Government issued orders to supply water to the entire area of Nagarjunasagar project under second crop including 1.1 lakh acres wet under the left canal upto 15-4-1969. It was further ordered that supplies may be given to the second crop about 5 lakhs acres or less in Krishna Delta depending on the availability of water after meeting the requirements under Nagarjunasagar canals. During the second crop conference held at Vizayawada on 19-12-1968 it was decided to give supplies for about 55 lakhs acres of second crop in Krishna Delta provided the ryots grow early maturing crops. It was also made clear at the conference that there would be no direct supplies from Nagarjunasagar reservoir for Krishna Delta during 1-4-1969 to 15-4-1969 in order to maintain the obligatory level of 5.5 on 15 4-1969 in Nagarjunasagar Reservoir to command N. S. canal ayacut. It is expected that the ryots might raise early maturing crops which may not require any water after 1-4 1969. If any area requirs water during 1-4-1969 to 15-4-1969 the return flows from N. S. Canals and also from storage of Krishna Barrage would be available for utilisation under Krishna Delta, If these flows also are found insufficient, some slight adjustments could be made by releasing available water from N. S. Project for Krishna delta to tide over the situation.

PAPERS LAID ON THE TABLE

Amendments to the A. P. Public Survice Commission Regulations, 1963.

Sri V. B. Raju :—Sir, with your permission, on behalf of the Chief Minister, I beg to lay on the Table a copy of notification issued with G. O Ms. No. 721, General Administration (Services-A) dated 4-12-1968, making an amendment to the Andhra Pradesh Public Service Commission Regulations, 1963, in accordance with clause 5 of Article 320 of the Constitution.

Sri V. B. Raju :—Sir, I beg to relay on the Table a copy of the Notification with G. O Ms. No. 303, General Administration (Services-A) dated 21-5-1968 making an amendment to the Andhra Pradesh Public Service Commission Regulations, 1963 in accordance with clause 5 of the Article 320 of the Constitution.

AMENDMENT TO THE ANDHRA PRADESH MOTOR VEHICLES RULES, 1964.

Sri V. B. Raju :—Sir, I beg to lay on the Table a copy of the notification issued under G. O. Ms. No. 1875, Home (Tr. I) Department dated 9-12-1968, containing an amendment to the Andhra Pradesh Motor Vehicles Rules, 1964.

AMENDMENT ISSUED UNDER SEC. 3 OF THE ANDHRA PRADESH DISTRICT COLLECTORS' POWERS DELEGATION ACT 1961.

Sri V. B. Raju : Sir, I beg to lay on the Table copies of the amendment notification issued under Section 3 of the Andhra Pradesh District Collectors' Powers Delegation Act, 1966 in Government Memo No. 3396/W 2068 2, Revenue dated 17 12 1968 and published at page 79 of Andhra Pradesh Gazette Part 1 dated 23-1-1969 as required under Section 5 of the said Act.

AMENDMENT TO THE BHOODAN AND GRAMDAN RULES, 1965.

Sri V. B Raju : Sir, I beg to lay on the Table a copy of the amendment to the Andhra Pradesh Bhoodan and Gramdan Rules, 1965, issued in G. O. Ms. No. 1145, Revenue, dated 19 11-1968 and published in Rules Supplement to Part II of the Andhra Pradesh Gazette No. 16 dated 5 12 1968 as required under sub-section (3) of Section 34 of the Andhra Pradesh Bhoodan and Gramdan Act, 1965.

Mr. Speaker :—Papers laid on the Table.

MOTION UNDER RULES 265 OF THE ASSEMBLY RULES.

LEAVE OF ABSENCE TO SRI SWETHACHALAPATHI RAMAKRISHNA RANGA RAO, M. L. A;

Sri Vavilala Gopalakrishnayya : Sir, I beg to move :

"That under Rule 265 of the Andhra Pradesh Legislative Assembly Rules, leave of absence be granted for this session to Sri Swethachalapathi Ramakrishna Ranga Rao M. L. A. as he is ill".

Mr. Speaker :—Motion moved.

(Pause)

Mr. Speaker :—The question is :

"That under Rule 265 of the Andhra Pradesh Legislative Assembly Rules, leave of absence be granted for this session to Sri Swethachalapathi Ramakrishna Ranga Rao, M. L. A. as he is ill"

The motion was adopted.

BUSINESS OF THE HOUSE

Sri Vavilala Gopalakrishnayya :—With reference to item (2) Under 'Papers to be laid in the Table, it has been stated that it shall not be necessary for the Andhra Pradesh Public Service Commission to be consulted in the particular circumstances mentioned in G. O. 690, Industries, dated 12th June 1969 on the suitability of V. L. Ajariah.

Mr. Speaker :—Does he want some information. The Chief Minister is not here in the House. After he comes, he can raise it.

(Pause)

Mr. Speaker :—The House may till 2.30 p. m. We will be having about 4 hours and 5 minutes. At the rate of 6 or 7 minutes per member we are having about 40 members who want to speak. We

must finish all the members and also the winding up by the Opposition leader. The reply of the Chief Minister will be tommorrow. Today we are finishing of the speaches of the members. I do not know what time they are going to take. If the House has no objection, we will sit today till 2.30 p. m. The moment of the Speaker or the Deputy Speaker if he is in the Chair ring the bell I request the members to resume his seat, because there are a number of complaints that no opportunity is being given to members.

We would lik to give opportunity to everybody.

Sri C. V. K. Rao :—I have not completed my speech yesterday

Mr. Speaker :—What time did you take yesterday?

Srs C. V. K. Rao :—A couple of minutes.

(Mr. Deputy Speaker in the Chair).

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1969-70 (VOTE ON ACCOUNT

GENERAL DISCUSSION

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్ష మహాశయా, నిన్న నేను మన రాష్ట్రం ఏ విధంగా ఆర్థిక, రాజకీయ, సాంఘిక సంక్షోభంలో పడిపోయిందో వివరించాను. దాని సంతటినీ యీ బడ్జెటు ప్రతిబింబించుతున్నది. ఇది ఏ విధంగా నానాటికి తీసికట్టు నాగంబొట్లుగా తయారయిందో...యీ అసమగ్రమైన బడ్జెటు తెలుపుతున్నది. కొత్త సోషల్ వెల్‌ఫేర్ స్కీమ్సు విషయంలో— రిప్లేస్‌మెంట్ ఆఫ్ బన్‌డెడ్ లేబర్, పోలీస్ వెహికిల్స్‌ను కూడా కొత్త సోషల్ వెల్‌ఫేర్ స్కీమ్సు క్రింద చేర్చుటున్నారు. ఎంత చులకనగా యీ శాసనసభను చూస్తున్నారో దీనినిబట్టే తెలుస్తున్నది. అంతేగాక, 1969-70 యాన్యువల్ ప్లాన్‌కు సంబంధించికూడా, మన రిసోర్సెస్ ఎంత అధ్వాన్న దశలో వున్నాయోకూడా తమకు తెలుసు ప్లాన్ బౌట్ లైను రెస్ట్రిక్టు చేయమని కొంత మంది చెప్పడం జరిగింది, ఇప్పుడీ ప్రభుత్వం ఏ విధంగా చేస్తున్నదంటే – ఆకర్రి మించుకొన్న సైన్యం వెనక్కు పోయేటప్పుడు ఎట్లాసయితే అంతా ధ్వసం చేసుకుంటూ పోతుందో ఆ విధంగా యీ పాలకవర్గం చేస్తున్నదని నేను మనవిజేస్తున్నాను. ఇది ఆర్థిక పరిస్థితికి సంబంధించి, ఇంక సాంఘిక పరిస్థితులు చాలా గంభీరగోళంగా తయారయ్యాయి. విద్యార్థిలోకం 'సెపరేట్ తెలంగాణా' నినాదాన్ని లేవదీయడం నాకు ఆశ్చర్యంగా వున్నది. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడినప్పుడు చాలామంది విద్యార్థులు చిన్న బిడ్డలు, 'ఇతరులు వారిని ప్రోత్సహిస్తున్నారు. అంటే నిజమే, బిడ్డలకు పెద్దవారియొక్క భావాలు ఏర్పడతాయి. రాజకీయవేత్తలకు సరియైన పునాదులు లేకపోవడంవలన యిటువంటి దుర్గతి వచ్చినట్లుగా నేను భావిస్తున్నాను. నిజానికి, భారతదేశంలో రాష్ట్రాలన్నిటిలో, ప్రధానంగా యీ ఒక్క రాష్ట్రానికే డిఫాక్టో ఆర్గనైజేషన్ యివ్వబడినది అందుకు గర్విస్తున్నాం. దానికి సిగుపడడం లేదు. ఈనాడు తెలంగాణా రీజనల్ కమిటీ ఏర్పడిందీ అంటే—తెలంగాణా రీజనల్ కమిటీ ఒక డిఫాక్టో స్టేట్ క్రిందకు, ఒక సూపర్ స్ట్రక్చర్ క్రింద పనిచేస్తున్నది. నిజమే. వీనికి ఆంధ్ర ప్రాంత ప్రజలు అనుభవంవున్న రాజకీయవేత్తలు ఏవరూ అభ్యంతరం చెప్పలేదు. ఎందుకంటే—వెనుకబడినతెలంగాణా ప్రజలు ఆంధ్ర ప్రదేశ్‌లో భాగస్వాములే

వారు రాగుపడాలంటే యీ డిపార్ట్ మెంట్ ను, యీ అడ్మినిస్ట్రేటివ్ వ్యవస్థాయాన్ని, యీ తెలంగాణా రీజనల్ కమిటీచేత సక్రమంగా పనిచేయించుకోవలసి వుంటుంది. కాబట్టి, వైశమ్యంపెల్ల లాభంలేదు. నిజానికి, భారతదేశంలో ఆంధ్ర ప్రదేశ్ కు ఒక ప్రముఖస్థానం వున్నది. అనేక నాగరికతల కలియిక, రాజకీయంగా, సాంఘికంగా అనేక లక్షణాల కలయిక దీనిని మనం బలపరచుకోవలసివున్నది. తమ విద్యను పూర్తి చేసుకుని, అనుభవాన్ని సంపాదించిన తదుపరనే యీ రంగంలోకి ప్రవేశించవలసినదిగా ... యీ రాజకీయ రంగంలోకి ప్రవేశించవలసినదిగా నేను విద్యార్థి లోకాన్ని యీ వేదికనుండి హెచ్చరిస్తున్నాను. అలాకాకుండా, యీ రాజకీయవేత్తల, అసంతృప్తి చెందిన వ్యక్తుల తోలుబొమ్మలాటలాగా పోవడం విద్యార్థి లోకానికి మంచిదికాదని నేను హెచ్చరిక చేస్తున్నాను. నిజానికి, విద్యార్థులయెడల నాకు ప్రత్యేకమైన ప్రేమ లేకపోలేదు. కొన్ని పరిస్థితులను మానివేసి విద్యార్థులు ఈ రంగంలోకి ప్రవేశించడం ఎంతో విచారకరమయిన విషయం. తమ తలిదండ్రులను, చదువును, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యార్థిలోకం మేలుకుంటుందని ఆశిస్తున్నాను. మొన్న నా మిత్రులు నాగిరెడ్డిగారు విప్లవం తప్పితే మరొక మార్గంలేదన్నారు. నిజమే, విప్లవం అంటే కత్తి పట్టామా పట్టుబట్టి కిల్లింగ్ కార్యక్రమం మొదలుపెట్టడం కాదు ప్రజాస్వీకరంలో చైతన్యం లేనిదే, సరియైన రాజకీయ నాయకత్వంలేనిదే యీనాటి సాంఘిక వ్యవస్థను మార్చలేము. దురదృష్టకరమైన విషయమేమంటే—ఆంధ్రలోని రాజకీయ నాయకులలో ఒకరుగా నాగిరెడ్డిగారు యీ పంథా అవలంబిస్తూ, పదహారు సంవత్సరాల తరువాత పార్లమెంటరీ విధానంలో నిరాశ నిస్పృహ చెందారంటే...వాస్తవమే... నిరాశ. నిస్పృహ కలుగుతుంది. కాని, పరిపక్వత చెందిన వ్యక్తి నిరాశ నిస్పృహలకు తట్టుకోవాలి. ఆయనకు కలిగిన యీ వైరాగ్యం ఎటువంటిదో నాకు తెలియడంలేదు ఇది ప్రసూతి వైరాగ్యమా ? స్మశాన వైరాగ్యమా ? అని అడుగుతున్నాను.

(శ్రీ ఎ. వెంకటరెడ్డి (పెద్దూరు) :— నాగిరెడ్డిగారి విప్లవ పంథాను సపోర్టు చేస్తూ మాట్లాడుతున్నారు, మీరుకూడా నాగిరెడ్డిగారి పంథాలోనే రాజీనామాయిస్తే బాగుంటుందేమో ?

(శ్రీ సి. వి. కె రావు : ...వారిని నేను ఒబ్లయిజ్ చేయడలచుకోలేదు. ఎందుచేతనంటే వారి అంతు నేను చూడదలచుకున్నాను. ఇక్కడ కూర్చుని, ఈ సందర్భంలో నాగిరెడ్డిగారిది ప్రసూతి వైరాగ్యమో స్మశాన వైరాగ్యమో నాకు అర్థం కావడంలేదు. 16 సంవత్సరాల పార్లమెంటరీ విధానంలో తగిన ఫలితాలు లేవని వారికి బహుశా ప్రసూతి వైరాగ్యం కలిగి ఉండవచ్చును. లేక ఇది స్మశాన వైరాగ్యమో తెలియదు రాజకీయ పంథాను మార్చాలంటే అన్ని రంగాలలోను పోరాటాన్ని సదపాలి కాని న్యాయాతు ఎట్లా ఆయుధాలు వచ్చాయి. చైనాకు ఎట్లా ఆయుధాలు వచ్చాయి అని ఆయుధాల ద్వారానే వ్యవహరించగలమనుకుంటే అది పిచ్చి వ్యవహారం తప్ప మరేమీకాదు. ఆయుధాలనేవి మనకే ఉన్నాయనుకుంటే దేశాన్ని పాలించే పాలకవర్గం దేశాన్ని రక్తపాతం కావిస్తారు. రాజకీయ చైతన్యం అవసరం. అప్పుడే ప్రజలను దోపిడీచేసే పాలకవర్గం పోతుంది. నాగిరెడ్డి నాకు చిన్న తమ్ముడి వంటివాడు. నిస్పృహవల్ల నిరాశవల్ల బైటకు వెళ్లాడనుకుంటాను. బైటకూడా

ఆలోచనతో దేశ అనుభవాన్ని ముందు పెట్టుకుని ప్రజాహితం వెనుక నిలబడి ముందుకు తీసుకుపోవడానికి కృషిచేస్తారని ఆశిస్తున్నాను. నా నియోజకవర్గం గురించి కొంచెం మాట్లాడాలి. అది చాలా వెనుకబడి ఉంది. అక్కడ చాలామంది పేద ప్రజనున్నారు. అన్నమో రామచంద్రా అని అలమటిస్తున్నారు. బ్రహ్మానందరెడ్డిగారి పరిపాలనలో పరిస్థితి ఇది. ఆయన తప్పుకుని మరొకరినిపెట్టి సరియైన వాతావరణం కలుగచేస్తే మంచిది. ప్రతిపక్షం అధికారంలోనికి ఎట్లాగు రాదు. సరియైన పనిని సకాలంలో చెసినప్పుడే ఏ మనిషికైనా పేరు, రాజకీయ విజ్ఞానం సంప్రాప్తిస్తాయి. ఆయన పేరు పెద్దది కావాలంటే తప్పుకుని ఈ నాడు సరియైన మంత్రివర్గం నిర్మించడానికి అవకాశం కలుగజేసి నూతన ఛాప్టరును ప్రారంభిస్తే బాగుంటుందని భావిస్తున్నాను.

శ్రీ పాపిరెడ్డి :— అధ్యక్ష, చుట్టూ కూర్చున్నది కాంగ్రెసువారు — ఈ మధ్య ఉన్న కల్లాకుండ మాయమైనదట. తెలంగాణా తగాదాలు చూస్తే ఫ్లేఖ కథ జ్ఞాపకం వస్తోంది. హైదరాబాదులో ఈ ప్రభుత్వం వచ్చి 12 సంవత్సరాలు జరిగినా ఇన్నాళ్లుగా బొరపాట్లు ఎందుకు గమనించకపోయారో నాకు అర్థం కావడంలేదు విశాలాంధ్ర అంటూ చివరకు వికారాంధ్ర చేసేట్లు ఉన్నారు. ఈ అల్లరులు, గలబా చేసేవారు ఎవరు? క్రిమినల్ ప్రోసీజర్ కోడ్ ఉంది కదా. ఇంకా స్పెషల్ పవర్సు బిల్లు సెలక్టు కమిటీముందు ఉందికదా. ఈ విధంగా రీజినియల్ ఫీలింగ్స్ రెచ్చకొట్టే వారిపై క్రిమినల్ యాక్షన్ ఎందుకు తీసుకోవడం లేదు? ప్రజాస్వామ్యంలో మనం చేసుకున్న చట్టాలక్రింద యాక్షన్ తీసుకోడానికి వీలుంది కదా. ఎందుకు తీసుకోవడం లేదు. తెలంగాణాలోను హైదరాబాదులోను వచ్చిన స్లోగన్సు వింటూంటే చాలా కష్టంగా ఉంది. గోంగూర గో బ్యాక్ అంటున్నారు. Why not "Bombay Halwa go back", "Marwadi Mithai go black?" ఈ మాదిరి స్లోగన్సు ఎవరు చేస్తున్నారో గవర్నమెంటు ఎందుకు లోతుగా దిగి చర్య తీసుకోరో అర్థం కాకుండా ఉంది. కేంద్ర ప్రభుత్వంలో మన గౌరవం ఎంతో అర్థం అవుతూనే ఉంది. "గంగి గోవుపాలు గరిటెడైనను చాలు కడివెడైననేమి అరముపాలు" అన్నారు. కేబినెట్ మినిస్టరు ఒక్కడూ లేదు. అరము పాలు మాత్రం చాలా ఉన్నాయి— డిప్యూటి మినిస్టర్లు, స్టేటు మినిస్టర్లు. ముఖ్యమంత్రిగారు చెప్పారు—దీనిపై ఏమి చర్య తీసుకున్నారో తెలియదు. అందరికి సంబంధించినది పెన్షను కాపుల వ్యవహారం. మామూలుగా ఉద్యోగంనుంచి బైటకు వచ్చిన తరువాత మంత్రిగారినైనా ఎవరూ పలకరించరు. ఎల్. డి. సిలు, గుమాస్తాలు, స్కూలు టీచర్లు రిటైరైన తరువాత రెండు సంవత్సరాలకు కాని పెన్షన్లు రావడం లేదు. నా మనవి ఏమిటంటే ఇంకా సంవత్సరానికి రిటైరవుతాడనగా కార్డు సిస్టంపెట్టి రిటైరయ్యేటప్పటికి అందజేస్తే బాగుంటుంది. మద్రాసు ముఖ్యమంత్రి కరుణానిధిగారు కృష్ణ నీరు ఇస్తే సోమశిల ప్రాజెక్టు ఖర్చు కొంత భరిస్తాం అన్నారు. దీనిపై స్టేటుమెంటు రెండు నెలల క్రితమే వచ్చింది. దానివల్ల వెనుకబడిన ప్రాంతానికి ప్రయోజనం ఉంటుంది. త్వరగా ప్రభుత్వం ఈ విషయమై సంప్రదించి సోమశిల ప్రాజెక్టును చేపట్టాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. వి. రాజారావు (పడకశిర):—అధ్యక్ష, ఈ ఐదు నిమిషాలకోసం నేను మూడురోజులుగా కాచుకుని కూర్చున్నాను. రోజూ నా పేరు లిస్టులోనుంచి క్రిందకు దిగజారి పడిపోతోంది. నిన్న అధ్యక్షత వహించిన అమ్మగారు నా పేరును మరచిపోయి వేరేవారిని పిలవడంవల్ల ఈ రోజు ఈ అవకాశం వచ్చింది. ఏదో జరిగింది అనుకోండి ఇది ఇట్లా దిగజారకుండా ఇకమీదటనైనా చర్య తీసుకుంటే బాగుంటుంది. తమరు నిక్కచ్చిగా ఐదు నిముషాలు సైం ఇచ్చి స్ట్రిక్టుగా అమలు చేస్తున్నారు. మేముకూడా మా విధి నెరవేర్చాలికదా. మమ్మల్ని ఎన్నుకున్న ప్రజలు మీము ఇక్కడకుపచ్చి తమ కష్టసుఖాలను చెప్పాలని అనుకుంటారు. ఐదు నిమిషాలలో ఏమి చెప్పగలము? సరిగా చెప్పకపోతే వారు మమ్మల్ని ఏమీచేస్తారో తమరే ఊహించవచ్చును: ఇది అందరికీ ఉండే హాండీకాప్. తమరు అన్నారు మీరు ఎప్పుడు వేదాంతం మాట్లాడుతారని, నేను అన్నాను—మిగతావారందరు ఏవో వివరాలు మాట్లాడుతుంటే వేదాంతం మాట్లాడేవారుకూడా ఒకరుండాలని అన్నాను. స్పీకరుగారు కూడా వేదాంతం మాట్లాడవలసిందే. పొలిటికల్ ఫిలాసఫీ అన్నారు. లేకపోతే లక్ష్యాలనుంచి దూరమైపోతాము. మాట్లాడండి పరవాలేదు అన్నారు. నేనుకూడా పొలిటికల్ ఫిలాసఫీ స్టూడెంటును ఐనందువల్ల అదే మాట్లాడాలి. ఫిలాసఫీ అంటే ఏమీలేదు. నగ్నసత్యం. మూలసత్యం. ఆ ఫండమెంటల్ ట్రూత్‌నుంచి దూరం కాకుండా చెప్పవలసి ఉంటుంది. మనది ప్రజారాజ్యం అంటున్నాము. అంటే ప్రజలందరి రాజ్యంకాని, కొందరి రాజ్యం కాదు. అందరు సమానంగా ఉండి రాజ్యం చేయాలన్నమాట. అంతేకాని కొంతమంది హీనస్థితిలో ఉండి కొంతమంది ఉన్నత స్థితిలో ఉండి శతయులూ కలిసి ఎట్లా రాజ్యం చేస్తారు? మన ప్రజారాజ్యంలో ప్రజలందరికీ సమానమైన అవకాశాలున్నాయా అంటే లేవు. మనకు రీజినల్ బ్యాక్‌వర్డునెస్, కమ్యూనలు బ్యాక్‌వర్డునెస్, ఇండివిడ్యుయల్ బ్యాక్‌వర్డునెస్ ఇవన్నీ ఉన్నాయి. అవి పోయేవరకు సరియైన ప్రజారాజ్యం లేదని చెప్పవచ్చును. దీనిని తొలగించవలసిన అవసరం చాలా ఉన్నది బహుశా ఈ బ్యాక్‌వర్డునెస్ మూలంగానే ఆంధ్ర-తెలంగాణా వివాదం బయలుదేరిందనిపిస్తున్నది. బ్యాక్‌వర్డునెస్ ముఖ్యమంత్రిగారు గుర్తించారు. సెంటర్‌లో ఈ విషయం మాట్లాడారు. బ్యాక్‌వర్డు ఏరియాస్ నుంచి బ్యాక్‌వర్డునెస్ తీసివేయాలని చెప్పారు. 53 కోట్లు రికమండు చేశామన్నారు. 45 కోట్లు యిస్తామన్నారు. బ్యాక్‌వార్డునెస్‌ను గుర్తించి హరిజనులకు గిరిజనులకు బ్యాక్‌వర్డునెస్ తీసివేయడానికి గాంధీ సెంటినరీలో కోటి రూపాయలు ప్రత్యేకంగా కేటాయించారు. సంతోషం అయిన వార్త. నాకాన్‌స్టిట్యూయన్సీలో డాట్ యఫెక్టెడ్ ఏరియాస్‌లో ఏదో చేస్తున్నారు, 13½ కోట్లు చేశారుకాని సకాలంలో ఆది చేస్తే బాగుంటుంది. అది జరగడంలేదు. మడకసిర తాలూకా మోస్ట్‌డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియా. 50%పైన ప్రజలు పైకి వెళ్ళిపోయారు. అన్నం లేకుండా ఎంప్లాయిమెంటు లేకుండా వెళ్ళిపోయారు. అక్కడ పనులు ఎప్పుడో వర్షం వచ్చినప్పుడు పనిచేశారు. ఇప్పుడు కన్సాలిడేషన్ చేస్తామన్నారు. కన్సాలిడేషన్ చేయడానికి వర్షంలేదు నీళ్ళులేవు. ఎర్త్ వర్క్ చేస్తే బాగుంటుంది. సకాలంలో ఏది చేస్తే బాగుంటుందో అది చేయలేకపోతున్నాము. ప్రభుత్వం

విచారించి వారికి కావలసిన పోజసు. ఎంప్లాయిమెంటు ఏ: చెయ్యాలి అన్నా సమస్యాం గడిచిపోతే రరువాత వారి యిష్టంవచ్చినది చేయవచ్చు.

శ్రీ కె. సి. శ్రీరంగయ్యాచెట్టి (సింగనమూరు): అధ్యక్ష, గవర్నరుయొక్క భూతరాజారావుగారు చెప్పినట్లు 6 రోజులనుంచి బడ్జెట్‌మీద చర్చ జరుగుతోంది. ఈ రోజయినా మాట్లాడటానికి అవకాశం కలిగినందుకు అధ్యక్ష ధన్యవాదాలు అర్పిస్తున్నాను. తరువాత ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సమర్థిస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. బడ్జెట్ చూసినట్లయితే దివాలను తీసినట్లుగా ఉన్నట్లుగా ఉంది. ముఖ్యంగా ఎగిసిపడుతున్న చలాన్ని చూసినట్లయితే ఇటు మదరాసునుంచి విడిపోయి కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పటినుంచి ముందు రాయలసీమ వెనుకబడిన ప్రాంతంగా బడ్జెట్ కొన్ని ఎక్కువ కేటాయింపులు శ్రీబాగ్ ఒడంబడిక చేసినట్లు, అదే విధముగా ఎక్కువ ముఖ్యమంత్రి పదవి రాయలసీమకు రాజధాని మార్చి ఆంధ్రప్రదేశ్ ఏర్పరుచుటనే ముందు తెలంగాణాకు కొన్ని అవకాశాలు కల్పించాలని ఒడంబడిక చేసినట్లు తెలుస్తున్నది. ఆ ప్రకారం తెలంగాణా మిత్రులు వారికిచ్చిన మాటప్రకారం వారికి రావలసిన అవకాశాలను ఏకోభిప్రాయముగా పోరాడి అలబడిచేసి తెచ్చుకున్నారు. అదేవిధముగా రాయలసీమకు యిచ్చినమాట ఏమయినది? ప్రభుత్వంవారు ఏమి చేస్తున్నారు? రాయలసీమ నష్టంలో ఉందా? ఆంధ్ర-తెలంగాణా రెండు విభాగాలుమాత్రమే ఉన్నాయా? ఇంకపై వారు ఏమి చేశారో నాకు అర్థం కావడంలేదు. కనీసం రాయలసీమకు యిచ్చినట్లు శాశ్వతమైన పనికి యిన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి మేము ఈ పని చేశామని చెప్పే ప్రభుత్వానికి అవకాశం ఉందా అని అడుగుతున్నాను. శ్రీబాగ్ ఒడంబడికలో ఎన్నో విషయాలు చెప్పారు. ఒకటయినా యింప్లిమెంటు చేశారా? చేయలేదు. నోచిన్నవానికే దిక్కు నోరు చేస్తేనే వస్తుందనే అభిప్రాయం ఏర్పడుతున్నది. ప్రజలలోకిపోతే విశ్వాసం లేకుండా పోయింది. తెలంగాణా ప్రజలు సాధించుకున్నారు. మీరు ఏంచేస్తున్నారు దద్దమ్మలారా అని అడుగుతూ ఉంటే చెప్పలేని స్థితిలో ఉన్నాము. ఇటువంటి పరిస్థితులు ఏర్పడి పరిస్థితి విషమించకముందు రాయలసీమకు కావలసిన సరియైన పదుపాయాలు మాట యిచ్చినప్రకారం, శ్రీబాగ్ ఒడంబడికప్రకారం సహాయం చేస్తే బాగుంటుందని విన్నవించుకుంటున్నాను. పోయిన బడ్జెట్‌లో శాశ్వత కరువు నివారణకు 16½ కోట్ల రూపాయలు సెంట్రలు గవర్నమెంటు యిస్తుంది. దాని నుంచి ఒక స్కీము తయారు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికి సంవత్సరం అయింది ఆ మాటచెప్పి. ఆ స్కీము ఎంతవరకు వచ్చింది? కనీసం ఒక యించి అయినా ముందుకు పోయారా అని అడుగుతున్నాను. 16½ కోట్ల స్కీము ఎక్కడ ఉంది? కాగితాలమీద ఉందా, ప్రభుత్వం చేతిలో ఉందా? ఉద్యోగుల చేతిలో ఉందా? ముఖ్యమంత్రిగారి చేతిలో ఉందా అర్థం కావడంలేదు. 16 లక్షలయినా యిచ్చే పరిస్థితి లేదు. ఇటువంటి పరిస్థితి ఉన్నప్పుడు తెలంగాణా-ఆంధ్ర, తెలంగాణా ఆంధ్ర అంటే మేము ఏమి అయిపోయినామని ఆలోచించారా? నాగార్జునసాగర్‌కి కొన్ని కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధిలోకి తీసుకువచ్చారు. కాని రాయలసీమకు అవసరమైన హైలెవెలు కాలువకు 50 లక్షల రూపాయలైనా యివ్వలేని పరిస్థితి ఉంది. సెకండ్ స్టేజ్ లేకుండా పోతున్నది. అక్కడ వర్షాలు లేక నాగా

అవస్థలు పడుతున్నారు. అక్కడ, తమరు ఆ వ్యాపారే బెల్ కొడుతున్నారు. నాకు కొంచెం టైము ఎక్కువలు ఇస్తున్నాను. గోవర్ధనరెడ్డిగారికి రెండు పర్యాయాలు అవకాశం యిచ్చారు. వారు గంటి కొంచెం టైము యివ్వాలి.

డిప్యూటీ స్పీకర్ : మీరు ఆలోచించిచే మీరు చెప్పింది సరియైనది అవునో కాదో మీకే చెబుతుంది. మీ పిదపగారు యిచ్చిన పేర్లను బట్టి అవకాశం దొరుకుతుంది.

శ్రీ కె. సి శ్రీనివాసులెట్టి : అనంతపురం జిల్లాకు శ్రీ నెల బియ్యం కోటా రిలీజు చేయలేదు. అక్కడి ప్రజలున్నారని లేనున్నారా లేదా ? వీరి ప్రజలకు తినడానికి తిండి లేక బ్లాక్ మార్కెట్‌లో రూపాయిన్నరకి కిలో బియ్యం కొన్నను కొనలంచె ప్రజలు ఏ విధముగా కొంటారు ? ప్రభుత్వానికి కాకెచెన్నను మోషన్ యిచ్చిన వెంటనే దీనిని చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. సరియైన పద్ధతిలో పెడుబడిన రాయలసీమకు ఆహార ధాన్యాలు యివ్వాలి. బియ్యం, గోధుమలు చక్కని రిడ్డైన కాలంలో యివ్వాలి. 19వ తేదీన ఉగాది పండుగ. మూడు నెలలు అయ్యింది. ముఖ్యంగా ఆంధ్రులకు ప్రధానమైన పండుగ ఇంకా కోటా రిలీజు కాలేదు. ఉండగ యింకా నాలుగు రోజులు మాత్రమే ఉంది. ఏ విధముగా చేయగలరు ? దీని గురించి చర్య తీసుకోవాలి. ఎలక్ట్రిసిటీ గురించి ఒక విషయం చెప్పి ముగిస్తాను. మొట్టమొదట మూడు రూపాయలు మినిమం చార్జి ఉండేది. ఇప్పుడు 2½ రూపాయలు మొదలుకొని పది రూపాయలవరకు బిల్లు వస్తున్నాయి. అధికారులకు తగిన ఇన్‌స్ట్రక్షన్సు యిచ్చి యింతవరకు వసూలు చేసిన డబ్బును రిటర్న్ చేయాలని నోటీసు యిచ్చి దాని ప్రకారం పాల్గానకపోతే చర్య తీసుకుంటామని తక్షణం చర్య తీసుకోవలసినదిగా కోరుతూ ఈ అవకాశం యిచ్చిన తమరు కృతజ్ఞత తెలియపుతూ ముగిస్తున్నాను.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి : —అధ్యక్ష, అన్నిరాష్ట్రాలు పూర్తి బడ్జెటును సమర్పించుకొంటూ వుంటే మన ముఖ్యమంత్రిగారు vote on account ను ప్రతిపాదించారు. Deviation ఇక్కడే కలిగినది. వారు track తప్పి నడుస్తున్నారు. బడ్జెటు ప్రతిపాదనలు చెప్పేటప్పుడే 3 కారణాలు చెప్పారు. 5వ ఫైనాన్సు కమీషను రిపోర్టు రాలేదని, అది వచ్చిన తరువాత బడ్జెటు సంపూర్ణముగా ప్రతిపాదిస్తామని చెప్పారు. 4వ ప్రణాళిక ముసాయిదా పూర్తికాలేదు. State plan పూర్తిఅయిన తరువాత సమగ్రముగా చర్చ చేసుకోవానికి ప్రతిపాదిస్తాను అన్నారు. Fourth plan is still groping in the dark. One of the Chief Ministers who used to go to Yojana Bhavan said : ' Every time we go, we come and we go and we come again. That is all what happens. అని ముఖ్యమంత్రి గారు చెప్పారు. యోజన భవనములో ఏమీ జరగడము లేదు. 4వ ప్రణాళిక ముసాయిదా ఎప్పటికి పూర్తి అవుతుందని ప్లానింగ్ కమీషన్ డిప్యూటీ చైర్‌మన్ గాడ్గిల్‌గారుకూడ చెప్పలేని పరిస్థితులలో బడ్జెటును మన ముఖ్యమంత్రిగారు ఎప్పుడు ప్రతిపాదిస్తారో తెలియకుండా వున్నది. ఈ సమావేశానికి సంబంధించి జనవరి 19న అఖిల పక్ష సమావేశము జరిగింది. తెలంగాణా మిగులు ఎంతో తెలియని కారణముచేత సమర్పించలేదని అన్నారు. సుమారు 35 కోట్లు తెలంగాణా మిగులు నిధులు అని ప్రత్యే

కముగా నియమింపబడిన ఎక్స్‌పెండిచర్ జనరల్ కమీషన్ లిస్ట్‌గారు రిపోర్టును యిచ్చారు కాబట్టి పూర్తి బడ్జెట్‌ను ఇప్పుడైన సమర్పించేదానికి సన్నాహాలు చేస్తారా లేదా అనేది గమనించాలి. తెలంగాణా హక్కుల ఉద్యమము అనండి. ప్రత్యేక తెలంగాణా ఉద్యమం అనండి ప్రారంభమైన తరువాత lawlessness ఏర్పడింది. ఈ ఉద్యమాలు ఎందుకు పుట్టినవి అని మనలో మనమే విచారించుకోవాలి. ఈ ఉద్యమము ఏట్లా నడుస్తున్నది. అందువల్ల జరిగిగాది ఏమి అనేది సమస్య. ప్రభుత్వము ప్రజలకు ఏమైన వివరాలు చెప్పినదా? పత్రికలు అలిగయోత్తులు వ్రాసినదని వారి మీద లాఠీచార్జీలు చేశారు. కాని జరిగిన సంఘటనలు ప్రభుత్వము యొక్క ఆధీనము తప్పిపోయి సైన్యాన్ని పిలిపించే ముప్పును వీరే తీసుకునివచ్చి పెట్టారని చెబుతున్నాను. The Congress Government has failed to deliver the goods and the Chief Minister as the top emissary failed in his responsibility He should quit office. The council of ministers are responsible for this anarchy and chaotic situation today, Sir. బడ్జెటు ప్రసంగముపైన జరిగిన సాధారణ చర్చగా భావించారేకాని ఈ అల్లర్లకు, సంఘటనలకు సంబంధించి సరియైన సమంజసమైన సమాధానము ఇవ్వలేదు. ప్రజలు ధైర్యమును, విశ్వాసాన్ని కోల్పోయారు. పరిస్థితి చాల ఆందోళనకరముగా వున్నది. ఇది విచారించతగ్గ విషయము. Our Ministers are behaving like wolves in sheeps' clothing. అని చెప్పక తప్పదు. పదవులు కావలసివస్తే ఇంతమంది శాసనసభ్యులు Ayesmen గా ఉన్నారని చెప్పుకోవచ్చు. ఇటువంటి lawlessness ని వీరే abate చేస్తున్నారని చెప్పక తప్పదు. శాసనసభలో ఈ పరిస్థితిపై చర్చ జరిగింది. తెలంగాణా వారికిగాని. మరేప్రాంతము వారికిగాని అన్యాయము జరుగకూడదు. ఇప్పుడు రాష్ట్రములో ఉద్యోగాలు పెట్టే మొత్తములో తెలంగాణా ముగులునిధులు తెలంగాణాకు వినియోగించాలి అనడం సబబుగా వుంది. ఆంధ్రుడిని ఆంధ్రుడే ఎందుకు చంపుకొంటున్నారని అడుగుచున్నాను. Andhra world meet; Andhra International అని పెద్ద ఉత్సవాలు జరుపుకోవలసిన సమయములో sep ratists tendency ఎందుకు వచ్చినది? ద్రవిడస్థాన్ అనే separatist tendency ని విరమించుకోవాలని D.M.K. వారికి రాజాజీ చెప్పారు. దానిని వారు విరమించుకొన్నారు We are citizens of the world. We are Indians first and citizens of the world next. అనుకొనడము ఎంతైనా సబబు. దీనికంతా మార్గాలు సూచించవలసి వున్నది, ఇప్పుడైనా prohibition ని scrap చేస్తే బాగుంటుంది. Bus routes ని auction చేస్తే ఆదాయము పెంచుకోవచ్చు. ప్లానింగ్ సెక్రటరీలను ప్రతిజిల్లాకు పంపించి traffic potentialities ని సర్వే చేయించి కొత్తరూట్సును ఏర్పాటుచేస్తే ఎక్కువ ఆదాయము వస్తుంది. కాని అట్లా చేయడములేదు. మా నియోజకవర్గములో రుయా ఆసుపత్రికి సహాయము దొరకడం లేదు. కనీసము P.A.S. మాత్రలు T. B. Patients కి దొరకడము లేదు. ఆ హాస్పిటల్‌కి special wards కావలసిన పరిస్థితి వున్నది. Conveyance problem చాల ముఖ్యమైనది. వరంగల్లు, కాకినాడ, తిరుపతి హాస్పిటల్స్‌కి 24 లక్షలు ప్రొవిజను పెట్టారుకాని అది చాలదు అని మనవిచేస్తున్నాను,

శ్రీ కె. సోమేశ్వరరావు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన vote on account budget ని బలపరుస్తున్నాను. 12 సంవత్సరాల అనంతరం ఇటీవల ఆంధ్ర, తెలంగాణా అని అభిప్రాయభేదాలు పొడసూపడం, దానివల్ల కొంతమంది ఆస్తులు నష్టపోవడము, అనేక దుస్సంఘటనలు జరిగినని. ఆంధ్రప్రదేశ్ అని చెప్పుకొనే పరిస్థితులలో ఎప్పుడెక్కడెక్కడ విడిపోవడమనే వాతావరణము రావడం చాల దురదృష్టకరము. వారి సమస్యలు తీరులుజరపడానికి ప్రభుత్వము చర్య తీసుకొనడము ముదావహము. ఒక ప్రక్క ఆర్థిక ఇబ్బందులు. మరొక ప్రక్క ప్రజల ఆందోళన, అల్లర్లు, ఇవన్నీ సమీక్షిస్తే చిత్రవిచిత్రాలుగా వున్నవి. ప్రపంచములో ఎక్కడ చూసినా అల్లరులే. అటువంటి వాతావరణము మనకుకూడ వచ్చినది అనుకొంటాను. ప్రశాంతమైన వాతావరణము సృష్టిస్తేనే గాని మంచిరోజులు రావని మనవిచేస్తున్నాను. అందుకోసము కృషిచేయాలి. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో దళితజాతుల వారికి ఒకకోటి రూపాయలు కేటాయించారు. సంతోషము. హరిజన, గిరిజన, వెనుకబడిన ప్రజలకు స్కాలర్‌షిప్పులు ఇచ్చేచోటులోగాని, స్కూల్సు హాస్టల్సు పెట్టేటప్పుడు ఈ కేటాయించిన మొత్తమంతా వినియోగించేట్లుగా చూడాలని మనవిచేస్తున్నాను. ఇప్పుడున్న decentralisation విధానములో, పంచాయతీరాజ్‌లో 15% పరకు ఖర్చు పెట్టవచ్చునని బడ్జెట్‌లో provision పెట్టినప్పటికీ. ....

శ్రీ యస్. ఎస్. ఎన్ రావు :—అసెంబ్లీ హక్కులు రాపాడుతానని అధ్యక్షులవారు చెప్పారు. ఏమైనాసరే గోల. ఇక్కడ అసెంబ్లీ మెంబర్సు బ్రతకాలా అక్కరలేదా అని అడుగుతున్నాను. Separate Telangana కావాలని వారు ఆందోళన చేసుకొంటూ పిలుస్తున్నారు. పరిండా ఎక్కి కేకలు పెడుతున్నారు.

Mr. Deputy Speaker:—I am sure the Government must have taken all steps to see that peace prevails. Every body is engaged in that.

శ్రీ కె. సోమేశ్వరరావు :—పంచాయతీరాజ్‌లో ఈ దళితజాతుల సంక్షేమము కోసము 15% ఖర్చు పెట్టవచ్చునని చట్టములో వున్నప్పటికి పూర్తిగా వినియోగించక పోవడమువల్ల వారి కార్యక్రమాలు కుంటుపడుతున్నవి. దానికోసము ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఈ సంక్షేమ నిధులు ఖర్చు పెట్టడములో చాల జాప్యముజరుగుతున్నది. ఇది గాంధీ Centenary year కనుక వారి నూరుసంవత్సరాల ఉత్సవం జరుపుకొనే సందర్భంగా ఒక కోటి రూపాయలు ఖర్చుపెడుతూ ప్రభుత్వం వారికూడ ఏదో ప్రత్యేకమైనటువంటి ఒక కార్యక్రమాన్ని రూపొందించి చేయ తలపెట్టారు. మొత్తం మన దేశంలో ఎక్కడా లేదు కనుక మన రాష్ట్రంలో దళిత జాతులకొరకుగాను ప్రత్యేకంగా కావలసినటువంటి residential college నొకదానిని ఏర్పాటుచేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మహానాష్ట్రలోమాత్రం ఎప్పుడో డాక్టర్ అంబేద్కర్‌గారు ఏర్పాటు చేసినది ఒకటివుంది. అట్లాకాకుండా residential college ని ముఖ్యంగా వెనుకబడిన వర్గాల వారికి ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. కృష్ణా జిల్లాలో మచిలీపట్టణంలో ఎప్పుడో 50 సంవత్సరాల నాడు వెనుకబడ్డ వర్గాలు వారికోసమని పెట్టిన లైసెటువంటి రామానుజరావుగారు ఒక చిన్న elementary school నుంచి, high school వరకు కూడా వున్న ఒక residential

school ను ఏర్పాటు చేసి అందులో చాలా మంది వెనుకబడిన విద్యార్థులను చదివిం దారు. చాలా మంది పెద్దలు కూడా ఆ స్కూలులో చదువుకున్నారు. ఆ స్కూలును ఇటీవల సాంఘిక సంక్షేమ శాఖ నుండి జిల్లా పరిషత్తువారికి transfer చేయడం జరిగింది. జిల్లా పరిషత్తుకు transfer చేయడమంటే దానిని జిల్లా పరిషత్తు బడ్జెటుతో సహా దానిని Education Department వారికి transfer చేశారు. ఇప్పుడు అది Higher Secondary School గా వుంటుంది. దానిని ఎప్పటిలాగా residential college గా దళిత జాతుల వారి కోసమని ప్రత్యేకంగా ఏర్పాటు చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇది చేస్తే గాంధీ సెంటెనరీ ఉత్సవాల సందర్భంగా వారి చిహ్నంగా అక్కడ వుంటుందని నా భావం. 1932 లో గాంధీ గారు కృష్ణా జిల్లా ప్రాంతంలో పర్యటించినపుడు మొట్ట మొదటగా అక్కడ పుంగోటలు వంటి హరిజన విద్యార్థులను సందర్శించడం వారికి కొంత డబ్బు కూడా యివ్వడం జరిగింది. అందు కోసం వారి చిహ్నంగా ఆ కాలేజీని ఏర్పాటు చేయాలని మళ్ళీ ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. ఆర్. గౌడ్ (గుత్తి) :— అధ్యక్ష, మంత్రిగారు ప్రవేశ పెట్టిన accounts budgetను సమర్థిస్తూ తమ ద్వారా ప్రభుత్వం వారిపైన్ కొన్ని విషయాలను తీసుకు రాదల్చుకున్నాను. ముఖ్యంగా మా రాయలసీమ ప్రజలు శాశ్వత కరువుతో ఎప్పుడూ కష్టాలలో వున్నారు. ఇంతవరకు కొన్ని కమిటీలనేర్పాటు చేశారు. కొన్ని conference లు పెట్టారు. కొన్ని స్కీములు ఎన్నేన్నో చేసినారు కాని అవన్నీ కాగితాల మీదనే ఉన్నాయి. కాని కార్యరూపమేమీ యింత వరకూ పూనుకోలేదు. ఎక్కడ చూసినా funds లేవు paucity of funds అని అంటారు. పైన Central Government వారు మన ప్రభుత్వం వారికి అవసరమైన విధంగా డబ్బు ఇవ్వకుండా వున్నారు. ఇట్టి పరిస్థితులలో రాయలసీమ ప్రజలు చాలా దుర్భర స్థితిలోనున్నారు. దాదాపుగా మూడుదశాబ్దాలుగా ఎంత ప్రయత్నించినామనుగా వారి అభివృద్ధికి ప్రభుత్వంవారు ఏ విధంగానూ సహాయపడడంలేదు. ఈ విధంగా రాయల సీమనివాసులు బాధపడుతుంటే ఈ తెలంగాణావాసులు కనీసం ఒక దశాబ్దంగానీ వారి బాధ ఎంత? మేము 3 దశాబ్దాలు బాధపడినాము. వారేదో అడిగారు 31 కోట్లు అని అంటున్నారు, ఆ 31 కోట్లు యిస్తామంటున్నారు. మన ప్రభుత్వంవారు ఇప్పటికైనా అది పెద్ద మనుష్యులలెక్క. అయినప్పటికీ కూడా వారు నినాదాలు ఏమీ మానుకోకుండా ఈ విధంగా అల్లరిచేస్తూ 'Quit Telangana', 'Quit Telangana' అంటూ ప్రజలను రెచ్చకొట్టుతున్నారు. ఇక్కడ ఎసెంబ్లీలో చూస్తే మన మిత్రులు విశాలాంధ్ర పుండి తీరాలి యిది తప్పు, ప్రత్యేక తెలంగాణా ఉద్యమం తప్పు అని అంటారే కానివారి భాషలలో మరల కొంచెం రెచ్చకొట్టే మాటలనుపయోగిస్తున్నారు. దానివల్ల యిది విశాలాంధ్రకుపయోగపడుతావుందా? ఈ తెలంగాణా ఉద్యమానికి ఉపయోగపడతా వుందా అనేది మాకు అర్థం కాకుండా వుంది. ఆంధ్రులమైన మేము బడి పిల్లలులాగా రండి అంటే వచ్చేది, పొండి అంటే పోయేదీ అని అనుకున్నారేమో పాపం తెలంగాణా ప్రజలు. మేము వాళ్ళు పిలిస్తే వచ్చింది కాదు. పెద్ద మనుష్యుల agreement ప్రకారంగా మేం వచ్చినాము, ఇక్కడ capital పెట్టుబడిన్నాము వారి సేవ చేస్తు న్నాము. ఇక్కడి నుంచి మేము కదలం అని మేము ఖచ్చితంగా మా ప్రజల తరపున

చెప్పున్నాం. తరువాత యింకా మా constituency విషయం కొంచెం చెప్పుకోవలసి వస్తుంది. మా జిల్లాలో ఒకటే ఒకటి తుంగభద్ర ఎగువ కాలవ వుంది. దానిని యింతవరకు పూర్తి చేయక చాలామంది కొడిగా ఆ పని జరుగుతోంది. అక్కడ అధికార్లను విచారిస్తే ఈ విధంగా జరిగితే యింకా 10 ఏండ్లయినా కాని ఈ పథకం పూర్తి కాదని వారంటున్నారు. కనుక ప్రభుత్వం వారు ఈ విషయంలో ఎక్కువ శ్రద్ధ వహించి వారికి కష్టాలెన్ని వున్నప్పటికీ తగువేసి funds allotment చేసి త్వరగా దీనిని పూర్తి చేస్తే మాకు ఆ జిల్లాలో వుండే ప్రతినిధులందరికీ కొంత గౌరవం, మంచి చెడూ వుంటుంది. లేకపోతే తెలంగాణా M. L. A. లకు పట్టినగతే మాకు కూడా పడుతుంది. రెండవది అనంతపురం జిల్లాలో చెప్పుకోతగ్గ industries లేవు. ఇప్పుడు యిక్కడ మంత్రిగారుండిరి, వారి దృష్టికి తేవాలంటే వారు వెళ్ళిపోయినారు. ఉంచేది ఒక్క Andhra Co-operative spinning Mills వున్నాయంతే. మొదటినుంచీ అది Co-operative basis మీద జరుగుతూండేది. దానికి కొంతమంది directors వున్నారు. వారు దానికి 34 లక్షల రూపాయల నష్టం తెచ్చిపెట్టినారు అధ్యక్షులు అదృష్టవశాత్తూ అక్కడవుండే డైరక్టర్లకు అక్కడ వుండే I. A. S. officer కు బాధ్యతలు ఇచ్చేసి యిప్పుడు వారు పోయి ఆ I. A. S. officer వాటికి incharge గా వున్నారు. వారు incharge గా వుండిన రెండు నెలల్లోను రెండు లక్షల రూపాయల లాభం సంపాదించి చూపించారు ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వంవారు కూడా ఆతనికి కొనుగోలు శక్తి purchasing capacity కల్పించాలి. అతనికి purchasing capacity లేదు. ఫండ్సే లేవు. Cotton purchase చేయాలి, దానిని yarn చేయాలి. Yarn అమ్ముకొని మరలా cotton purchase చేయాలి. ఈ విధంగా వుంది. కనీసం 15 లక్షల రూపాయలైనా ఆ మిల్లుకు ప్రభుత్వం కేటాయిస్తే ఈ నష్టమైనా పూడ్చుకుంటారు. లేకపోతే ప్రభుత్వం డబ్బు పోతుంది. 34 లక్షలు నష్టంవస్తుంది. ఇంకొకటి అక్కడ Government modern Tenancy వుంది. అదికూడా అదేగతిలోకి పెచ్చేసింది అధ్యక్షా, Cabinet Sub-Committee ని ఏవిధంగాఅయితే A.C.S. Mills కు వేసినారో అదేవిధంగా దీనికి కూడా ఒక sub-committee ని వేసి, ఎందుకు నష్టంవస్తుందో, దానిని ఎట్లా improve చేయాలో అనేది ఒకటి చూడవలసిందని నేను ముఖ్యంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తరువాత అనంతపురంలో Oil Technological Institute అని ఒకటి వుంది. ఈ Oil Technological Institute అనేది, research చేసేటువంటి institution. ఆ Institute లో research చేసిన results ను చూసి పరదేశాల వారు కూడా సంతోషపడి వారికివాళ్ళు Gold Medals, Certificates యిస్తున్నారు. అక్కడకూడా మన ప్రభుత్వంవారు retrenchment అంటూ మొదలుపెడుతున్నారు. అక్కడ 15, 16 మంది scientists మాత్రమే వున్నారు. అక్కడ వారిలోకూడా 6 మందిని తీసివేయాలంటున్నారు. 6 మందిని తీసేస్తే ప్రభుత్వానికి మిగిలేదల్లా దాదాపు 20 వేల రూపాయలో 23 వేల రూపాయలో మాత్రమే. ఇటువంటి మంచి institutions కు కూడా మీరు retrenchment అంటే ఎలాగా? దయచేసి ఆ 23 వేల రూపాయలు వారికి బడ్జెట్‌లో కేటాయించేపి వారిని retrench చేయకుండా చూడాలని నేను ప్రభుత్వాన్ని కోర్తూ వెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. గౌడ్ (నాగర్ కర్నూలు) :—అధ్యక్ష, తెలంగాణా ఉద్యమం మన ముఖ్యమంత్రిగారు సర్వశక్తులను ఉపయోగించి రౌడీ మూకలను ruthless గా అణుస్తారని నమ్మకం చూపిస్తున్నాను. ఈ హౌస్ సభ్యులందరం వారి వెనుక ఉన్నాము. వారికి మా అండదండలు ఉన్నవి, వారిపై మాకు విశ్వాసం ఉన్నది; అరాచక దుష్టశక్తులను అణచివేయగలరని విశ్వసిస్తున్నాము. మా జిల్లాలో రైతాంగం చిన్న రైతులు నాలుగయిదు ఎకరాలు గలిగినవారు వేల సంఖ్యలో ఉన్నారు. లాండ్ మార్టుగేజ్ బ్యాంక్ నుంచి సహాయంలేదు కమిటీ రిపోర్టుప్రకారం అక్కడ భూమిపెల నిర్ణయించలేదు. కమిటీ రిపోర్టులో రు. 1500 ల విలువ అని వ్రాస్తే అక్కడ 700 లే వేస్తున్నారు. ఆస్తి తీసుకునే పరిస్థితి లక్కువ అయినది. కంటీరిపోర్టులో సిఫారసుప్రకారం అమలుజరిపాలని కోరుతున్నాను. మా జిల్లాలో విద్య తక్కువగా ఉన్నది. ఇప్పుడు జూనియర్ కాలేజీలు యివ్వబోతున్నారు. కనీసం 15 అయినా మాజిల్లాకు యివ్వాలని కోరుతున్నాను. మా జిల్లాకు బుల్‌డోజర్స్, రిగ్స్ తక్కువ ఉన్నవి. నాగార్జునసాగర్‌నుంచి బుల్‌డోజర్స్ అయిదయినా పంపాలని కోరుతున్నాను. ఎలక్ట్రిసిటీ విషయంచూస్తే, జిల్లా డెవలెప్‌మెంటు బోర్డు ఉన్నది. వారు 80 గ్రామాలకు సిఫారసు చేశారు. నా నియోజకవర్గములో ఒక గ్రామానికి సిఫారసు చేశారు. దానిలో మొత్తం 10 మాత్రం చేస్తారని వింటున్నాం, ఇది ఎంతవరకు నిజమో ముఖ్యమంత్రిగారు సెలవివ్వాలని కోరుతున్నాను.

శ్రీ యన్. రాములు :—అధ్యక్ష, రాష్ట్రంలో గత రెండు నెలలనుంచి శాంతి భద్రతలు మృగ్యమైనవి. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో అలజడులు ఆంతూ దొంతూ లేకుండా జరుగుతున్నాయి. జీవితం దుర్భరమైపోతోంది. ఇటువంటి అరాచక అమానుష శక్తులు దేశంలో స్వైరవిహారం చేస్తుంటే అసలులోపెట్టి శాంతి భద్రతలను నెలకొల్పలేని ప్రభుత్వం యిది ప్రజాప్రభుత్వమా? అమానుష కృత్యాలు జరుగుతుంటే కాదనిలేక కాలం గడుపుతుంటే యిది వ్యతరాష్ట్రీయ రాజ్యమా? కల్లబొల్లి మాటలకు మోసపోయి ఆంధ్రప్రదేశ్ 1956 నుంచి యిప్పటివరకు 12 సంవత్సరాలు అరణ్యవాసం 1 సంవత్సరం అజ్ఞాతవాసం చేసి తెలంగాణా ప్రజావాహిని విరిచుకు పడుతోంది. రాజప్రయత్నాలు చేస్తే కాదంటున్నారు. ఆనాడు రాజీ సాధనకు కృష్ణుడు కౌరవసభకు పోతే, యుద్ధానికి భయపడనని మిత్రుడు కర్ణుడు ఉన్నాడని దుర్యోధనుడు చెబితే యీనాడు ముఖ్యమంత్రిగారు నా దాధ్యంలు విస్మరించి పారిపోయే పరిపాలన కాదని చెబుతున్నాడు. కౌరవ సేనంతటి బలగం ఈనాడు ముఖ్యమంత్రి గారి వెనక ఉంటే ఆయన ఎందుకు రాజీనామాచేస్తారు? ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటినుంచి సర్కారు ఆంధ్రుల, రాయలసీమ ఆంధ్రుల, తెలంగాణా ఆంధ్రులమధ్య భావసామైక్యతకు పాటుపడకుండ ఆంధ్రప్రదేశ్ ఏర్పడునాటికి ఆంధ్ర నాన్‌గజిటెడ్ ఉద్యోగుల సంఘమని, తెలంగాణా నాన్‌గజిటెడ్ ఉద్యోగుల సంఘమని వేరువేరుగా ఉంచి వాటి ఏకీకరణకు ప్రభుత్వం ఏమాత్రం ప్రయత్నం చేయలేదు సరిపదా వాటిని విభిధంగానే ఉంచుతూ వారి స్వప్రయోజనాలకు వినియోగించుకొనుటకు ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా తెలంగాణా నాన్ గజిటెడ్ సంఘం ఎన్నికలసందర్భంలో గౌ॥ రెవిన్యూ

మంత్రిగారికి ఇప్పుడైనా వారు అధ్యక్షుడుగా ఎన్నికగుటకు దోహదం చేయడం జరిగిందని అనుకొంటున్నారు—అధ్యక్షుడైనవారు వి. బి రాజుగారి ఇస్టుడని ...

శ్రీ వి. బి. రాజు :—ఆయన మా అల్లుడా? ఎవరు? ఆయన పేరు చెప్పండి.

శ్రీ యన్. రాములు :—మీ ఇష్టుడని చెప్పాను, అల్లుడని చెప్పలేదు.

శ్రీ వి. బి. రాజు :—బజారులో అనుకొన్న మాటలా?

శ్రీ యన్. రాములు :—కాదు పేపరులో వచ్చింది. ఆ పేరు నాకు జ్ఞాపకం లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—రెవిన్యూమంత్రిగారికి ఆడపిల్లలు ఉన్నారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఆడపిల్లని గోపాలకృష్ణయ్యగారు యివ్వవచ్చును. (నవ్వులు)

శ్రీ యన్. రాములు :—ఆంధ్రప్రాంతంనుంచి వచ్చిన ఉద్యోగి అధికార ప్రాబల్యంతో కొద్దిమంది క్రిందిఉద్యోగులమద్దతుతో అదరించి బెదిరించి అనుకూలవాతావరణం సృష్టించుకొని తనకు కావలసిన పద్ధతికి సరిపోయేట్లు కనబడేమార్గంద్వారా ఆస్థులుఅనేక కోట్లు సంపాదించిన మేటి పెద్ద అని పేరుపొందిన యం. టి. రాజును ఈనాడు న్యాయ పద్ధతికి విరుద్ధంగా చీఫ్ సెక్రటరీగా నియమించి ఆర్డ్రతకలిగి పద్ధతిప్రకారం ప్రప్రథమంగా ఉండే యస్. ఏ. అయ్యంగారిని వెనక్కు నెట్టారు. ఆ విధంగా చేయబడ్డ నాన్ గజిటెడ్ ఉద్యోగులకు, అటువంటి గజెటెడ్ ఉద్యోగులకు అన్యాయం జరిగేటప్పుడు వారి భవిష్యత్తు నిర్ణయం యీ ప్రభుత్వంహయంలో సక్రమంగా జరుగుతుందా అనే అపోహ కలగడంలో తప్పులేదు. అటువంటివి జరుగుతుంటే యీనాడు దేశంలో అరాచక పరిస్థితులు తాండవిస్తుంటే పరిష్కారమార్గం ఏమిటి?—ఒకటే కనబడుతుంది. ఈ ఆఘాయిత్యాలకు, అమానుషకృత్యాలకు పరిహారముగా తెలంగాణా ప్రజలకు విశ్వాసం కలిగించే విధంగా, రాజ్యపరిపాలనకు వీలుగా మీరు ముఖ్యమంత్రి పదవినుంచి తోలగడం మంచిదని మనవిచేస్తున్నాను.

శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి గత రెండు సంవత్సరాలుగా కరువుకాటకాలకు అలవాలమై తుపానుకు గురి అయిన విషయంకూడ రెవిన్యూమంత్రిగారికి తెలుసు. అక్కడ drought క్రింద యిచ్చిన గ్రాంట్సు ఏ విధంగా ఖర్చు అయినవి, పైక్లోమ ఎఫెక్టెడ్ ఏరియాస్‌కు యివ్వబడుతున్న గ్రాంట్సు సద్వినియోగం జరిగినదా లేదా—చూడాలి. కరువుకు గురి అయిన ప్రాంతాలలో రిస్తు రెమిషన్ యిస్తామన్నారు. కాని ఆ G. O. లో 150 కె. జి. ల పంటకు full remission అన్నారు. ఎకరాకు $1\frac{1}{2}$ బస్తా అయితే 150 కె. జి. లు—రెండణాల పంట అవుతుంది. కాని యిందులో 150 కె. జి. లు అని చెప్పినందున పావలా పంటకు యివ్వలేదు.

శ్రీ వి. బి. రాజు :—దాన్ని చూస్తున్నాము, సరిచేయిస్తాము.

శ్రీ యన్. రాములు :—మంత్రిగారు చెప్పినందుకు ధన్యవాదాలు 300 K. G లకు full remission యివ్వాలి. అటు పెక్కలి తాలూక, సోంపేట తాలూకా, ఇచ్ఛాపురం తాలూకాలలో 1 లక్ష యకరాల భూమి వున్నది. వాటికి cycle affected garntsయిజ్జాలు కేటాయించాలి. Cash wenut p'antation Coconut plantation

కుకొన్ని లడుు కేటాయించాలి. Drought affected క్రింద 37 లుుు ఎక్కాపీ ముుతాు యిచ్చాం. అది 1 లక్ష ఎకరాల మామిడి ఎం యిస్తే సరిపోతుంది? ఆలోనించాలి. అంది యింకా ఎక్కువ కేటాయించాలని కోరుతున్నాము

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్ష, ఒకటి అరు మినహాయిస్తే చిన్న విషయం సభ దృష్టికి తీసుకురావాలని అనుకొంటున్నాను. తెలంగాణా ప్రాంతానికి చెందిన సభ్యులు తెలంగాణా హైదరాబాద్ పట్టణంలో జరుగుతున్న వాతావరణంపై ఏమి అభిప్రాయాలు చెప్పటం సహజమే అయితే నా మనవి ఏమంటే ఇక్కడి వాతావరణం గురించి చెప్పేటప్పుడు మహా అరాజకం, గందరగోళం, మానభంగాలు, చిత్రహింసలు గృహదహనాలు అని విపరీతమైన వాక్యాలద్వారా చెప్పటంవల్ల ఏ అరాచకత్వాన్ని అన్యాయాన్ని, హింసావిధానాన్ని అరికట్టాలని మనం ప్రభుత్వం ఆలోచిస్తున్నామో, దానికి అనవసరమైన ప్రాముఖ్యత ఇచ్చి—మన ప్రయత్నానికి ఇబ్బంది కలిగించినట్లు అవుతుందని మనవిచేస్తున్నాను హోలీగాన్స్ అని, అరాచక శక్తులు బించిపోయాయని, బితికీరి పోతున్నాయని, అసంభవమైనున్నవని ఈ పద్ధతిలో గౌ. సభ్యులు మాట్లాడితే అది మన సమస్యల పరిష్కారానికి దోహదకారిగా ఉండదు. ముఖ్యంగా ఆంధ్ర ప్రాంతంనుండి వచ్చిన మిత్రులు యీ సమస్యయొక్క జటిలత్వాన్ని, ప్రాముఖ్యతను గమనించి నిబ్బరంగా, టపికిగా ప్రసంగాలు చేయాలని మనవిచేస్తున్నాను. దయచేసి నన్ను అపార్థం చేసుకోకుండా —నా మనవి అలకించి ఒక పద్ధతిలో మాట్లాడితే మన సభకు, గది బయట వాతావరణం బు మంచిది వదుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకటనారాయణ :—వారు చెప్పిన ప్రకారం మేము కూడ సదుద్దేశంతో అసలు ఏమీ చెప్పటంలేదు. చెప్పవలసి వస్తే చాలా ఉన్నవి.

డా॥ టి. ఎన్. మూర్తి :— ఒక గౌ. సభ్యులు సద్భావంతో అపీల్ చేసే దాని ఎఫెక్ట్ పోయేటట్లుగా మళ్ళీ మాట్లాడితే అది వట్టి మలకలనంగా ఉంటుంది.

శ్రీ బి. సుబ్బరామరెడ్డి :—అధ్యక్ష, ఈ బడ్జెట్‌పై చాలామంది మాట్లాడుతూ మంచి సలహాలు ఇచ్చినారు. అభివృద్ధి కార్యక్రమాలు క్రమంగా జరగటం లేదనేది ప్రజలలో అసంతృప్తిగా ఉంది నిజానికి ప్రభుత్వానికి ప్రజలు ఎంత పైకం చెల్లించినా, ఆ డబ్బు అంతా ఎక్కడకు పోతున్నదో అర్థం కావటంలేదు. నూగుపేరు చేయవద్దు అని మా పెద్దవారు చెబుతూ ఉంటారు. నూగు అంటే నూరు రోగాలు అన్నట్లు మన ప్రభుత్వానికి కూడ నూరు రోగాలు ఉన్నవేమోనని పిస్తుంది. నువ్వు పైరు బాగా వేసి—పండించి—నువ్వు అంతా నూనెగా తయారుచేసి ఒక తుంబలో పోసిన తర్వాత బాన పగిలిపోతే నూనె మన చేతికి దొరకట్లుగా, పన్నుల రూపంలో మనం ప్రభుత్వానికి ఇంత పైకం చెల్లించినప్పటికి రిగినంత అభివృద్ధి కార్యక్రమాలు జరగటం లేదని మనవిచేస్తున్నాను. చాలా అనవసరమైన ఖర్చు ప్రభుత్వంలో ఉన్నది. జిల్లాలో కలెక్టర్ పరకు ఆడ్మినిస్ట్రేషన్ జరిగిన తర్వాత తిరిగి దానిమీద అడ్మినిస్ట్రేషన్ జరగటానికి ఇక్కడ కేపిటల్ హెడ్‌క్వార్టర్స్‌లో డైరక్టరేట్, సెక్రటేరియట్ పెట్టినారు. అక్కడ కలెక్టర్ వ్రాసిన రిపోర్టును ఇక్కడ ఖాయపర్చటానికి ప్రభుత్వం ఇక్కడ డిపార్ట్‌మెంట్స్‌పై కోట్ల రూ.లు ఖర్చు పెడుతున్నది. ఇంకా మనం బ్రిటీష్

రాజ్యాంగ పద్ధతికి విలువని బాధపడుతున్నాము. కాబట్టి ఆ రాజ్యాంగ పద్ధతిని మార్చి మనకు అనవసరమైన డిపార్ట్‌మెంట్స్‌ను తొలగించాలని కోరుతున్నాను. అపుడు నిరుద్యోగ సమస్య వస్తుందని చెప్పవచ్చును ఒక్కొక్క ఐ.ఎ.ఎస్ ఆఫీసర్ నెలకు 3, 4 వేలు తీసేస్తున్నారు. చిన్న చిన్న ఉద్యోగస్థులకు ఉద్యోగాలు చూపించటానికి ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయవచ్చును. కౌపీన సంరక్షణార్థం అటోపం పటాపంచలం అన్నట్లు ఒక కౌపీనాన్ని సంరక్షించటానికి పిల్లి కావాలని, పిల్లికోసం పాలు కావాలని, పాలకోసం ఆవు కావాలని, ఆవుకోసం మనుష్యులు కావాలని, వారికి విద్య, వైద్య సౌకర్యాలు కావాలని అన్నట్లుగా—మనం యీ కౌపీన సంరక్షణార్థం అటోపం పటాపంచలంలాగా ఖర్చు పెడుతున్నాము కాని సక్రమంగా ఖర్చు పెట్టటంలేదు. ఖర్చు తగ్గిస్తేగాని డెవలప్‌మెంట్ వర్క్స్ చేయటానికి వీల్లేకపోతుంది. ఈ సంవత్సరం కంటె వచ్చే సంవత్సరం పరిస్థితి మెరుగు అవుతుందనుకొంటే దురదృష్టవశాత్తు భగవంతుడు కరువు ఏర్పాటు చేస్తున్నాడు. ఈ కరువువల్ల మనకు కొత్త సమస్యలు తలెత్తుతున్నవి. రెడ్డి వచ్చే మళ్ళీ మొదలు పెట్టమన్నట్లు—కరువు వచ్చినపుడు ఏమి పనులు చేయాలి, ఎక్కడ చేయాలి, అని లెక్కలు వేయటం, తర్వాత ప్రభుత్వం ఇంత గ్రాంట్ ఇచ్చిందని అనటం ఇంతలోపల రెండు చినుకులు పడటం, తర్వాత గ్రాంట్స్ లాప్స్ అయినవని చెప్పటం పరిపాటి అయినది. తెలంగాణా రాయలసీమ సర్కారు జిల్లాలు అనే తారతమ్యం లేకుండా — వెనుకబడిన ప్రాంతాల్నింటిని అభివృద్ధి చేయటానికి ఒక పథకం వేసి అమలు జరపాలని కోరుతున్నాను. మా ప్రాంతం ఎలక్ట్రిసిటీ విషయంలో వెనుకబడి ఉంది. ఎలక్ట్రిసిటీ ఇచ్చి, త్రాగునీటి బావులను మైనర్ ఇరిగేషన్ పనులను అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. ప్రస్తుతం అక్కడ రేషన్‌షాప్స్ ఏర్పాటు చేయాలి. పైరులు ఎండిపోయిన చోట్ల శిస్తు రెమిషన్ ఇవ్వాలి. లెవీ పూర్తిగా తీసివేయాలి, దురదృష్టవశాత్తు తెలంగాణా సోదరులకు మనకు మధ్య ఒక దురభిప్రాయం వచ్చింది అని చెబుతున్నారు. నాకు తెలిసినంతవరకు అభిప్రాయభేదం లేదు. వారు అడగంది ఎవరు ఇస్తారు? వారు సేఫ్‌గార్డ్స్ అడగటం న్యాయమని మనవిచేస్తున్నాను. మనం కూడ ఉదారంగా వారికి ఇవ్వవలసినవి ఇవ్వటానికి సిద్ధంగా ఉండాలి. వారి సర్‌ప్లసేస్ ఫండ్స్ ఖర్చు పెట్టటానికి సిద్ధంగా ఉన్నాము అని ముఖ్యమంత్రిగారు చెప్పారు. నాలుగవ ప్రణాళిక లోనే పూర్తిగా ఖర్చు పెడతామని చెప్పారు. వారి ఎపాయింట్‌మెంట్స్ వారికి ఇస్తామని చెప్పినాము. వారు కావాలని అడుగుతున్నారు. మనము ఇస్తామని చెబుతున్నాము. ఇక తకరారు ఎందుకు వస్తున్నదో లోతుపాతుగా ఆలోచించాలి. దానికి కారణాలన్నీ బయటకు చెప్పవలసిన పని లేదు. ఎవరి మనసులలో వారికి బాగా తెలుసు అని మనవిచేస్తున్నాను. గోముఖ వ్యాఘ్రం మాదిరి ఎవరూ లేకుండా ఉండి—ఎంతవరకు మాట్లాడుతున్నామో అంతవరకు ఆచరణలో పెట్టి నడుచుకొంటే ఏ వ్యవహారం ఉండదని మనవిచేస్తున్నాను. ఇపుడు లోటు బడ్జెట్ దుద్దులేదు; కరువు ఉంది; ఎక్కడనుండి మన సర్‌ప్లసేస్ ఫండ్స్ ఇస్తారనే సందేహం మన తెలంగాణా సోదరులకు ఉన్నట్లు వింటున్నాము. ఎంత కష్టంగా ఉన్నప్పటికీ—ఎంత బాధగా ఉన్నప్పటికీ—మన ముఖ్యమంత్రిగారు యీ రోజు తలచుకొంటే —మన 4 కోట్ల జనాభా నుండి తలకు సరాసరి 10 రూ.లు ఇవ్వమంటే (ఇవ్వగలిగినవారు తలకు 30, 40

ఇవ్వవచ్చును; ఇవ్వలేని వారు తలకు 2 రూ; 1 రూ. భర్మాబడ్డవారు తలకు సంవత్సరానికి 10 రూ. ఇవ్వమంటే) 10 కోట్ల రూపాయలు సమకూరుతాయని మనవిచేస్తున్నాను. ఆ విధంగా వారికి ఇస్తామని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Sri S. Jaipal Reddy (Kalwakurthy): Mr. Speaker: Sir, I rise to speak for the first time on the floor of this House. I therefore make my obeisance to this House and seek the blessings of the House and the Hon'ble Speaker. We have been debating on Telangana problem for the last one week. This has to be also intruded into the Budget debate because of two reasons as I see it. One is there is not much to debate on the budget because of paucity of funds; another is-we are all assembled under the lengthening shadow of Telangana movement. I have been listening to various speakers who have been referring to the agitation. I believe they have been talking in the air because they were referring to superficial causes. They were saying that this agitation was brought about because there were serious lapses in implementation of safeguards during the last 12 years. It is true that there were serious lapses but for one cannot say that this agitation was brought about simply because there were lapses. Some people went to the extent of over-simplifying the issue. In fact the Leader of the Opposition, Mr. Latchanna said that because of Chief Minister's interference this movement was launched. I think it is an extremely shallow and short sighted understanding of the situation. I think there are two deeper causes or maladies underlying the situation. One is-in our country we are finding the ascendency of disruptive and centrifugal forces; another is that this agitation is only a manifestation of the great frustration that is now prevailing in the youth of this country and the world today. We all know that we have to visualise the dialectical progress of the world in terms of conflict between the centrifugal and centripetal forces. This conflict exists in all parts of the world. We know there is a movement in Europe-the European Economic Community through which they are trying to unite Europe, not only on a footing of economic co-operation but also as a stepping stone to Separate Political union of Europe. Similar process is going on in Africa with the result there is an organisation called the Organisation of African Unity. The same thing is going on in Latin America with the result there is a similar organisation there also. In our own country, centrifigal forces have gained ascendency. You know there was an opinion poll in Goa. People of Goa were electing the Vimochana Samithi into power but when it came to poll they defied the opinion of the party and voted for separation. When the elections took place soon after the poll, they voted the same party into power. Whenever the question of separation is possed to the people in this country they are likely to oield readily to disruptive movements. I would therefore view the problem of Telangana as an expression of the ascendency of the centrifugal forces. I therefore appeal to the members to take this problem as a challenge of divisive forces which you must meet on a footing of challenge it self. As you all know, to-day the youth of the world is in turmoil. If the youth in France, England and America are in turmoil the causes are not economic in nature because their turmoil is in the midst of affluence, but in India this turmoil, apart from being spiritual in its characteristics is also material because

the youth is growing in this country in the midst of dirt, squalour and poverty. Therefore the problem of this country is essentially economical. The students to-day are very frustrated. As a student leader, I have been going about the colleges and persuading the boys to go to colleges. I was telling that they should not lose an year but they are unmindful of it and say "What do we lose if we lose an year because we are not going to get jobs anyway ?" The separatists have been painting a very rosy picture of separate Telangana. They have been saying that EL DORADO would be brought down to earth if they have separate Telangana I would like to tell those friends that separate Telangana is no solution to the problems of Telangana. In 1952 also there was a sudden agitation against non-mulkies. Separate Telangana will not in any way prevent the infiltrationor domination of outsiders in this part of the State. The only guarantee against the domination of any other sector of the State is the development of Telangana itself Therefore I would like to appeal to all the students of Telangana to mind this basic fact that what Telangana requires is not a separation but developmental effort. I therefore appeal to the Government to take all steps that are necessary to develop Telangana.

Yesterday, Mr. Kumar Lalit Presented his own account of Telangana surpluses. I believe because all members of Telangana, most members I mean, were a party to the agreement of January the award that has been given by Mr. Kumar Lalit must be taken as final and irrevocable. I am not an expert in accounts, but I believe that his word is morally inviolable and unquestionable. I therefore appeal to all members here and the people outside not to question the validity or veracity of his award. But I would appeal to the Government not only to try to spend this surplus in Telangana but to spend more because the Government of India and the Planning Commission is also committed to the principle of balanced development of the country itself. Balanced development would involve the principle of preferential treatment to backward regions and areas. Therefore, the Government of Andhra Pradesh must not only spend on Telangana what is owned by Telangana but spend more to see that the disparity between the two regions is reduced in a progressive measure.

Without taking much time, I would once again appeal to the student not to get guided by vested interests and disgruntled elements. Economic dissatisfaction, I know is quite dangerous but in my view political dissatisfaction is disatrous. I have been finding no separatists among the Telangana legislators but I have found quite a few apologists of separation. They say that they were told that safegaurds were precedent to the formation of Andhra Pradesh and when they were not implemented what was wrong about separate Telangana ? "When you ask for separate Telangana perhaps you might get the proper implementation of safeguards. I would not approve of this approach because the slogan perhaps is more dangerous than separation itself. This is just like a husband going to the lawyer and serve a divorce notice to his wife with a view to teach a lesson to his wife and a divorce notice causes more damage to the relation between husband and wife than divorce itself. Therefore, the slogan is more dangerous. Therefore, I say the apologists of

separation, though less ferocious are more dangerous. I believe these apologists are going to do more damage to Telangana than the slogan-mongerers of separation. I therefore appeal to all members here to champion the cause of unity because safeguards or proper implemention of safeguards is not going to satisfy the students who have been obsessed with the ghost of separation who are being swayed by separatist, disruptive, divisive and centrifugal tendencies. I would therefore appeal to the people of Telangana to rise above the separatist tendencies and integrate well with Andhra Pradesh and catch up with the rest of he State speedily. Thank you, Sir.

(శ్రీ టి. సత్యనారాయణ (మహబూబాబాద్) : —అధ్యక్ష, యీ ఓట్ ఆన్ ఎక్కౌంటు ఏ విధంగానయినాసరే పాస్ చేసుకుంటారనుకోండి—ముఖ్యంగా మా జిల్లాలో, నా నియోజకవర్గంలో—నీటి ఎద్దడి సమస్య చాలా తీవ్రంగా వున్నది. మానుకోట పట్టణం—ఇరవై వేల జనాభాగల పట్టణంలో మొన్నటివరకు నీటి సప్లయి చేస్తూ సడెన్‌గా నీళ్ళు యివ్వడం బంద్ చేశారు. చేద బావుల్లో బండలు పడి నీళ్ళు లేవు. ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీము క్రింద నీళ్ళు యిస్తూ ఎందుకు దానిని ఆపివేసే పగబట్టారో నాకు తెలియడం లేదు. సరిగ్గా ఎండాకాలంలో నీటి సప్లయి బంద్ చేశారు. అదే విధంగా వరంగల్లు పట్టణానికి రోజూ రెండు గంటలు నీళ్ళు దొరుకుతూ వుండేవి. ఈ నీటి ఎద్దడి సమస్య మా జిల్లాను చాలా తీవ్రంగా ఎదుర్కొంటున్నది. వెంటనే అక్కడ సహాయం చేయవలసిన ఆవసరమున్నదని మనవిజేస్తున్నాను. రెండవ విషయం—యిప్పటికే తలనొప్పిగావున్న తెలంగాణా విషయం. చరిత్రను వదేళ్ళు వెనక్కు తీసుకువేళ్ళే విధంగా యీ ప్రత్యేక తెలంగాణా సమస్య వచ్చిందంటే—దీనికి ప్రధానంగా పాలకపార్టీ బాధ్యత వహించవలసి వుంటుందని చెబుతున్నాను. సేఫ్‌గార్డ్స్ ఎందుకు అడగవలసి వచ్చింది: ఆంధ్ర ప్రాంతంలోని వారు వెనుకబడిన తెలంగాణా ప్రాంతానికివచ్చి యిక్కడివారికి రావలసిన ఉద్యోగాలన్నీ కొట్టేస్తారని, వారిని అభివృద్ధి కానివ్వరని ఆ విధంగా అడగవలసి వచ్చింది. నేను ఉస్మానియా యూనివర్సిటీ గ్రాడ్యుయేటును ఉదాహరణగా చెప్పాలంటే—అప్పుడు మాకు నేటివిటి సర్టిఫికేట్ దొరకడం కష్టంగా వుండేది—యితర ఏరియాస్ నుంచి వచ్చినవారికి ముస్లిములకు దొరుకుతూవుండేవి సులభంగా మాకు మాత్రం దొరకడం కష్టం అయ్యేది. అందువలన అటువంటి భయం కలగడం చాలా సహజమని మనవిజేస్తున్నాను. అందువలననే సేఫ్‌గార్డ్స్ అనేవి పొందు పరచుకోవడం జరిగింది. ఈ మధ్య విశాఖ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఒకరు వ్రాశారు—అందులో తెలంగాణా అన్ని ప్రాంతాలకంటె వెనుకబడివున్నదని అందులో వారు చెప్పడం జరిగింది. ఇక్కడ పర్‌కాపిటా ప్రొడక్షన్—800 పై నుండి 400 వరకు వుంటే, రాయలసీమలో 400 నుండి 500 వరకు వున్నది. సర్కారు జిల్లాల్లో 500 నుండి 600 వరకు వున్నది. దీనివలన మా వెనుకబడిన ప్రాంతం ఏ విధంగా ఎక్స్‌ప్లాయిటేషన్‌కు గురి అవుతుందో అర్థం చేసుకోవలసి వుంటుంది. అందువలన సేఫ్‌గార్డ్స్ యింప్లిమెంట్ చేయడంలో ఎందుకు ఫెయిల్ అయ్యారు అనే మాట వస్తుంది. బ్రహ్మానందరెడ్డిగారు యిక్కడ చెప్పారు, ఢిల్లీ నుండి కూడా ఒక ప్రకటన చేశారు. కొన్ని లోపాలు జరిగినవని వారు చెబుతున్నారు. మేము మాత్రం దానిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం—బ్రహ్మానందరెడ్డి, సంజీవరెడ్డి, సంజీవయ్య

వీరు ముఖ్యమైన ఎక్యూజ్డ్‌గా టోనులో నిలబడవలసి వున్నది. వారు చేసిన పాపాలే యివి. సేఫ్‌గార్డ్సు యింప్లిమెంటు చేయవలసినవారిలో వీరిని ప్రముఖపాత్ర వున్నది. తెలంగాణా వెనుకబడినతనాన్ని ఉపయోగించుకుని, యిక్కడి కాంగ్రెసువారిలోని ముఠా తగాదాలను ఉపయోగించుకుని వారు దెబ్బకొట్టారు. ఆ విధంగా వారు ప్రధానమైన ఎక్యూజ్డ్‌గా నిలబడవలసివుండగా, యితరులు ఎవరో చేశారని అనడం సరికాదు. తరువాత, రిజినల్ కమిటీ ఏమీ చేసినదని, తెలంగాణా మంత్రులు ఏమి చేశారని అనవచ్చు. ముఖ్యంగా యిక్కడి మంత్రుల బాధ్యత లేదని అనను. వారు సెకెండ్ ఎక్యూజ్డ్ క్రిందికి వస్తారు; వాడు కూడా నేరస్థులే. మా తప్పేమీ లేదు అంతా వెనుకబడిన ప్రాంతాల ప్రజలదేతప్పు అని తాము తప్పుచేసి యింకొకరిపై దానిని పడవేసే పద్ధతి సరియైనది కాదు. ముఖ్యంగా బ్రహ్మానందరెడ్డి బుద్ధిపూర్వకంగా తప్పు చేశాడు. ఆయన మొదటి నుండి ఆర్థిక మంత్రిగా వుండి. తెలంగాణాకు అన్యాయం చేశాడు. దానిని మందిపై వేసి తప్పుకునే పద్ధతి మాత్రం ఘోరంగా వున్నదని మనవిజేస్తున్నాను. క్రైసిస్ ఆఫ్ కాన్ఫిడెన్స్ వచ్చినప్పుడు నేను తప్పు చెయ్యలేదు అని సమర్థించుకోవడానికి ప్రయత్నించడం, యితర సమస్యలు ఎంత పెద్దవి వచ్చినప్పటికి నేను రాజినామా యివ్వడానికి కూడా సిద్ధంగాలేను అని గంభీరంగా చెప్పుకోవడం జరిగిందాయన. ఆయన పెద్ద క్రిమినల్ లాయర్. తనను ఆ విధంగా డిఫెండ్ చేసుకోవచ్చు. తప్పు చేసినది వారు, అనుభవించవలసినది మేము. తెలంగాణాలో వారిపై నమ్మకం కలగాలంటే మాత్రం వీటిని యింప్లిమెంట్ చేయాలి. అయితే ఒన్నెండేళ్ల నుండి అమలు చేయనివారు యిప్పుడు యిచ్చే హామీలను ఎంత వరకు యింప్లిమెంట్ చేస్తారు అని మా వియోజక వర్గములలో మమ్మలను అడుగుతున్నారు. మాపై వత్తిడి తీసుకువస్తున్నారు. వారికి ఏ విధంగా చెప్పినప్పటికి, వారికి నమ్మకం కలగడం లేదు. మీరు రాజీనామా యిస్తారా, మీరు హామీ యిస్తారా: అని మమ్మలను అడుగుతున్నారు. ఈ యం. యల్. ఎ. షిప్‌కు యిక్కడ ఎవరూ ఆశపడలేదు. అవసరమైతే రాజీనామా పెట్టడానికి మేము సిద్ధంగా వున్నాం. మాకుకావలసినది—తెలంగాణా సేఫ్‌గార్డ్సు యింప్లిమెంట్ చేయాది వటుత్వం త్వరలోనే ఒక వైట్ పేపర్ తియ్యాలి. ఇంక, తెలంగాణా నిధుల. విషయం కూడా ఒక పెద్ద సమస్యగా తయారయింది. ఇప్పుడు రుమార్ లలిత్ ఒక రిపోర్టు యిచ్చాడు. ఆదేమీ మాకు కొత్తగా కనబడడం లేదు. కొండను త్రవ్వి ఎలకను పట్టినట్టుగావున్నది—ముఖ్యమంత్రిగారు గారు కూడా యీ ఫ్లోర్‌పై అన్నారు. తెలంగాణా ప్రజలలోవున్న భయం తొలగాలంటే యీ నిధుల గూర్చి వెంటనే ఒక నిర్ణయం చేయడం. సేఫ్‌గార్డ్సు వెంటనే యింప్లిమెంట్ చేయడానికి పూనుకోవడం తక్షణ కర్తవ్యం. ప్రత్యేక తెలంగాణా నినాదం మన చరిత్రను పదే సంవత్సరాలు వెనక్కు తీసుకువెడుతుంది. దీనికి మా పార్టి మాత్రం పూర్తిగా వ్యతిరేకం. అయితే ఒకటి రెండు నెలలో వీటిని యింప్లిమెంట్ జేయకపోతే మాత్రం బ్రహ్మానందరెడ్డిగారు దిగిపోకతప్పదని చెప్పవలసిన దురతి ఏర్పడింది. అప్పుడే తెలంగాణా ప్రజలలో నమ్మకం స్తుంది. వలేకపోతే లేదని మనవిజేస్తున్నాను.

ఇంక, సర్వీసేస్ విషయాలలో కూడా హైకోర్టు సూచనలు, సెంట్రల్ గవర్నమెంట్ సూచనలు వున్నప్పటికి కూడా యీ డైరెక్టర్సు, సెక్రెటరీస్

బ్రహ్మానందరెడ్డిగారి రాజాలై వారి యొక్క అటోక్రసీ సడుపుతున్నారు. అందువల్ల వారిపై విశ్వాసం పోయింది, ఇప్పటికైనా వారిలో విశ్వాసం కలిగేందుకు పూనుకోవలసి వున్నది. వెంటనే సీనియారిటీ లిస్టు ప్రకటించాలి. ఆ కేసులనన్నింటినే పరిష్కరించాలి. ఆ విధంగా ఆ పోస్టులలో తెలంగాణా ఉద్యోగులను నియమించాలి. ఆ విధంగా ఆ పోస్టులలో తెలంగాణా ఉద్యోగులను నియమించాలి. పోచంపాడు ప్రాజెక్టు ఆచరణలోకి వచ్చేట్లు తెలంగాణా నిధులనుంచి ఖర్చు పెట్టాలి. తెలంగాణా ప్రాంతం చాలా వెనకబడి వున్నది. ఎలక్ట్రిసిటీ మిగతా విషయాల గూర్చి వెంటనే పనులు చేయడానికి పూనుకోవాలి. లేకపోతే మేము కూడా యీ ఉద్యమంలో, అవసరమైతే, సేఫ్‌గార్డ్సు గురించి రంగంలోకి దిగవలసివస్తుంది: ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడవలసివస్తుందని మనవిచేస్తున్నాను.

شری اپا راو شیٹکر (نارائن کھیڑ) :— جناب صدر۔ سنہ ۱۹۰۶ع کے بعد آج ہم جو حالات دیکھ رہے ہیں وہ یہ ہیں کہ تلنگانہ میں ایک قسم کا ایجیٹیشن ہے۔ ایک مطالبہ ہے۔ وہ حق بجانب ہے یا نہیں۔ اس تعلق سے ایوان کے سارے ممبروں کی متفقہ رائے ہے کہ ایجیٹیشن حق بجانب ہے۔ مگر ایجیٹیشن کا جو واولنٹ روپ سامنے آیا ہے۔ جو پرتشدد شکل اختیار کر گیا ہے اس سے سب کو اختلاف ہے۔ بعض لوگوں کے ذہنوں میں ہے کہ ۱۹۰۶ع کے بعد جب ہم ایک ممبر کہ خاندان میں شریک ہوئے تو اس جائنٹ فیملی کو چلانے کی ذمہ داری ہم سب پر ہے۔ اسکی ساری ذمہ داری ہم سب پر آتی ہے۔ چنانچہ للت کمار صاحب کی رپورٹ اسکی ایک زندہ جاوید مثال ہے۔ تلنگانہ کے ساتھ ناانصافی ہوئی نہ صرف تلنگانہ فنڈس بلک سرویسس کے تعلق سے بھی۔ اگر ہم اسکو دور کریں تو مناسب ہے کیونکہ آج بارہ سال گزرنے کے بعد بھی ہم دیکھ رہے ہیں کہ اگریمنٹ کے امپلیمنٹس میں کوتاہی کیجاتی ہے۔ نئے نئے بہانے تراشے جاتے ہیں اور اسکی وجہ سے تلنگانہ کے عوام کے ذہنوں میں شکوک و شبہات پائے جاتے ہیں۔ اسکو دور کرنا ہے تو بغیر کسی ہچکچاہٹ کے فوری طور پر (اگریمنٹ کا) امپلیمنٹیشن ہونا چاہئے۔ اگر شکوک و شبہات کو دور کرنا ہے تو اسپر فوری عمل ہونا ضروری ہے۔

آج ہم دیکھتے ہیں کہ الکٹرسٹی جنریشن میں ہمارا اسٹیٹ سرپلس ہے۔ لیکن اسبارے میں بھی ہم دیکھتے ہیں کہ نئے نئے شرائط اور کنڈیشن رکھے جاتے ہیں ڈھائی ہزار کنٹریبیوشن دیجئے۔ ایکسو پچیس روپیہ لون دیجئے اور دوسرے مختلف قسم کے کنٹریبیوشن دیجئے۔ اس سے ہوتا یہ ہے کہ تلنگانہ کے عوام الکٹرسٹی چاہتے ہیں تو انکو لون اور کنٹریبیوشن دینا پڑتا ہے۔ آج ہمارے پاس ڈولپمنٹ کا مسئلہ ہے لیکن نئی نئی قسم کی رکاوٹیں در پیش ہیں۔ باوجود یہ کہ لاسٹ ایر کئی ولیجس کو الکٹرسٹی کا سینکشن ملنا چاہئے تھا صرف میدک کے ایک ولیج میں الکٹریفیکیشن ہوا۔ یہ بہت تعجب کی بات ہے۔ اسکی وجہ میدک ضلع کے عوام میں کیا یہ احساس پیدا نہیں ہوتا اور یہ جذبہ نہیں ابھرتا کہ ہمارے پاس

صرف ایک گاوں میں الکٹریفیکیشن ہوا جب صرف ایک ہی گاوں کا الکٹریفیکیشن ہو تو یہ افسوس کی بات ہے۔ میں اسکی وجہ یہ قرار دیتا ہوں کہ ہمارے پاس ڈویزنل انجنیر۔ اسسٹنٹ انجنیر۔ یس اوز۔ ہلپرس۔ لائن من۔ روڈ انسپکٹر یہ سب کے سب آندھرا کے ہیں۔ یہ لوگ کام چلانا نہیں چاہتے۔ اس سے لوگوں میں ایک قسم کی بے اطمینانی کی کیفیت پیدا ہوگئی ہے۔

اسکے علاوہ میں اریگیشن کے تعلق سے کہونگا۔ اریگیشن کے تعلق سے ہمارے پاس فنڈس کی کمی نہیں ہے۔ ہمارے پاس مانجرا بیسن ہے۔ مانیر پر ہمارے اسکیمس ہیں۔ گوداوری بیسن ہے۔ لیکن اسکو روکا جاتا ہے۔ ہرڈلس کریئیٹ کرکے ہماری اسکیمس کو واپس کیا جاتا ہے۔ بر وقت منظوری نہیں آتی۔

اسکے علاوہ کوآپریٹیو سکٹر میں ظہیر آباد میں شوگر فیاکٹری منظور ہوئی لیکن لائسنس ملنے کے بعد گورنمنٹ اسکو اڈیکویٹ فنڈس نہیں دے رہی ہے۔ اسکو امونٹس نہیں دے رہے ہیں اور اب اسکو لکویڈیٹ کرنا چاہتے ہیں۔ اگر ظہیرآباد کی فیکٹری لکویڈیٹ ہوجائے تو کیا تلنگانہ ریجن کو نقصان نہیں ہوگا۔ کیوں ہماری گورنمنٹ اسکو ٹھنڈے دل سے نہیں سونچتی۔ ناانصافی کے نتیجہ میں لوگوں کے دلوں میں آگ بھڑکے گی۔ اسطرح سے انٹگریشن کی بات ہوئی لیکن ہمارے ملازمین کے ساتھ ناانصافی ہوئی۔ ہمارے پاس جو منصف مجسٹریٹ ہیں وہ ۹۹ پرسنٹ آندھرا ریجن کے ہیں۔ سارا رکروٹمنٹ آندھرا سے ہوا ہے۔ ایسا نہیں ہونا چاہئے۔ یہ ناانصافیاں لوگوں کے دلوں میں گھر کرگئی ہیں اور انہی شکوک و شبہات کو ہم دور نہیں کررہے ہیں۔ ہم برہانندا ریڈی صاحب پر اعتماد رکھتے ہیں کہ وہ پوری ایمانداری کے ساتھ (اگریمنٹ کو امپلیمنٹ کرینگے۔ پوری کیبینٹ چاہتی ہے کہ اسکو امپلیمنٹ کرے۔ مگر میں آپ سے پوچھتا ہوں کہ جو گورنمنٹ سرونٹس ہیں کیا وہ اسکو امپلمنٹ کرینگے۔ کیا آنکے ریجنل آفیسرس سے لیکر ڈائرکٹرس۔ سکریٹریز اور چیف سکریٹری اسکو امپلمنٹ کرائینگے۔ یہ سارے تو امپلیمنٹیشن کے خلاف ہیں کیونکہ مسئلہ کا تعلق ڈائرکٹ ان سے ہے۔ یہ ان کی روزی سے متعلق ہے۔ مدراس سے جو ڈاکٹس لیکرآئے ہیں وہ تلنگانہ کے لوگوں کے ساتھ امپلیمنٹ کرنا چاہتے ہیں۔ مدراس میں جسطرح انکے ساتھ ناانصافی ہوئی وہ ایسی ناانصافی کو تلنگانہ کے لوگوں کے ساتھ استعمال کرنا چاہتے ہیں۔ یہ سارے گورنمنٹ آفیسرس ہی آج ہماری ساری بیچینی کی جڑ ہیں۔ آج ہمارے فنڈس خرچ نہیں ہوئے تو انکی وجہ سے نہیں ہوئے۔ آج ہمارے لوگوں میں بیچینی ہے۔ تو ان کی وجہ سے ہے۔ پی۔ جی۔ اوز۔ ناراض ہیں تو ان کی وجہ سے ٹیچرس ناراض ہیں تو ان کی وجہ سے ہیں۔ اسلئے میں رکویسٹ کرونگا کہ گورنمنٹ آفیسرس اگریمنٹ کو پوری ایمانداری کے ساتھ امپلیمنٹ کریں۔ میں آپ کو ایک مثال دونگا

ایجیٹیشن شروع ہوکر دو مہینے ہو ئے ۔ ہمارے کلکٹر جو بہت پانکی (panicky) ہیں انکے دماغ میں ایک پانکر کرئیٹ ہوا اسکی وجہ سے وہ ڈسٹرکٹ میں کنٹرول نہیں کرسکے ۔ حنانچہ وہ راجورہ میں فائرنگ کروائے ۔ گجویل میں فائرنگ کروائے جہاں ویسے حالات نہیں تھے ۔ اگر وہ ٹیکٹفلی ڈیل (tactfully deal) کرتے تو وہاں کوئی مسئلہ نہیں تھا ۔ ہمارے پاس مسئلہ صرف سیف گارڈز کا ہے ۔ مگر کلکٹرس یا ڈسٹرکٹ آفیسرس جو کسی اور ریجن کے ہیں وہ ہمکو انڈرسٹانڈ نہیں کررہے ہیں اس لئے ہمارے پاس ایسے ڈفیکلٹیز آرہے ہیں ۔

اسکے علاوہ میں میری کانسٹیٹیونسی کا ذکر کرونگا ۔ میری کانسٹیٹیونسی کنڑا اور مہاراشٹرا کے باڈر پر ہے ۔ اسکے دو حصے کردئے گئے ہیں ۔ کرناٹک اور اور مہاراشٹرا کے علاقے دونا جارگنا ترق کئے ہیں ۔ بیدر کا جو علاقہ تھا فیمن کے تحت اسکو فنڈس دئے گئے مگر نارائن کھیڑ کا فورتھ فائیو ایر پلان میں نام بھی نہیں ہے ۔ ہمارے پاس ۲۰ انچ سے کم ابوریج بارنس ہے ۔ اسطرح موسٹ بیاکورڈ ریجن ہونے کے باوجود فورتھ فائیوایر پلان میں فیمن ارادکیشن کے تحت بھی اسکا نام نہیں ہے ۔ موسٹ بیاکورڈ ہونے کے باوجود جب ایسی ناانصافی ہوتو ہمارے سکوک و شبہات کیسے دور ہونگے ۔ اسلئے میری ریکویسٹ ہے کہ ناانصافیوں کو دور کریں تو پھر طریقہ سے اج کے حالات کا مقابلہ کرنے کے محل میں ہونگے ۔ سپریٹسٹ ٹینڈنسی کو ہر لحاظ سے ڈسٹرم کرتا ہوں ۔

శ్రీ ఎస్. ఆర్. ఎ. ఎస్. అప్పలనాయుడు (కృంగవరపుకోట) : —అధ్యక్ష, మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ ఒట్ ఆన్ ఆక్కౌంటు బడ్జట్టును బలపరుస్తూ నేను కొన్ని విషయాలు మనవి చేయదలచుకొన్నాను. ఈ మధ్య ఆందోళన, అల్లరులు జరిగాయి. దీనికి కారణం ప్రజలలో వుండే అసమానం. తెలంగాణా రీజియను వెనుకబడి వుంది. యీ రీజియను బాగుపడాలని, ఇక్కడవుండే ప్రజలు ముందుకు రావాలని అందరం మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్న విషయమే. అయితే, కొద్దిమంది వ్యక్తులు వారి స్వార్థం కోసం ప్రత్యేక తెలంగాణా కావాలని ఒక నినాదాన్ని లేవదీసి గోరంతలు కొండంతలుగా చేయడం జరిగింది. దురదృష్టవశాత్తు ఏది ఏమైనప్పటికి బ్రహ్మానందరెడ్డిగారు బ్రహ్మాండమైనఓర్పుతో యీ సమస్యను చల్లపరచడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారనేది అందరికీ తెలిసిన విషయమే. అలజడి వచ్చినప్పుడు కొద్దిమందికి కష్టము, నష్టము సంప్రాప్తించి వుండవచ్చు. ఇదంతా చూస్తుంటే నా చిన్నతనంలో 1945 ఆ ప్రాంతంలో మహాత్మాగాంధిగారు చెప్పిన మాటలు గుర్తుకు వస్తున్నాయి. స్వతంత్రం తప్పనిసరిగా వస్తుంది, కనుచూపుమేరలో వుంది, స్వాతంత్రము రావడాన్ని ఎవ్వరూ ఆపలేరు కాని స్వాతంత్రం వచ్చినతరువాత మన దేశాన్ని మనం సంరక్షించుకోవడం కోసం మనమంతా తయారుగా వుండాలని చెబుతూ వుండేవారు. నాకు ఆ చిన్నతనంలో కలిగిన అనుమానమేమంటే — స్వతంత్రం వస్తుంది, వచ్చినతరువాత మనకు యింక కష్టం ఏమీ వుంటుంది, గాంధిగారు యిట్లా చెబుతారు ఏమిటి అనుకునేవాడను. నిజంగా యీ కోణాల్లో మనదేశంలో

జరుగుతున్న విషయాలు చూస్తుంటే ఆనాడు గాంధిగారు చెప్పినట్లుగా స్వతంత్రం వచ్చిన తరువాత మన దేశాన్ని మనం పరిపాలించుకోవడంలో వుండే కష్టం ఏమిటో తెలుస్తోంది. ఇప్పుడు గవర్నమెంటు తెలంగాణా వారికి యిచ్చిన హామీలు మనస్ఫూర్తిగా, చిత్తశుద్ధిలో అమలుపరచి వారికి వుండే అనుమానాలను తొలగించడానికి కృషి చేస్తున్నారు. ఇందుకు ప్రత్యేకించి వారిని అభినందిస్తున్నాను. తెలంగాణాలోని వెనుకబడిన ప్రాంతమే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడ్డ ప్రాంతాలన్నిటిని కూడా ఒక లక్ష్యంతో, ఒక గమ్యంతో ప్రత్యేకమైన నిధులను సమకూర్చి మన ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు, అభివృద్ధికి తీసుకుపోతారని ఆశిస్తున్నాను. ఈ విధమైన లక్ష్యంతో పురోగమించిననాడే వెనుకబడిన ప్రాంతాలలోవుండే అనుమానాలు పోయి అందరూ కూడ అభివృద్ధి చెంది సర్వజనం కూడా సుఖసంతోషాలతో వుంటారు. ఆ విధంగా అందరు నాయకులూ కలిసి మన ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం వుండే సంక్షోభాన్ని చల్లార్చడానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తూ యీ అవకాశమిచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలియపరుస్తూ విరమిస్తున్నాను.

శ్రీ కె. ఎస్. నారాయణ (సికింద్రాబాద్) :—అధ్యక్ష, రాష్ట్రంలో ముఖ్యంగా తెలంగాణాలో ఒక ప్రత్యేకమైన పరిస్థితి ఏర్పడిందన్న విషయం మనకందరకుతెలుసు. ఆ పరిస్థితివల్లనే మిలటరీకూడా పిలుచుకొని శాంతిభద్రతలను కాపాడుకోవలసిన పరిస్థితి మనరాష్ట్రంలో ఏర్పడింది. 1956వ సంవత్సరంలోకూడా విశాలాంధ్ర ఏర్పడడానికి ముందు ఇటువంటి అనుమానాలు, అపోహలు ప్రజలలో కలిగాయి. అరోజు ఫజల్‌అలీ కమీషన్ రిపోర్టు ప్రకారం కనీసం ఐదు సంవత్సరాలైనా వేరే రాష్ట్రంగా ఉంటే బాగుంటుందని అనుకున్నారు. మా అనుమానాలకు ఆస్కారం లేకుండా రక్షణలు ఇస్తామని అరోజున చెప్పి సర్వీసెస్‌కుకూడా అన్యాయం లేకుండా చేస్తాం అనడంవల్ల అరోజు విశాలాంధ్ర ఏర్పడింది. నేనుకూడా విశాలాంధ్ర కొరకు పాటుపడిన వ్యక్తినే. కాని ఈ రోజున ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేని స్థితిలో ఉన్నాము. సర్‌ప్లసెస్ విషయంలో కాని సర్వీసెస్ విషయంలో కాని ఇంటిగ్రేషన్ విషయంలోకాని ఇంత అన్యాయం జరిగితే ఏమీచెప్పలేని స్థితిలో ఉన్నాము. ప్రజాప్రతినిధులము ప్రజాభిప్రాయానికి దూరమైన పరిస్థితిలో ఉన్నాము. ప్రజలవద్దకు వెళ్ళి ప్రజలకు సచ్చచెప్పే స్థితిలో లేమని మనవిచేస్తున్నాను పెద్ద రాష్ట్రం ఏర్పడితే డెవలప్‌మెంటు తొందరగా వస్తుందనే భావం ఉంటూవచ్చింది. దీనికి వ్యతిరేకంగా ఆందోళన బయలుదేరింది. ఇది బైలుదేరింది కాబట్టి 19వ తేదీ అవార్డు వచ్చింది. దీనివల్లనే కుమార్ లలిత్‌గారిని రెక్కలు తేల్చాలని చెప్పాడు. ఇంటిగ్రేషను విషయమై చర్యలు తీసుకున్నాడు. దీనికంతకు ఆందోళనే కారణం అనే భావం ప్రజలలో ఉంది. ఇదికాదని చెప్పలేని పరిస్థితిలో ఉన్నాము. ప్రజలలో చాలా అసంతృప్తి ఉంది. దీనికి ఎకనమిక్ డిప్రెషన్ కారణమని చెప్పవలసి వుంది. ఉద్యోగాల్లు దొరకవనే భావం ప్రజలలో ఉండడంవల్ల చదివి ఏమిచేయాలని విద్యార్థులు అడుగుతున్నారు. ఉద్రిక్తమైన వాతావరణం ఏర్పడిందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు పొలిటికల్ ప్రాబ్లమ్సుకు లీగల్ సొల్యూషన్ వెదకుతున్నట్లు కనబడుతుంది. సర్‌ప్లసెస్ వ్యవహారం లలిత్‌గారికి అప్పగించడం, సర్వీసెస్ వ్యవహారం కోర్టులో ఉండడం—

వీటన్నింటివల్ల అనుమానాలకు దారితీస్తున్నదని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం మంచి ఇంటెన్షన్స్‌తోనే చేసి ఉండవచ్చును. దీనివల్ల ఆలస్యం అవుతోంది. లలిత్‌గారి లెక్కలుకూడా సరిగా లేవనే భావం తెలంగాణావారిలో వుంది. ఆ విషయం రీజినల్ కమిటీ చూస్తుంది. రీజినల్ కమిటీలో వి. బి. రాజుగారు చెబుతూ ఒక సంవత్సరం ఆంధ్రలో 100 గ్రామాలు ఎలక్ట్రిఫై ఐతే తెలంగాణాలో ఒక్క గ్రామం ఐనదని చెప్పారు. అటువంటిమాటలు చెబుతూంటే ఎవరికి ఉద్రేకంరాదు. ఎవరి మనస్సులో బాధ ఉండదని మనవిచేస్తున్నాను. మీవద్ద మహారాష్ట్రీలు, కన్నడిగులు, ఇరానీవారు ఇంకా ఎందరో ఉండవచ్చునా, ఆంధ్రులైనవారు మాత్రం ఉండకూడదాఅని మిత్రులు అడుగుతున్నారు. నేను వారితో ఒకమాట మనవిచేస్తున్నాను. తెలంగాణా ప్రజలు సహనంతో కూడుకున్నారు. ఓర్పు వారిలో ఉందని చేస్తున్నారు. ఇక్కడ ఉన్నవారిలో వివిధ మతాలకు చెందినవారు వివిధ రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారు. ఇది మినియేచర్ ఇండియాగా ఉంటున్నది. ఇదంతా వారి టాలరెన్సుకు ట్రిబ్యూట్ అని మనవి చేస్తున్నాను. అటువంటివారు ఎందుకు వెళ్ళిపోవాలంటున్నారని సింపతిటిక్ అండర్‌స్టాండింగ్ చేసుకునేబదులు, లార్డ్ హారెడ్‌నెస్ కనబరచేబదులు, ఇది ఎందుకు వచ్చింది. మమ్మల్ని వెళ్ళిపోవాలంటున్నారని కోపం, ఆవేశం చూపితే ప్రయోజనం లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు :—దీనికి కారకులు ఎవరు ?

శ్రీ కె. ఎస్. నారాయణ :—కారణాలు ఏమిటో తెలుసుకుంటే తెలంగాణా సమస్య అర్థం అవుతుంది.

శ్రీ సి. వి. కె. రావు :—గో బాక్ బిజినెస్ అనకండి.

శ్రీ కె. ఎస్. నారాయణ :—నేను విశాలాంధ్ర ఉండాలని సమగ్రమైన రాష్ట్రం ఉండాలని అనుకునే వాణ్ని. ఇక్కడ ప్రజలు తెలంగాణా కావాలంటే అది మంచిది కాదని తెలుగు మాట్లాడే వారందరూ ఒకే రాష్ట్రం కావాలనే వాణ్ని. నా విశ్వాసం కూడా సడలిపోతోందని మనవి చేస్తున్నాను. ఏమి చెప్పినా ప్రజలకుకూడా విశ్వాసం తగ్గిపోయిందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం చెప్పే మాటలపై విశ్వాసం లేకపోవడంవల్లనే ఆల్లరులు జరుగుతున్నాయి. తొందరగా పనులు చేసి చూపించాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—విశ్వాసం తగ్గిపోయినప్పుడు ప్రభుత్వాన్ని పంపివేసి పోతుండికదా. ఎందుకు పంపవు?

శ్రీ కె. ఎస్. నారాయణ :—సర్వీసెస్ విషయంలో చాలా అన్యాయం జరిగిందని ప్రతకందరకు తెలుసును. చీఫ్ సెక్రటరీగారి నుంచి క్రింది లెవెలువరకు ఏమీ జరగడంలేదని మనం వింటున్నాము. చీఫ్ సెక్రటరీగారు పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని సర్వత్రా వింటున్నాము. ఈ చీఫ్ సెక్రటరీవల్ల తెలంగాణా వారికి అన్యాయం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇటువంటి వారిని తొలగించినట్లైతే చాలా బాగుంటుంది. తెలంగాణా వారిని పెట్టాలని చేసి అడగడం లేదు. ఇతరులెవరో ఉండాలని, పెట్టాలని చేసి అడుగుతున్నాను. మీ కారణం అర్థంచేసుకోలేకున్నాను. ఏమో

ఈ మార్గాలు చెబుతున్నాము. ఏ చర్యలు తీసుకుంటున్నామని చెప్పవలసి ఉంది. 7 కోట్లు ఖర్చు చేస్తున్నామని అంటున్నారు. కనీసం 10 కోట్లు అయినా ఖర్చు చేయాలని చెబుతున్నాను. డబ్బు ఎక్కడనుంచి వస్తుంది అంటున్నారు. ప్రతి సంవత్సరం కేటాయించినా ఖర్చు కావడం లేదు. ప్రొహిబిషనును స్క్రాప్ చేస్తే డబ్బు వస్తుంది. 20 కోట్లపరకు వస్తుంటే 10 కోట్లు తెలంగాణాకు ఖర్చుచేస్తే ఐదుకోట్లు రాయలసీమకు మరొక ఐదు కోట్లు ఆంధ్రలోని మెట్ట ప్రాంతాలకు ఖర్చు చేస్తే సరిపోతుంది. రేపు రాయలసీమలోని బాక్‌వర్డ్ ఏరియాలలో ఇటువంటి పరిస్థితులనే ఎదుర్కొనవలసి ఉంటుంది. సేద్యాగార్డు విషయం చిత్తశుద్ధితో అమలు చేయవలసిందిగా మనవి చేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ సి. వి. కె. రావు : —మా కాకినాడకు కోటి రూపాయలు ఖర్చు చేయాలి.

श्री बदरी विशाल पित्ती (महाराजगज) — अध्यक्ष महोदय, हमारे जैसे लोग जब मुख्य मन्त्री से इस्तेफा की माग किये थे तो मुझे यह विश्वास था कि वह इस चीज को स्वीकार नही करेगे। अभी श्री के एस नारायण का उपन्यास मै ने सुना। जहां तक विश्लेषण का सवाल है उस हद तक वह हमारे साथ है लेकिस जब परिणाम निकलने का सवाल आता है तो वह अपना गुस्सा चीफ सेकरेटरी पर निकालते है। असल दोषी तो मुख्य मन्त्री है सरकार है इस मे दो राये नही हो सकती। उस दिन जब मुख्य मन्त्री ने अपने भाषण मे यह कहा कि लच्चना साहब ओर बदरी विशाल पित्ती बार बार मेरे त्याग पत्र की माग करते हैं लेकिन मै नही हगा मै अपनी जिम्मेदारी का निर्वाह करना जानता हू तो मै उसी समय उन को जकाब देना चाहताथा कि यह बहुत बेशरमी की बात है।

श्री कोडा बापूजी लक्षमण : —यह पारलियामेटरी है।

श्री बदरी विशाल पित्ती :—पारलियामेटरी है अनपारलियमेंटरी है तो निकाल दीजिए।

मिस्टर डिप्टी स्पीकर :—पारलियमेटरी या अनपारलियमेंटरी के झगडे मे न पडते हुये इस को आप एवाइड ही करे तो अच्छा है।

श्री बदरी विशाल पित्ती :—ऐब्यूजिव लैंग्वेज है क्या यह देखिए। इस तरहा की बात आप मत चलाइये। ऐब्यूजिव लैंग्वेज मैं ने इस्तेमाल नहीं की है मै ने कोई गाली नही दी है। जो चीज संसदीय है मै ने वही कहा है।

मिस्टर डिप्टी स्पीकर :—मैं एक्सामीन करूंगा।

श्री बदरी विशाल पित्ती :—अनपारलियामेंटरी उन की राय में हो सकता है। मैं ने मुख्य मंत्री को बेशरम नहीं कहा है। अगर मैं यह कहूं कि मुख्य मंत्री बेशरम है तो यह अनपारलियामेंटरी बात होती है। मैं ने यह कहा है कि बेशरमी की बात उन्होंने कही है। वहां

तक मेरी इत्तेला है यह अनपारलियामेंटरी नही है। अगर आप इस को अनपारलियामेंटरी समझते है तो निकाल दीजिए।

मिस्टर डिप्टी स्पीकर :—इस को एवाइड करना ही अच्छा है।

श्री बदरी विशाल पित्ती :—वह अपनी अपनी राय है। क्योंकि जब आप इतने लोगों को मार रहे है और इतना अन्याय कर रहे है तो भावावेग पैदा होना आवश्यक है। मैं नहीं चाहता कि अपनी बात को स्पष्ट रूप से न कहूं। मै न जब भी कहा है स्पष्ट रूप से कहा है और कहना चाहता हूं। मै यह समझता था कि वह आध्र प्रदेश की एकता को अपन से बडा नही समझेंगे। वे अपने पद से हटकर भी अपनी जिम्मेदारी का निर्वाह कर.सकते हैं पद से चिपके रहना ही जरूरी नही है आंध्र प्रदेश और विशेष रूप से तेलंगाना में जो आंन्दोलना चरचल रहा है उस परिस्थिति को दृष्टि में रखते हुअें जब तक कोअी बडा कदम नही उठा जाएगा मुझे डर है कि परिस्थिति बहुत भयंकर रूप धारण कर लेगी। मैं यह कहना चाहता हू कि आध्र प्रदेश और विशेष रूप से तेलंगाना में जो परिस्थिति है उस के लिए सरकार जिम्मेदार है वह पक्षपात के कारण अपने निकम्मेपन के कारण अपने काले करतूतों के कारण परिस्थिति को यहां तक लाअी है। ३४ करोड रुपये की बात कही जाती है। यह कब की बात, है। १९६९ में यह आकडे हमारे सामने आरहे हैं। लेकिन आज रुतये का दाम क्या है। तेलंगाना का जो रूपया था अगर वह उसी समय उपयोग किया जाता तो उस काम की आज क्या कीमत होती। १९५५-५६ के मुकाबले में आज उस समय के १२,१३ पैसे आज के रुपये के बराबर है। इस हिसाब से मेरा अनुमान है कक वह रकम य भी ३०० करोड रुपये होना चाहिए। इसी तरह नौकरियों का भी सवाल है। इस में दृष्टि का प्रदन उठता है। मैं एक ही बीरेदात आप के वारेदात आपके सामने लाना चाहता हूं जो करीम नगर की है। मुझे बहुत है कि सरकार और सरकार को चलाने वाले लोग कितने कल्पनाहीन हैं। वह समझते हैं कि बा. डी. ओ. या आर. डी ओ. के जरये या पोलिस के जरये अमन कायम कर सकते, और राजनीतिक उद्देश्य हासिल कर सकेंग। करीम नगर से एक बी.डी.ओ. को हुसनाबाद भेजा जाता है कि वहां एक तीरमानम् पास करआओ कि पृथक तेलंगाना नहीं होना। सवाल यह उठता है कि क्या नेतृत्व बी. डी. ओज. करेंगे क्या वह जनता के सामने यह चीज रखेंगे कि यह चीज उचित है यह अनुचित है। अगर आप यह समझते हैं कि बी. डी. ओज या आर. डी. ओज के जरये यह चीज हासिल कर लेंगे तो यह असंभव है। मैं स्पष्ट रूप से यह कहना चाहता हूं कि जनता का जो दर्द है जो कष्ट है उसको आप समझनें की कोशिश कीजिए। अगर आप अैसा नहीं करेंगे तो पृथक् तेलगाना को कोअी रोक नहीं सकेगा पांच, दस, पचास लोग मरेंगे कोअी बात नहीं लेकिन जिस ढंग से सरकार चलरही है उस से अैसा मालुम होता है कि पृथक् तेलंगाना वाली बात को रोकना संभव न होगा।

जहां तक सुझाव देने का सवाल है मैं यह कहूंगा कि रीजनल कमेटी को ज्यादा अधिकार देना चाहिए। रीजनल कमेटी बन्द कमरे में बैठकर विचार करती है। जनता के मन में यह विचार है कि सरकार रीजनल कमेटी को नजर अन्दाज कर रही है। यह सही है या गलत

यह और बात है। अगर इसकी तफसील में जाये तो बहुतसी बातें पक्ष और विपक्ष में कही जा सकती हैं। मेरा सुझाव यह है कि जिस तरह एसेम्ब्ली खुली हुई है उसी तरह रीजनल कमेटी को भी खुला रखना चाहिए। ताकि जनता को मालूम होसके कि तेलगाना के नाम से जो कमेटी है वह तेलगाना के हित के लिए, उन की रक्षा के लिए क्या विचार करती है क्या काम करती है। अगर आप इसे कमेटी को केवल बात चीत करने का क्लब बनाकर छोड देंगे और इस कमेटी को कोअी अधिकार नही देंगे तो कोअी नतीजा निकलने वाला नही है। मै बहुत जिम्मेदारी के साथ ठोस सुझाव रखना चाहता हू। आप इस पर गभीरतापूर्वक विचार करे। तेलंगाना के जो एम. एल. एज है या उनकी जो रीजनल कमेटी है उस के कार्य क्षेत्र को व्यापक बनाकर विस्तार देकर आप उनको अधिक अधिकार दे तो कुछ हद तक यह चीज दूर हो सकती है। रोग का इलाज करने से पहवेले रोग क्या है इसको आप अच्छी तरह से देख लीजिए स्टेट्स रीआरगनाइजेशन की रिपोर्ट में "दी केस फार तेलंगाना" के बारे मे जो कहा गया है उसका कुछ अंश आप के सामने रखना चाहता हू।

"One of the principal causes of opposition to Visala Andhra also seems to be the apprehension felt by the educationally backward people of Telangana that they may be swamped and exploited by more advanced people of coastal areas. The result is a lower qualification than in Andhra is accepted in public services. Telangana, it has further been urged, got a settled and viable unit considered by itself. The revenue receipts of this area on current account have been estimated at about Rs. 17·0 crores."

इसके बाद यह है कि "The financial position of Telangana need not cause anxiety."

स्टेट्स रीआरगनाइजेशन कमीशन की रिपोर्ट में यह भी कहा गया है कि "States Reogranization Commission Report: A further point to be borne in mind is that the State of Andhra was brought into existence only recently and has still not got out of the throes of transition." इस तरह एस. आर. सी. ने पृथक् तेलंगाना के केस को बनाकर रखा है। अगर आप यह कहें कि हम सेफ गार्डस् देते हैं नौकरियों में यह चीज अमल में लाने वाले है पैसे के बारे में यह कमेटी बनाकर उसका इस तरह से अमल में लाने वाले हैं तो इस जबानी जमा खर्च से कुछ बात होने वाली नहीं है। तेलंगाना के लिए तर्क से जवाब देना होगा। तर्क का एक जवाब यह है कि हम को बुनियादी तौर पर पूरे हिन्दुस्तान को दृष्टि में रखकर सोचना होगा।

अब सवाल यह उठता है कि अगर आप आज पृथक् तेलंगाना बना देते हैं तो कल आप को हिन्दुस्तान के और भी टुकडे करने पर राजी होना चाहिए। गुजरात में सौराष्ट्र की मांग हो रही है, बेहार में झारखंड की मांग चल रही है। मध्य प्रदेश में छत्तीसगढ, और महाराष्ट्र में विदर्भ की मांगें हैं। राजस्थान के कुछ हिस्से अलग होना चाहते हैं। उत्तर प्रदेश के कुछ इलाके अलग होने की सोच रहे हैं। आज जो पृथक् तेलंगाना की मांग करने वाले हैं उनको तर्क देकर आप को यह बतलाना होगा कि पूरे हिन्दुस्तान को दृष्टि में रखकर सोचें। अगर हम तेलंगाना को अलग कर देते हैं तो क्या हम भारत के और ८-१० राज्य निर्माण करने

के लिए तैयार हैं। इस लिए मैं आप के द्वारा सरकार और सरकार के विधाताओं से यह कहना चाहता हूं कि आप लाठी गोली पोलिस और फोज के द्वारा यह आन्दोलन को दबान नही सकते। मैं नही चाहता कि आन्दोलन दबे। क्योंकि यह विद्यार्थियों और नौजवानों में जो असंतोष है वह प्रकट हुआ है। अगर इसको सही दशा देकर नही मोडेंगे तो मुझे डर है कि पृथक् तेलंगाना बनकर रहेगा और इसकी जिम्मेदारी सरकारी पार्टी पर होगी।

శ్రీ ఎం. వెంకటనారాయణ :—అధ్యక్ష, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన 6 మాసాలకు సంబంధించిన బడ్జెటును బలపరుస్తున్నాను. గాంధీ శతజయంతి ఉత్సవాలు చేస్తున్న ఈ సంవత్సరంలో హరిజన, గిరిజనుల సంక్షేమానికి ఒక కోటి రూపాయలు కేటాయించారు. Old age pensions కి 10 లక్షలు. 24 లక్షలు వరంగల్లు, కాకినాడ, తిరుపతి వగైరా ఆసుపత్రులకు అన్నారు. ఏలూరు జనరల్ ఆసుపత్రికూడ దీనిలో ఉందని భావిస్తున్నాను. జనవరినుంచి మందులు, ఇంజక్షనులు లేవు అని చెపుతూ వుంటారు. దీనిలో కేటాయించిన మొత్తము ఎంతమాత్రము సరిపోదని అనుకొంటున్నాను. 2,300 beds వున్న ఏలూరు జిల్లా ఆసుపత్రిలో కొన్ని మాసాలుగా M. D. డాక్టరు లేకపోవడము, కొంత కాలము E.N. & T. Specialists, dentists లేరని ప్రభుత్వము దృష్టికి తీసుకొని రావడము. తరువాత E. & T specialist ని ఏర్పాటు చేశారు. జిల్లా ఆసుపత్రి అయినప్పటికీ M. D. డాక్టరు లేరు అందుచేత వెంటనే M. D. డాక్టరును post చేయాలని కోరుచున్నాను. మునిసిపాలిటీలలో సైకిళ్ళ పన్ను, స్వయముగా రిక్షాలు త్రొక్కుకొనే వారికి పన్ను తొలగించడమువల్ల compensation క్రింద మునిసిపాలిటీలకు 30 లక్షలు యిస్తామని చెప్పారు ఆ మొత్తము చాలదు. పెద్ద పెద్ద పట్టణాలలో కొన్ని వందల సైకిల్సు, రిక్షాలు వుంటాయి. అందువల్ల ఆ మొత్తాన్ని పెంచవలసి వుంటుంది. రాష్ట్రములో వున్న పోలీసు బలగాన్ని బలపరచడానికి 15 లక్షలు మొత్తాన్ని ఏర్పాటు చేశారు, వర్గవిచక్షణ లేకుండా అన్ని పార్టీలవారు ఖచ్చితమైన ఏర్పాటు చేయాలని కోరినారు. గత 2 మాసాలుగా law and order ని maintain చేయడములో ప్రత్యేక శ్రద్ధా భక్తులు చూపిన పోలీసువారికి కానిస్టేబుల్‌నుంచి ఉన్నతోద్యోగివరకు ధన్యవాదాలు చెప్పవలసి ఉన్నది. వారికి ప్రత్యేకించి కృతజ్ఞులమై వుండాలి. రాష్ట్రములో వున్న పోలీసు బలగాన్ని బలపరచడానికి ఈ మొత్తము చాలదు. ఆంధ్ర, తెలంగాణా అని కొంత కాలముగా ఆందోళన జరుగుతున్నది. ఆ సందర్భములో పెద్దమనుష్యుల ఒడంబడిక జరిగింది. ప్రత్యేకముగా నియమించబడిన Accountant General తెలంగాణా సర్ప్లసు 34 కోట్ల 10 లక్షలు వున్నవని యిచ్చిన రిపోర్టును ఇక్కడ నిన్న యిచ్చారు. అన్నదమ్ముల మధ్య అప్పుడప్పుడు కలహాలు రావడము సహజము. అట్లాగే ఆంధ్ర, తెలంగాణా మధ్య వచ్చినది. ఈ వచ్చిన తగాదాకు జనవరి 19 న పెద్ద మనుష్యుల ఒడంబడికను చేసుకొన్నాము. ఏ ప్రభుత్వానికి, ఏ పార్టీకి సంబంధము లేని వ్యక్తిని ఇండియా గవర్నమెంటు పంపినది. మిగులు విధులు 84 కోట్ల చిల్లర అని తేల్చారు. 84 కోట్లకంటె ఒక కోటి రూపాయలు ఎక్కువ అయినా, తక్కువ అయినా ఆంధ్ర ప్రాంతమువారుగాని, రాయలసీమ ప్రాంతమువారుగానీఏమీ బాధపడరు. అవాంఛనీయమైన వినాదాలు, ప్రత్యేక తెలంగాణా అని చెప్పే వినాదాలతో కలుషిత

వాతావరణము ఏర్పడుతున్నది. రెండు ప్రాంతాలలోని అన్ని పార్టీలవారు ప్రజల మధ్యకు వెళ్ళాలి. కానప నభ సమావేశానికిముందు శాంతి యాత్రలు చేశారు. రెండు కమ్యూనిస్టు పార్టీలవారు వ్యక్తిగతముగా గాని, పార్టీస్థాయిలో గాని విశాలాంధ్రను బలపరుస్తూ law and order ని maintain చేయడములో చక్కని సలహాలు యిస్తున్నందుకు నా హృదయపూర్వక అభినందనలు చెబుతున్నాను. బలము కల్గిన వారికి, బాగా బలిసేవారికే ఈ రాజ్యములో స్థానము ఉన్నదనే అపోహ కలుగకుండా శాంతి భద్రతలు పరిరక్షించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇక్కడ వెనుకబడ్డ ప్రాంతాలు ఎట్లా అయితే వున్నాయో అలాగే మా జిల్లాలో పోలవరం, చింతలపూడి తాలూకాలున్నవి. అక్కడ electricity సౌకర్యము లేదు. కృష్ణా, గోదావరి జిల్లాలు ధనధాన్యాలతో తులతూగుతున్నవి అనే అపోహను తొలగించుకొని సానుభూతిగా ఆలోచించినప్పుడు తెలంగాణా మిత్రులకు నా హృదయపూర్వక అభినందనలు చెప్పగలుగుతాను. కుమార్ లలిత్‌గారు చెప్పిన సుమారు 34 కోట్ల చిల్లర మిగులు నిధులకు కట్టుబడి, శాంతి భద్రతలు పరిరక్షించి విశాలాంధ్రను పరిపుష్టముగా చేస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ వై. చెన్నయ్య (రేపల్లె) :—అధ్యక్ష, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును బలపరుస్తున్నాను. బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రి పదవిని చాల సమర్థవంతముగా నిర్వహిస్తున్నారు అని చెబుతున్నారు. పేద ప్రజానీకానికి వారి నాయకత్వము అందుబాటులో వున్నది. బ్రహ్మానందరెడ్డిగారు రాజీనామా యివ్వాలని కొందరు అంటున్నారు. వారు రాజీనామా ఇస్తే ఎట్లా ? అలా చెప్పడం మంచిదికాదు. వారి నాయకత్వమువల్లనే 1967 జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీకి పెద్దమెజారిటీ వచ్చినది. వీరికి కేంద్రములోకూడ చాల గౌరవము వున్నది. వీరు వుండడమే మంచిదని నా అభిప్రాయము ఓటర్సురాజులు. వారు మెంబర్సును గెలిపించిన తరువాత సలహాలు యిచ్చేటప్పుడు జాగ్రత్తగా యివ్వాలి. వారి యిష్టమువచ్చినట్లు కాకుండా 10 మందికి ఉపయోగించే భావాలు చెబితే ఏ ప్రభుత్వమైనా బాగా వుంటుంది. ప్రతి ఓటరుకు నైతిక బలము రావాలి. అలా వచ్చినప్పుడే ప్రభుత్వము బాగా వుంటుంది. నా నియోజకవర్గమైన రేపల్లె వెనుకబడ్డ ప్రాంతము మాగాణీ ప్రాంతము. ఎండకాస్తే ఎండిపోతుంది. వర్షము కురిస్తే మునిగిపోతుంది. ఆ మురుగు నీటి పారుదలకు ప్రయత్నము చేయాలని కోరుచున్నాను. మత్స్య పరిశ్రమశాఖకూడ అక్కడ హార్బరును ఏర్పాటు చేయాలి. మా తాలూకాలో భట్టిప్రోలు, రేపల్లె అను రెండు drains వున్నవి. భట్టిప్రోలు మురుగుకాలువ ఎక్కువగా మురుగు నీరు పోవడానికి వీలుగా తయారు చేయాలని కోరుచున్నాను. రేపల్లె, తుమ్మలరోడ్డు, రేపల్లె—అడవి రోడ్డు ఈ రెంటిని డిపార్టుమెంటు వారు sanction చేసినందుకు అభినందిస్తూ, తమకు ధన్యవాదాలు చెబుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (ఆమలాపురం) :—అధ్యక్ష, ఈ Vote on account సందర్భంలో ముఖ్యమంత్రిగారు గోదావరి barrage గురించి ఏమీ

ప్రస్తావించనే లేదు ఈ బారేజి విషయం ఏ టంటే రోజురోజుకూ ప్రమాదం ఇస్పుడు ముంచుకువస్తున్నటుపంటి భయము ఒక ఉన్నది. ఒక ప్రక్కన బారేజి పెటర్ మెంటు లెవీ అనేటటువంటిది పనూలు చేయడం జరుగుతోంది. దానికి foundation stone ఎప్పుడువేసేదికూడా ఇంతవరకూ ఏమీ నిర్ణయం కాలేదు. అప్పుడే సంవత్సరంనుంచీకూడా యిదిగో ఈ నె-లో వేస్తాము, ఆ నెలలో వేస్తాము అని చెప్పకుండా వున్నారు. ఇంతకుండా tentative programme fix చేసినట్లు కన్పించదు. కాబట్టి మనకు, ఆంధ్రప్రదేశ్‌కు granary గా వుండి మన రాష్ట్రానికే కాకుండా యితర రాష్ట్రాలకుకూడా supply చేసేటటువంటి అవకాశంలేకుండా వుంటుంది. ఎందుకంటే ప్రస్తుతమున్నటువంటి Old ఆనకట్టను ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే unforseen have ఏదైనా జరిగినట్లయితే తప్పకుండా మనం చాలా దురవస్థ పాలవవలసివస్తుందని మనవిచేస్తూవున్నాను. తప్పకుండా ఈ విషయంలో ఒక tentative date fix చేసి immediate గా barrage foundation Stone పడేలా చూడవలసినదని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తరువాత ప్రభుత్వం ఒక ప్రక్కనుంచి పంటలు పండించండి, ఇంకా ఎక్కువ పండించండి అంటున్నారు. కాని యింకో ప్రక్కనుంచి వారు bore-wells నుంచికాని, filter points నుంచి కాని నీరు తీసుకోడానికి ఈ electricity కావాలని అంటే ఈ electricity కోసం అనేకమైనటువంటి నిబంధనలు పెడుతున్నారు. ప్రతీ చోటా 12½ per cent remuneration కావాలంటున్నారు. 12½ per cent remuneration కావాలంటే అనేకమంది రైతులు యిచ్చుకోలేనటువంటి పరిస్థితిలోనున్నారు. కాని వారిదగ్గర పంటలు పండించినటువంటి నైపుణ్యం వుంది. చిన్న ఖర్చుతోవచ్చేటటువంటి Bore wells కాని ఒక tube wells కాని వున్నవి. అయినప్పటికీ current తో నీరు తీసుకుంటున్నట్లయితే వారింకా ఎక్కువ పండించడానికి అవకాశంవుంటుంది. కాబట్టి ఎక్కడైతే fertile soils వుండి, అచటి రైతులు పేదవాళ్లుగా వుండి current 12½ per cent remuneration యివ్వలేకపోయినప్పుడు వారికిsubsidised ratesతో అయినప్పటికీ కూడా వారికి current supply చేసి తప్పకుండా ఈ 12½ per cent remuneration కాని 15 వందల రూపాయల loan అని 125 రూపాయల out-right contribution ను అని వాళ్ల దగ్గరనుంచి demand చేయకుండా గవర్న్‌మెంటే subsidise చేసి వారికి ప్రత్యేకమైనటువంటి సౌకర్యం కలుగచేసినట్లయితే వాళ్లు ఎక్కువ పంట పండించడానికి అవకాశంవుంటుంది. తరువాత రైతు బాంధవుడు తిమ్మారెడ్డిగారికి ముఖ్యంగా మనవిచేసేదేమిటంటే, అనేకచోట్ల రాష్ట్రంలో ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లాలో spurious material fertilisers అని ఎక్కువగా sale అవుతున్నాయనీ వాటిని వెంటనే ఆరికట్టేలాగ చూడమని, అమ్మోనియం సల్ఫేట్ అని phospate, అమాఫాస్ అని కాని, అటువంటివి ఏదో సుద్దపొడి లేకపోతే common salt యిటువంటివన్నీ famous company యొక్క పట్టి బస్తాలలోనే వేసి అమ్ముతున్నారు. ఇపుడు అమోఫాస్ వుందంటే ఏదో ఒక famous company యొక్క పాత gunny bags ఏ మూడు రూపాయలకో, 4 రూపాయలకో అందులో dust వేసి pack చేసి అమ్మడం అమోనియం సల్ఫేటు ఉందంటే famous Sindhri Company కాని అటువంటి కంపెనీలయొక్క పాత gunny Bagsకు some spurious materialతో

వేసితక్షుపరేటుకు బజార్లలో అమ్మడం జరుగుతోంది. కాబట్టి ఈ విధంగా అమాయకులైన రైతులు వారు నిజంగా సింథ్రీబస్తానే కొన్నాడని అనుకుంటున్నాము. కాని దానిని తీరా పొలంలో వేస్తే ఆనుకున్నటువంటి result కనిపించకపోవడంతోటి ఆమోనియం సల్ఫేటు defect అనుకోవడం జరుగుతూవుంది. ప్రభుత్వం Chemical fertilizersను గురించి propaganda చేయడం, అవి ఈ results ను బట్టి inefficient అని అనుకోవడం కాదుండా, ఈ ఆమాయకులైన రైతులకు ఏవిధమైనటువంటి aid లేకపోవడం వల్ల, వారికి తెలియజెప్పేవారు లేకపోవడంవల్ల వారు మోసపోవడం జరుగుతూవుంది. కాబట్టి ఫూర్పుగోదావరిజిల్లాలో జరుగుతున్న ఈ మోసపు వ్యాపారాన్ని immediateగా అరికట్టి ఈ godowns ఎక్కడైతే వుంటాయో వాటిమీద swoop చేసి ఆ బస్తాలను పట్టుకొని ఆవసరమైతే వాటిలో సరుకును chemical examine చేసి దానిని అమ్మేటటువంటివాళ్ళను produce చేసేటటువంటివాళ్ళను కూడా prosecute చేయాలని నేను కోరుతున్నాను. తరువాత Irrigation మంత్రిగారి దృష్టికి కొన్ని విషయాలు తీసుకురాదలచుకున్నాను. మా కోనసీమలోని గోదావరిడెల్టాలో వుండేటటువంటి కాలువలు చాలావరకు మేటపడిపోయి వున్నాయి. వాటిలో ప్రవహింపవలసిన capacity నీరు పారడంలేదు. చాలచోట్ల మేం త్రవ్వుకుంటామని రైతులు ముందుకు వచ్చినప్పటికీకూడా వారికి contract యివ్వడంలేదు. ఇచ్చినప్పటికీకూడా రేట్లు చాల తక్కువగా వుంటున్నాయి. కాలవలు త్రవ్వించడమేకాకుండా పీరవల్లిపాలెం అనేటటువంటి గ్రామం అమలాపురం తాలూకాలో వున్నటువంటి గోదావరి river side న వున్న గ్రామం, అది గోదావరి erosion వల్ల day by day క్రమంగా erode అయిపోయి మొత్తం గ్రామమే మునిగిపోయే పరిస్థితి వుందని సంవత్సరం క్రితమే మినిష్టరుగారికి పిటీషను పెట్టుకోవడం జరిగింది. కాని యింతవరకూ యేవిధమైనటువంటి action తీసుకున్నట్లుగా కనిపించదు. అందువల్ల ఈ విషయాల గురించి వెంటనే enquiry చేయించవలసిందిగా వారిని కోరుచున్నాను. తరువాత R&B మంత్రిగారిని కోరేది మా కోనసీమ ప్రాంతంలో వుండేటటువంటి roads చాలా bad condition లో వున్నాయి, అంగులోనూ అవి Canal side న వున్నందువల్ల day by day erode అయిపోయి ఒక బస్సుకూడా వెళ్ళలేనటువంటి పరిస్థితులలో వున్నాయి. వాటికి వెంటనే stone రివిట్‌మెంట్ కట్టించి వాటిని రిపేరుచేయించవలసిన ఆవసరం యెంతైనా వుంది. ముఖ్యంగా నేనొకవిషయం రెవిన్యూ మంత్రిగారికి చెప్పదలచుకున్నాను. Special inteligence cell యేదయితే పెట్టివున్నారో అందులోని officers చాలా చక్కగా పనిని నిర్వర్తించడం జరుగుతోంది. కాని వారికి T. A. restrictions అవీ పెట్టారు. వారేదో just 250 rupees per month కంటె ఎక్కువ పెట్రోలు కాల్చకూడదని యేదో పెట్టారు. ఒక లీటరుకు 8 నయాపైసలు పెరిగింది. కాని మీరిచ్చేటటువంటి పెట్రోలు expenses limit మాత్రమేమీ పెరగలేదు. వారికి అసలు unlimited petrol consumption కు పరిమిషన్ నివ్వకపోయినట్లయితే వాళ్లేదయినా raid కు వెళ్ళాలంటే వాళ్ళ కవకాశం ఉండదు. కాబట్టి వాళ్ళకు ప్రత్యేకంగా necessary amemties అన్నీ కల్పించినట్లయితే వారు sufficient justice చేసేదానికి, వాళ్ళయొక్క integrit prove చేసేదానికి వీలుంటుంది. ఈ విషయంలో revenue మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి

necessary amenities create చేయాలని కోరుతూ నాకు శ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి వందనాలర్పిస్తూ శలవుతీసుకుంటున్నాను.

Sri S. Jayapal Reddi :-Sir, I would like to bring one in tance to the notice of the House, that occured in the university campus just now. Some students who are for the unity of the State went to the campus to propogate their cause. The police was not there and it is learnt that the police has not been there on the campus throughout the agitation. The students who went there were assaulted by some hooligans in the campus and the people that have come from outside have been described as hooligans and goondas; they are bona fide students, student leaders and office bearers and when the police have arrived, these students have been described as goondas. The police has been almost invisible in the campus I would like to know whether the autonomous university has been raised to the pedestal a sovereign body I may tell the Government that the police in Delhi entered the embassy areas in maintaining law and order, not minding the sanctity of the area. I would like to know whether the police of our State cannot even enter the campus to protect those boys who would like to propagate the cause of unity and those who would like to go to the classes. A majority of the boys, I reliably learn, are extremely keen on attending the classes, and the Government is not able to provide protection to those students. I would appeal to the Government to give protection to the students.

Mr. Deputy Speaker : Has the Government got anything to say. It seems the police is not there. The hon. Member wants police protection to be given to the students. Has the Government any information ?

Sri V. B. Raju : -No information, Sir.

Mr. Deputy Speaker : You get information and see what best can be done.

Sri V. B. Raju :- Yes.

శ్రీ కె. రామయ్య (బూర్గంపాడు):—అధ్యక్ష, మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును బలపరుస్తు కొన్ని విషయాలు తెలియపరచదలిచాను. మా బూరుగంపాడు తాలూకాలో చెరువులుగాని, రొడ్లుగాని, కుంటలుగాని ఏమాత్రం జరగలేదు. రోడ్లు ఎక్కడివక్కడే వున్నవి. సర్వే చేసినవికూడ ఇంతవరకు మంజూరు కాలేదు. ఏజన్సీలలో కొన్ని పాత చెరువులకు తూములులేవు రయితులు కాలువలు త్రవ్వుకుని నీరు తీసుకుని మడులు పూడ్చుకుంటున్నారు, ప్రతి సంవత్సరము మాకు చిన్న చిన్న ప్రాజెక్టులు కట్టి మాకు సహాయం చేయకపోతే మా రయితులు ముందుకుపచ్చే పరిస్థితులు లేవు. ప్రభుత్వం మరచిపోయారని అనుకుంటాను. అధ్యక్ష, కొంతమంది రయితులకు సర్వే అయినవాటికికూడ ఇంతవరకు పట్టాలు రాలేదు. ఆ రయితులు మా గతి యింతేనా అని అడుగుతున్నారు. అంచనపల్లినుంచి మరుకూడువరకు రోడ్డు మరమ్మతు కావాలని మేము విరుదుకూడ అసెంబ్లీలో చెప్పాము. దరఖాస్తు ఇచ్చినాము. అది యింతవరకు ఏమీలేదు. కాలినడకకే త్రోవ ఉంది గాని

రోడ్డు మాత్రం లేదు. మా తాలూకాలో వున్న చెరువులు, కుంటలు, రోడ్లు ఇంతవరకు మరమ్మత్తులు కాలేదు. సమితినుంచిగాని, జిల్లాలనుంచిగాని మాకు ఏ సహాయం లేకపోతే మేము ఎపుడు ముందుకు వెళ్లగలుగుతాము. ఈ సర్వే అయినవి మాకు మంజూరు చేయాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

శ్రీ పి. వేషాపతారం:—అధ్యక్ష, ఈ బడ్జెటును నేను వ్యతిరేకిస్తున్నాను. ఈ బడ్జెటు చాలా నిస్పృహగాను, నిరుత్సాహంగాను, అసమర్థతగాను ఉన్నది. మూడు పంచవర్ష ప్రణాళికలు అయినాయి. నిరుద్యోగము ప్రబలిపోయింది. ఆర్థిక వ్యత్యాసం ఎక్కువయిపోయింది. కరువు ఎక్కువయింది. కాటకము ఎక్కువ అయింది. ఈ పరిస్థితులలో మామూలుగా ప్రజానీకం చాలా దుర్భిక్ష పరిస్థితులలో ఉన్నదన్న సంగతి మీకు తెలుసు. అయితే దాని పర్యవసానంగా ఈరోజున రాష్ట్రంలో చాల తీవ్రమయిన సంక్షోభం ఏర్పడింది, అది చాలా విచారకరం. ప్రత్యేక తెలంగాణా అని సోదరులమధ్య రావడం చాలా విచారకరం పన్నెండు సంవత్సరములనుంచి ఈ రీజినల్ కమిటీ, కాంగ్రెసు నాయకులు ఎందుకు అమలు పరచటంలేదో బోధపడడం లేదు. నాలాంటి రాజకీయ నాయకులు మంత్రులు ఉన్నట్లుగాకూడ అనుకుంటున్నారు. మన ఆంధ్రులు ప్రాంతీయ అభిమానంతో సోదరభావంతో ఉండే పరిస్థితులలో ఈ అపలక్షణం తీసుకురావటం చాలా దుర్మంత్రణ. అయితే మామూలుగా సోదరభావంతో ఈరకమయినది పస్తే చినికి చినికి గాలివాన అవుతుంది. ఈ ప్రాంతీయసంఘం పెద్దలు పన్నెండు సంవత్సరములనుంచి ఎందుకు ఈ కోరికలు అమలుపరచలేదు. దానికి బాధ్యులెవరు? అని ఆలోచిస్తే దానికి శిక్ష అనుభవించవలసిందే. వారు మంత్రులయినా సరే ఎవరయినా సరే. విద్యార్థులను పాచికలుగా ఉపయోగించి నేడు కల్లోల పరిస్థితి ఏర్పడింది. అందువలన ఈ విషయం జనవరి 19 వ తేదీ నిర్ణయాలు అమలు చేయించి వారి మనస్సులో వున్న భేదభావాలు పోగొట్టడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. లేకపోతే అనేక పరిస్థితులకు దారితీస్తుంది,

మా పశ్చిమగోదావరి జిల్లాగురించి చెప్పదలచాను. పశ్చిమగోదావరి జిల్లాలో కూడ వెనుకబడ్డ ప్రాంతాలు లేకపోలేదు. చింతలపూడి, పోలవరం మొదలైన గ్రామాలు వెనుకబడిన ప్రాంతాలే. మాకు రెండవపంట 2 లక్షల 80 వేల ఎకరాలకు నీరు చాలడం లేదని మనవిచేస్తున్నాను. అయితే ఆ వెస్టరన్ డెల్టాకు 22000 కుసెక్కుల నీరు సప్లయి చేయిస్తున్నారు. ఆది యీ నెలాఖరుకయినా చాలగు. అందుచేత అదనంగా 1000 కుసెక్కుల నీరు సప్లయి చేస్తే డిసెంబరు-జనవరిలో నాట్లు వేసిన పొలాలకు వెంటనే నీరు సప్లయి అవుతుందని మనవి చేస్తున్నాను. మా ఏరియాలో 17000 ఎకరాల దాళవాయిగురించి స్పెషలుగా ఇచ్చారు. డిల్లా కలక్టరు 7000 ఎకరాలకు అదనంగా ఒక ఎకరంకూడ ఇవ్వరాదని తెలియపరచారు. మామూలుగా కలక్టరుగారు తూరలుకూడ కట్టివేయడం జరిగింది. ఆ తదుపరి కాంగ్రెసు యం. యల్. ఎ. లు కొంతమంది మంత్రిగారిని వత్తిడిచేసి కొంత పీరియాకు అదనంగా నీరు తీసుకొచ్చి అదనంగా క్రిందఉన్న భూములకు నష్టపరిచారు. యీ ధరంగా అయితే వెనుకబడిన భూములకు ఉపకారం జరగదు సరికదా ఎపుడూ వెనుకే

భూస్వాములే అనుభవిస్తారు, క్రిందపున్న భూములవారు దెబ్బతింటారని మనవి చేస్తున్నాను. అయితే మా ఏరియాలో పంటభూములుకూడ పూడిపోయివున్నవి అట్లాగే శివారు గ్రామాలకు పంటకాలువలకు నీరు రాదు. వర్షాకాలంలో ముంప వస్తుంది. ఈ ముంపులో మామూలుగా సెకండు క్రాప్, ఫస్టుక్రాప్ కూడ ధ్వంసం అవుతున్న విషయం అనేకసార్లు చెప్పాము. అందుచేత మురికి కాలువలుగాని పంట కాలువలుగాని వెంటనే త్రవ్వించే ఏర్పాటు చేయమని కోరుతున్నాను మొగలుతుర్రు ఏరియా ఉప్పు పండే ఏరియా. అక్కడ గ్రాగటానికికూడ ఉప్పునీరే ఉంటుంది. అక్కడ వెంటనే లిఫ్టు యిరిగేషన్ పెట్టి సౌకర్యం కలుగజేయాలని కోరుతున్నాను. మా ఏరియాకు విద్యుచ్ఛక్తి పూర్తిగా లేదు. అందుచేత లిఫ్టు ఇరిగేషను పొందలేకపోతున్నాము. కాన వెంటనే విద్యుచ్ఛక్తి ఇచ్చి తోడ్పడాలని కోరుతున్నాను. విద్యుచ్ఛక్తి విషయంలో ఒక రకంగా ఇను గవర్నమెంటువారు పెట్టారు. 17 శాతం కంట్రిబ్యూషను ఇవ్వాలని, 50 శాతము లోను ఇవ్వాలని పెట్టారు. ఆ రకంగా అయితే వెనుకబడ్డ ప్రాంతాలవారు కంట్రిబ్యూషను కట్టలేరు. 50 శాతం లోను ఇచ్చే పరిస్థితులలో రైతులు లేరు. వారు నానాటికి కృంగిపోతున్నారు. పన్నులభారంతో కృంగిపోయే పరిస్థితిలో వారు ఏమాత్రం కట్టలేరు. అందుచేత లిఫ్టు ఇరిగేషను-విద్యుచ్ఛక్తి సరఫరా చేయమని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. లింగారెడ్డి :—అధ్యక్ష, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన వోట్ ఆన్ అకౌంటు బలపరుస్తూ తమ దృష్టికి కొన్ని విషయాలు తెస్తాను. మహత్తరమయిన నాగార్జునసాగరు డాము పూర్తయింది. ఇపుడు అక్కడ ప్రజలు కూడ పురాభివృద్ధి చెంది పంటలు బాగా పండిస్తున్నారు. యీ సంవత్సరం 10-20 క్వింటాల్సు ఎకరానికి మిర్చి పండించారు. అంటే ఎకరానికి ఆరువేల రూపాయల ఆదాయం తెస్తున్నారు. అన్ని ప్రాంతాలకు మనం నీరు కనుక సప్లయి చేస్తే రయితులు వ్యవసాయాభివృద్ధిచేసి అహోరాత్రి చేయగలరు. నాగార్జునసాగరు మెయిన్ కెనాల్సు మాకాన్‌స్టిట్యుయన్సీలోనుంచి వెడుతున్నప్పటికి వా కాన్‌స్టిట్యుయన్సీ గ్రామాలకు ఆ నీరు అందుబాటులో లేదు. ఎందుచేత మాది బాగా హైలెవెలులో ఉంది. అందుకు ఆ గ్రామాలకు రిగ్గులు సప్లయిచేస్తే రయితులు పంటలు బాగా పండిస్తారు. అటువంటి గ్రామాలకు విద్యుచ్ఛక్తికూడ అవసరం. ఎక్కడయితే నీటి సౌకర్యాలు లేవో అక్కడ నీటి సౌకర్యాలు కలిగించి ఆ గ్రామాలకు ఎలక్ట్రిసిటీ సప్లయి చేయాలని కోరుతున్నాను.

రెండవది—యీ సంవత్సరం హరిజనులకు ఇళ్ళ స్థలాలకు ఒక కోటి రూపాయలు కేటాయించారు. మనం ప్రతి గ్రామంలో హరిజనులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడం మంచిది. పంచాయతీ సమితుల ద్వారా ఇళ్ళ స్థలాలపంపకంలో అన్యాయం జరుగుతోంది. అందుకు జిల్లా పరిషత్తు ద్వారాగాని, కలక్టరు ద్వారాగాని ఈ పంపకం జరిగితే అందరకు న్యాయం జరుగుతుంది. తరువాత సికింద్రాబాదు నుంచి రైలు మార్గం ఇన్‌వెస్టిగేషను చేస్తున్నట్లు తెలిసింది. నాగార్జునసాగరు మహత్తరమయిన ఆకర్షణ. అది యాత్రికుల స్థలంగాకూడ తయారుకాబోతోంది. కాబట్టి ఆ రైలు మార్గం నాగార్జునసాగరం మీదుగా మాచర్లకు కలిపితే అందరకుకూడ సౌకర్యంగా

ఉంటుందని మనవిచేస్తున్నాను. అటువంటప్పుడు ఆ రైలు మార్గం నాగార్జునసాగర్ మీదుగా మాచెర్లకు కలిపితే అందరికీ సౌకర్యంగా ఉంటుందని మనవిచేస్తున్నాను.

దురదృష్టవశాత్తు గత రెండు మాసాల నుంచి యీ తెలంగాణాలో ఆందోళనలు జరుగుచున్నవి. ప్రతిపక్షం యిక్కడ పెద్దపెద్ద ఉపన్యాసాలు చేస్తూ చెప్పినంత ఉపద్రవమైన అల్లరులు జరిగినట్లు నాకు కనపడలేదు. ఆ సమయంలో నేను నాగార్జునసాగర్ ఆంధ్ర ప్రాంతంలో ఉన్నాను కొద్దికొద్ది రూమర్సును పెద్దపెద్దవిగా సృష్టించినారే తప్ప అంత ఇదిగా లేదు. అటునుంచి ఆంధ్రులు చాలా మంది ఉద్యోగస్థులు మా సైడుకు వచ్చేశారు వారు భయపడి వచ్చామన్నారెగాని ఆపద జరిగినట్లు చెప్పలేదు. మా ప్రాంతంలో తెలంగాణావారు కూడ బస్సులు లారీలలో బయలుదేరి రైటుసైడు మీదుగా తెలంగాణా రావడానికి ప్రయత్నం చేశారు—మేము అప్పుడు ఆర్కడ ఉండి మీరు వెళ్ళి కూడదని చెప్పాము; వారు వెనక్కు పోవడం జరిగింది. దురదృష్టవశాత్తు కొద్దికొద్ది వాటిని చాల ఎక్కువ చేస్తున్నారు. ప్రతిపక్షంవారు—ముఖ్యమంత్రిగారు రాజీనామా యివ్వాలంటున్నారు. ధైర్యంకలవారు యీ ఆపద సమయంలో రాజీనామా యిస్తారా? రాజీనామా యిస్తే మాగతి ఏమి కావాలి? మేమందరం భక్తి విశ్వాసాలతో అండదండలుగా ఉండి చేస్తున్నప్పుడు ధైర్యంగా ఉండి మా సమస్య తీర్చి విశాలాంధ్రకు తోడ్పడి ఆంధ్రకు తెలంగాణావారికి సోదరభావం ఏర్పరచి అన్నదమ్ములవలె చూడవలసి యున్నది. కాని ప్రతిపక్షం ఒక ప్రక్క విశాలాంధ్ర కావాలంటూ, రెండో ప్రక్క అల్లరులకు దోహదం చేసే ప్రకటనలు చేస్తున్నారు. ఆ విధంగా కాకుండా మంచి వాతావరణం సృష్టించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. చిననాగయ్య (ప్రత్తిపాడు):—అధ్యక్ష, ఈ రోజు vote on account మనముందు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టారుగాని దీనిలో చాల లోతుగా వెళ్ళితే అనేక రకాల అసర్టకాలు కనిపిస్తున్నవి. గ్రామాలలో యీనాడు రైతు కూలీలు, హరిజనులు వారి స్థితిగతుల గురించి మేము గత రెండు సంవత్సరాల నుంచి పదేపదే చెబుతునప్పటికీ వారికి తిండి, బట్ట వసతులు ప్రభుత్వం కలుగజేసే దానిలో విఫలమైనదనుటలో ఎలాంటి సందేహం కనిపించుటలేదు. గ్రామాలలో మంచినీటి కొరత యిప్పటికీ తీరలేదు. మా గుంటూరు జిల్లాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టువల్ల ఒక బేడ వసతి మాత్రమే ఆయకట్టు యిమిడి యున్నది; మిగతా 14 ఆణాలవంతు భూమి మెట్ట ప్రాంతాలలో ఉండిపోయింది. అక్కడ గ్రామాలలో నివసిస్తున్న ప్రజానీకానికి కనీసం మంచినీటి వసతి కూడ కలుగజేయలేకుండ ఉన్నారు. ఇటీవల ఒక రిగ్ పంపినారని వినుకొండలో పని చేస్తున్నదని చెప్పారు. హరిజనులకు భూములకు పట్టాలు యిస్తామని, పెండింగ్‌లో ఉన్న వాటికి పట్టాలు యివ్వడానికి కలెక్టరుకు ఆదేశాలు యిస్తున్నామని రెవిన్యూ మంత్రిగారు చెప్పారు—గుంటూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్నవిగాని రెటర్ వ్రాస్తే సమాధానం లేదు. ప్రజానీకానికి తగిన వసతులు కలుగజేయలేని పరిస్థితిలో, మేము యిక్కడ చేప్పేవాటికి విలువ ఉన్నదో లేదో, ఎందుకు చెప్పుకొంటున్నామో ఏమో అని పళ్ళాకాప పథమలక్షిన పరిస్థితి ఉన్నది. గాంధీ శతజయంతి ఉత్సవాలు చేయాలంటున్నారు; గ్రామ పంచాయి

తీలు చేయాలని చెబుతున్నప్పుడు యీ సందర్భంలో ప్రభుత్వం యిచ్చేది ఏమీ లేదంటున్నారు; పంచాయితీలే చేయాలని చెప్పేటప్పుడు వారి బాధ్యతలు వారికి తెలుసు. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ ధనసహాయం కావాలి. గాంధీగారి పేరు చెప్పినంత మాత్రాన మిగతావన్నీ మర్చిపోతారనుకోకూడదు. పనులు కూడ చేయాలి. గుంటూరు చానల్ ఉన్నది. ఈ చానెల్ మొదలు పెట్టి బాదాపు నాలుగు సంవత్సరాలవుతుంది. దానికి యీ బడ్జెటులో 18 లక్షలు చూపెట్టినెన్నున్నది. ఇంత తక్కువ చూపెట్టడం చాల శోచనీయంగా ఉన్నవి. ఈ విధంగా అయితే యింకా రెండు సంవత్సరాలు పొడిగించి మూడు రేటు డబ్బు పెంచిస్తే తప్ప ఆ పని పూర్తి కాదు. ఇంతవరకు అయిన పనితో ఒక స్టేజివరకైనా నీరు పారుదల చేయలేనందు వల్ల నష్టమవుతోంది. ప్రజానీకానికి ఆయకట్టుదార్లకు మంచినీటికైనా ఏడెనిమిది గ్రామాలకు ఉపయోగపడుతుంది గనుక, యీ సంవత్సరం మంగళగిరి 9 వ మైలు వరకు సాగుచేయడానికి వీలుంటుంది గనుక తగిన చర్యలు తీసుకొని గుంటూరు చానెల్ కు నీరు వదిలే ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను. ఇపుడు శాంతిభద్రతల విషయం చూస్తే తెలంగాణా వ్యవహారంలో బాదాపు రెండు నెలలకుండి మనం తలకాయ పిచ్చి ఎత్తేటట్లు విపరీతంగా బాధలకు గురి అవుతున్నాము. దానికి కారణము-అది మన పెద్దమనుషులు తెచ్చుకొన్నదే. ఈ 12 సంవత్సరాలనుండి ఈ తెలంగాణా రక్షణల అమలు విషయంలో ఎందుకు ఫెయిల్ అయినారో దానికి కారకులు ఎవరో ఎవరికి వారికి తెలుసు. రీజినల్ కమిటీవారిలో మెతక లేకపోలేదు అని చెప్పటానికి వీలులేదు. వారు అపుడు ఉన్న ముఖ్యమంత్రిగారినో, ఫయినాన్సు మినిష్టరుగారినో ఆర్డించి తమ స్వార్థానికి, తమ స్వప్రయోజనాలకు పనిచేసుకుంటూ వచ్చారు. ప్రజలయొక్క శ్రేయస్సు వారికి పట్టినట్లు లేదు. ఇట్లాంటి స్థితిని యీరోజు గోరంతలు కొండంతలుగా తయారుచేసి దేశవ్యాపితంగా తెలంగాణా, ఆంధ్ర భేదాలు తీసుకువచ్చినారు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉంటే వారిలో వారికి కొంచెం కలతలు వస్తే వారిని ఐక్యంగా ఉంచటానికి ఎంత ప్రయత్నం చేసినా, కష్టమయ్యే పరిస్థితి ఉంటుంది. ఇపుడు దీనికి వెనకాల మంత్రులయొక్క సలహాలుకూడ ఉన్నవని చెప్పడానికి సందేహపడవలసిన పనిలేదు. ఇవాళ లా ఆండ్ ఆర్డర్ ఎందుకు విఫలం అయింది? అసలు ఈ అల్లరులు ప్రారంభమయినపుడే ఖచ్చితంగా లా అండ్ ఆర్డరుకు ఎందుకు ఖచ్చితమైన చర్యలు తీసుకోలేదు? అందరూ చూస్తూ తమాషాగా ఉన్నారు. ఇది ఒకండుకు మంచిదే అని అనుకొనేశారు ఒకరు. పొలిటికల్ లైనులో ఆలోచించేవారు ఇంకొకరు. ఇవాళ 8 వేలమంది సి. ఆర్. పి. వారిని మన ఆంధ్రప్రదేశ్ కు పిలిపించుకొన్నామంటే దీనివల్ల మనకు ఎంత డబ్బు నష్టమోచూడండి. రోజుకు 50 వేల రూపాయలు వారికొరకు ఖర్చుపెట్టి వారిని మేపుతున్నాము. కాబట్టి ఇప్పటికైనా యం.యల్.ఎ. లు మంత్రులు హృదయపూర్వకంగా వారి వారి ప్రాంతాలకు వెళ్ళి-ఎక్కడెక్కడ అల్లరులు అరాచకాలు జరుగుతున్నవో, ఆ ప్రాంతాలకువెళ్ళి ఆ ఆ చర్యలను ఆరికట్టే పని వారి చేతిలో ఉన్నదని చెబుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. పి. వెంకన్న:— ప్రభుత్వం ప్రవేశపెట్టిన వోట్ ఆన్ ఆకౌంటు ఆరు మాసాలది--నేను పూర్తిగా బలపరుస్తున్నాను. ఇవాళ ఒక తప్పు చేశారు. తప్పు

ఎంతవరకు చేశారు. ఎంత తప్పు చేశారు అన్నది తెలిసిపోయింది గాంధీమహాత్ముడు అంత మనిషి-మానవులు సహజంగా తప్పుచేస్తారు-అని చెప్పారు. గాంధీమహాత్ముడే నేను హిమాలయపర్వతమంత తప్పుచేశాను-అని ఒప్పుకున్నారు. తప్పు చేసినంత మాత్రమున ముక్కు కోసుకోవాల్సిలేదు మనం మాట్లాడుతున్న వ్యవహారమంతా చూస్తే ముక్కు కోసుకొనే విధంగా ఉంది. ఇపుడు ఒక్క బ్రహ్మానందరెడ్డిగారి పెత్తనం తీసివేస్తే యిది బాగుపడుతుంది అంటే బాగుపడేది కాదు. బ్రహ్మానందరెడ్డి గారిని తీసివేసినా, పెచ్చే ప్రభుత్వం కాంగ్రెసు ప్రభుత్వమే వస్తుంది. ఇంకో ప్రభుత్వం కలలోకూడ రాదు, మనుష్యులు మారితేకాదు, భావాలు మారాలి. మనమందరము తప్పు ఒకటి జరిగిందని అనుకొన్నాము. ఎంత తప్పు అది, ఆ తప్పు సవరించటానికి వీలున్నదా, వీలులేదా అన్నది చూడాలి. ఆ తప్పు సవరించటానికి అవకాశాలు ఉన్నవి. సవరించటానికి అవకాశం ఉన్న యీ తప్పునుగురించి బ్రహ్మాండంగా ప్రజలు, ప్రజలు అని ప్రచారం చేస్తున్నారు. నేను విచారించాను. ప్రజలకెవరికీ దీనితో సంబంధం లేదు. ఇది ఏ కొద్దిమందికో సంబంధించి ఉంది. ఇది ప్రజలకు సంబంధించినదే అయితే— యీ దేశప్రజలకే ఆ చైతన్యం ఉంటే- మనం యీ శాసనసభలో ఉండబోము. రైతుకూలీలు, చిన్నరైతులు మన దేశంలో నూటికి 60 మంది ఉన్నారు. వారికి తినటానికి తిండి, కట్టటానికి గుడ్డ ఉండటానికి వసతి లేకుండా ఉన్నది. వారి పరిస్థితి ఎవరూ పట్టించుకోలేదు. వారు ప్రజలక్రిందకు రాలేదు. ప్రజలక్రిందకు వచ్చేవారు ఎవరు? క్రెడ్‌యూనియన్‌క్రింద ఉండేవారు; రైల్వేవారు; పోస్టల్‌వారు; ఎన్. జి. ఓ. లు వీరు. ఈనాటి పరిస్థితి చూస్తుంటే — ఉద్యోగస్థులు బాహాటంగా దీనికి ప్రచారం చేస్తున్నారు ప్రభుత్వం వీరిపైన చర్య తీసుకోటానికి అవకాశం ఉన్నదా? ఎంతమంది ఉద్యోగస్థులు ఇందులో దిగి పని చేస్తున్నారు, ఉపన్యాసాలు చేస్తున్నారు, నాయకత్వం వహిస్తున్నారు? ఈ ఆంధ్రప్రదేశ్ అన్నది వీరో ఒకరికే వచ్చిఉండినదికాదు. ఎందరో త్యాగాలుచేసి, ఎందరో ప్రాణాలు పోగొట్టుకున్నతర్వాత యీనాడు ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. జనం ఒకటి అయినారు. ప్రజలలో ఎవరూ మన రాష్ట్రం రెండు కావాలి అనేవారు లేరు. కాబట్టి ప్రభుత్వం సి. ఐ. డి వారిచేత ఎంక్వయిరీ చేయిస్తే యీ అలజడులకు కారకులెవరో తేలుతుంది. దానికి కారకులు ఉన్నారు. అన్ని వర్గాలలో ఉన్నారు. కాబట్టి దీనివిషయంలో ఎంక్వయిరీ కండెక్టు చేయాలని కోరుతున్నాను. ఎవరో కొందరు రాష్ట్రాన్ని చీల్చమంటే చీల్చేది కాదు. నేను రాయలసీమ వాసిని. నేను 62 వ సంవత్సరంలో ఇండిపెండెంటు సభ్యుడుగా వచ్చినప్పటినుండి చూస్తున్నాను. రాయలసీమ శాశ్వతంగా కరువుకు గురౌతున్నది. రాయలసీమ పెత్తందార్లు, సంజీవయ్యగారు సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చినారు. రాయలసీమవారు ముఖ్యమంత్రి అయితే రాయలసీమ బాగుపడిందిలేదు. అట్లాగే బ్రహ్మానందరెడ్డిగారు తొలగి, తెలంగాణావారు ముఖ్య మంత్రిగా వచ్చినా తెలంగాణా బాగుపడేదిలేదు. ఆంధ్ర ఆయన ముఖ్యమంత్రిగా వస్తే ఆంధ్ర బాగుపడేదిలేదు. మొదలు ఆ భావాలు తీసివేయాలి. ఆ ప్రాంతం మనిషి వచ్చినంతమాత్రమున ఆ ప్రాంతం బాగు అవుతుంది అనుకోటానికి వీలులేదు మాకు ఇద్దరు రాయలసీమవారు ముఖ్యమంత్రిగా వచ్చినారు కాని మా రాయలసీమ కరువు పోలేదు. తెలంగాణావారు ముఖ్యమంత్రిగా వస్తే తెలంగాణా ఉద్ధరింపబడుతుందని

భావిస్తే పక్కా మోసమని చెబుతున్నాను. ఇపుడు కోస్తాజిల్లాలనుండి వచ్చినవారు బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. వారు శాశ్వత కరువు నివారణకు కృషిచేస్తున్నారు. నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిలులో మాట్లాడుతున్నారు. సెంట్రల్ గవర్నమెంటుతో హోరాహోరీగా మాట్లాడుతున్నారు. సదరన్ చీఫ్‌మినిష్టర్సు కాన్‌ఫరెన్సు కండెక్టుచేసి చెప్పారు. రాష్ట్రం మొత్తంలో వెనుకబడిన ప్రాంతాలకోసం స్పెషల్ ప్లానులు తయారైనవి. వీరు ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ఇవాళ పరిస్థితి ఎట్లా వున్నదంటే — చేసినవారు మంచివాడు కాదు; చేయనివారు మంచివాడు; కాబట్టి బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రి పదవినుండి పోతే మనకు వచ్చే లాభం లేదు. వారు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికొరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనిచేస్తున్నారనే నమ్మకం, విశ్వాసం ప్రజలకు ఉన్నందువల్లనే వారు ప్రజలందరి అభిమానాన్ని సంపాదించుకొన్నారు. 62 నుండి నేను శాసనసభ్యుడిగా ఉండి చూశాను. ప్రతి చిన్న విషయానికి పోస్టలువారు స్ట్రయిక్ చేసినా, ఎవరు స్ట్రయిక్ చేసినా ప్రభుత్వ విధానానికి అసమ్మతిగా ప్రతిపక్షంవారు వాకవుట్ చేసేవారు. కాని తెలంగాణాకు ఇంత అన్యాయం జరుగుతున్నదని చెప్పి ఇంతవరకు అసమ్మతితో ఎవరూ 62 నుండి ఇప్పటివరకు వాకవుట్ చేసినవారు నాకు కనపడలేదు. ఇపుడు ఒక తప్పు జరిగిందని కనుక్కొన్నాము. ఆ తప్పు సరిదిద్దటానికి మనం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఇది జాతీయ సమస్యగా తీసుకోవాలి. ఇందులో చీప్ పాప్యులారిటీకోసం ఎవరు ప్రయత్నం చేసినా ద్రోహులు అవుతారని మనవిచేస్తున్నాను. కొందరు తమ నియోజకవర్గాలకువెళ్ళి అభూతకల్పనలు, అబద్ధాలు ప్రచారం చేశారు. టి. టి. డి. బోర్డు మెంబరుగా నేను ఉన్నాను. ఈ తెలంగాణాలోని ఎవరో తహశీల్‌దార్, భార్య చస్తే వారిద్దరికి బోడిగుండ్లుకొట్టి తాను లంచం తిన్నట్లు తిరిపినారని తెలంగాణా జిల్లాలలో ప్రచారం చేశారు. ఇంతకంటె చిచ్చు అబద్ధం ఏమి వున్నది? ఈనాడు తెలంగాణాకు బ్రహ్మాండమైన నష్టం జరిగింది. కొంప మునిగింది అని ప్రచారం చేసేవారు బయట ఉన్నారు. దీనిని జాతీయ సమస్యగా తీసుకొని పాలిటిక్స్ యిందులోకి చేర్చుకోకుండా, పార్టీల దృష్టి లేకుండా మనం అందరము ఐక్యంగా ఉండాలనే భావంతో తెలంగాణాలో టూర్ చేసి, రాయలసీమలో టూర్ చేసి ఐక్యత సంపాదించేందుకు దోహదం చేస్తారని ఆశిస్తూ, ఈ అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదములు అర్పిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. వి. రమణయ్య (అల్లవరం) : — అధ్యక్ష, గత మూడు మాసాలుగా ఆంధ్ర దేశమంతా తెలంగాణా ఆంధ్ర సమస్య లక్షలాది కోట్లాది ప్రజలను, మన రాష్ట్రంలోను యితర రాష్ట్రాలలోని ఆంధ్ర ప్రజలను కూడ కలవరపరుస్తున్నటువంటి ప్రధానమైన సమస్యను గత వారం రోజులుగా మనం చర్చిస్తూనే ఉన్నాము ఆంధ్ర జ్యోతి సంపాదకులు నార్ల వెంకటేశ్వరరావుగారు సంపాదకీయం వ్రాశారు. తెలంగాణా నశించాలని ఆంధ్రులు, ఆంధ్రులు నశించాలని తెలంగాణా అంటే మనం ఎంతో కాలంగా కష్టపడి కష్టనష్టాలకు ఓర్చి సంపాదించుకొన్నటువంటి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్ గదా! 1961 సెన్సస్ ప్రకారం 8 కోట్ల 60 లక్షలు ఉన్నా ప్రస్తుత లెక్కల ప్రకారం వాలుగు కోట్లుగా ఉండేటటువంటి విశాలాంధ్ర ప్రజలందరు కూడ నశించడమే గదా అనే విషయాన్ని వారు బాల సుస్పష్టంగా చాల సునిశితమైన రీతిలో ఆంధ్ర

లందరిని కలవర పరచేటటువంటిదిగాను ఆంధ్రులందరిని ఆలోచించేటటువంటిదిగాను, ఆంధ్రులందరిని కర్తవ్యోన్ముఖులుగా చేసేటటువంటిదిగాను ఉన్నదని మీ ద్వారా సభకు నేను మనవిచేస్తూ ఉన్నాను. మనకు తెలుసు, పంజాబు చాల చిన్న రాష్ట్రం. దానిని భాషా ప్రయుక్తంగా విభజించాలని ఆందోళన చేసిన తరువాత పంజాబ్, హరియానాగా విభజించారు. ఇవ్వాళ పంజాబు శాసనసభ్యుల సంఖ్య 104 అయితే హరియానా శాసనసభ్యుల సంఖ్య 96 మాత్రమే ఆటువంటి చిన్న రాష్ట్రాలు ఉండగాలేనిది ఆంధ్ర తెలంగాణా ఎందుకు రెండు రాష్ట్రాలుగా ఉండకూడదని ఎవరైనా భావిస్తే, పంజాబుకు గురుముఖి సిక్కు భాష, హరియానాకు హిందీ భాష ఉండడంవల్ల భాషను వేరు చేయాలనే పద్ధతితో ఆందోళన చేసి రెండుగా చేసుకొన్నారు. మనకు యిటు వరంగల్‌లో మాట్లాడినా, హైదరాబాద్‌లో మాట్లాడినా, శ్రీకాకుళం, నెల్లూరులో మాట్లాడినా రాయలసీమలో మాట్లాడినా ఒకటే ఆంధ్ర భాష. అందుచేత భాషద్వారా సమైక్యం కావాలనికోరే మనకు పంజాబును గాని హరియానానుగాని ఉదాహరణగా తీసుకోడానికి వీలులేదని మనవి చేస్తూఉన్నాను. హరియానావాళ్ళు ఉత్తరప్రదేశ్, కొంతభాగం ఢిల్లీతో కలిపి విశాల హరియానా రాష్ట్రం కావాలని ఆందోళన చేయడానికి కూడ కారణం మూల ప్రాతిపదికగా హిందీ భాష అని కూడ మనవి చేస్తూ ఉన్నాను. భాషా ప్రాతిపదిక మీద 40 సంవత్సరాలుగా భాషా ప్రయుక్త రాష్ట్రాలకు నాంది ప్రాస్తావనగా ఎంతోమంది మహామహులు రక్తాన్ని ప్రాణాన్ని ధారపోసి సంపాదించుకొన్నటువంటి రాష్ట్రం యివ్వాళ నలుగురి నోళ్లలోను నగుపాలు కావలసి వస్తున్నది అంటే విచారించవలసిన విషయం. చాలమంది సభ్యులు చెప్పినట్లు తెలంగాణా రీజినల్ కమిటి అని ప్రత్యేకంగా ఉన్నప్పుడు, తెలంగాణా రీజినల్ కమిటి చైర్మన్ ముగ్గురు యివ్వాళ శాసనసభలో ఉన్నప్పుడు I say the entire Government of Andhra-3/4th of the Government is run by the Telangana Ministers only. తెలంగాణా మినిస్టర్స్ అందరు ఏమి చేస్తున్నారు ముఖ్యమైన పోర్టుఫోలియోలు చేతిలో పెట్టుకొని శాసనసభ్యులందరికి ప్రతి సంవత్సరం రిపోర్టు యిస్తూ, లలిత్ రిపోర్టులో చెప్పినట్లుగా 8 కోట్ల రూపాయలు సంవత్సరానికి చేయవలసిన పనులు ఉంటే కూడ తెలంగాణా వెనుకబడిన ప్రాంతం అయినప్పుడు చేయవలసిన కార్యాలు లేవని తెలంగాణాలో ఖర్చు పెట్టలేదా అని అడుగుతున్నాను. ఎంతో చేయవలసిన కార్యం ఉండి తెలంగాణాలో చేయలేక ఆంధ్రులు ఏదో అన్యాయం చేసినట్లు నేరం చేసినట్లు ఎక్యుజ్‌లాగా యివ్వాళ ఈ హౌస్ ముందుగాని ప్రజల ముందుగాని నిలబడవలసినటువంటి పని ఏమిటి? ఆంధ్రులు ఆంధ్రులుగా ఉద్యమం తీసుకరాలేదనా? ఎప్పుడైతే నల్లగొండ జిల్లాలో రంగాచారి సజీవ దహనం జరిగిందో దాని మూలంగా వరంగల్‌లోగాని, ఖమ్మంలోగాని, కొత్తగూడెంలో గాని, రామగుండంలోగాని కరీంనగర్‌లోగాని ఎటువంటి దారుణమైన సంఘటనలు జరిగినాయో దానికి ప్రతిగా ఆంధ్రలో అక్కడక్కడ చెదురుముదురుగా కొన్ని దుస్సంఘటనలు జరిగినాయి. We want not Andhra and Telengana ; we want united Andhra Pradesh. అనే నినాదం ఈ నాటికి ఆంధ్ర విశ్వవిద్యాలయం, వెంకటేశ్వర విద్యాలయం, ఆపిలియేటెడ్ కాలేజ్‌స్‌లో ఉండే విద్యార్థులుగాని ప్రజలుగాని కోరుతున్నారు మీ ద్వారా నేను సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. ఆంధ్రుల యొక్క ఐక్యతను, అభివృద్ధిని యివ్వాళ

సుస్థిరమైన విశాలాంధ్ర రాజ్యంలోనే తెచ్చుకోగలం అని మీకు నేను సవినయంగా మనవి చేస్తున్నాను. Separate statehood for Telangana అనే నినాదాన్ని ఏవో కొద్దిమంది స్వార్థపరులు, లేకపోతే రాజకీయంగా లేకపోతే సుదూరదర్శనంగా ఉండేటటువంటి దృష్టిలోపెట్టుకుంటే ఆంధ్రప్రదేశ్ మొత్తానికి రెండు రెవెన్యూ బోర్డ్సు వేయాలని కోరుతున్నాను. ఒకటి రీజినల్ ఇంబాలెన్సెస్‌వల్ల ఏవిధంగా ప్రాంతీయంగా బాధపడుతున్నారో అటు తెలంగాణాలో ఉన్నా, రాయలసీమలోఉన్నా, కోస్తాజిల్లాలలో ఉన్నా వారందరికీ ఒక ఫేర్ ప్రోగ్రామ్ ప్రకారంగా ఈ కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టాలి. ఏ రాష్ట్రంలో ఉన్నప్పటికీ ఏ పరిపాలన ఉన్నప్పటికి రాష్ట్రంలో ఉన్న నిమ్న జాతులు, వెనుకబడిన జాతులు, కొండజాతులు బలహీనమైన వర్గాలు దోపిడీ చేయబడుతున్నారు. రేపు ప్రొద్దున సెపరేట్ తెలంగాణా వచ్చినా ఆంధ్ర వచ్చినా, రాయలసీమ వచ్చినా ఎప్పుడూహాడ దోపిడికి గురికాబడుతూనే ఉంటారు కాబట్టి వారి రక్షణకు ప్రత్యేకించి ఒక స్టాట్యుటరీబోర్డు వేసి కొన్ని కోట్ల రూపాయలు కేటాయించి వారియొక్క అభివృద్ధికి కృషిచేయాలని నేను మనవిచేస్తూ ఉన్నాను.

శ్రీ జి. సంజీవరెడ్డి (సిర్పూర్) :—అధ్యక్ష, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన వోట్ ఆన్ అక్కౌంటును బలపరుస్తూ, ముఖ్యంగా ఈ రోజుజరిగే యాజిటేషన్ గురించి మనవిచేస్తూ ఆంధ్ర తెలంగాణా సమస్యగురించి ఒక విషయం మనవిచేయ దలచుకొన్నాను. తెలంగాణా హక్కులు కోరేవాళ్లు తెలంగాణా కోరేవాళ్లు అందరు స్వార్థపరులు, స్వార్థానికి చేస్తున్నారు అంటే ఈ సమస్య పరిష్కారంకాదని మనవి చేస్తున్నాను. దీనిని యింకా ప్రోత్సహిస్తున్నారని నేను మనవిచేస్తున్నాను. విషయాన్ని అర్థంచేసుకోకుండా వ్యక్తులను ఎక్యూట్ చేసినంతమాత్రాన వారిపైన ఏవోనేరాలు మోపినంతమాత్రాన ఈ ఉద్యమం జరిగిపోతుందని, లేక ఈ ఉద్యమం ఆణగిపోతుందని లేక ఈ ఉద్యమం ఆగిపోతుందని ఎవరైనా ఆశించినట్లయితే అది కల్ల, అంతేకాదు. దానిని మీరు పేరేవిధంగా ప్రోత్సహిస్తున్నారని మనవిచేస్తున్నాను. తెలంగాణా కాసనసభ్యునిగా నేను ఉన్నాను. గర్వంగా నేను చెపుతున్నాను. ఆంధ్రదేశం ఉన్నది ఆంధ్రదేశం కావాలి ఉండాలి అని కోరేవాళ్ళలో నేను ఒకడిని. కాని ఆంధ్రదేశం ఉండాలని కోరుతున్నప్పుడు నాయొక్క ఉనికిని, నాయొక్క పెరుగుదలను అన్నిటిని తగ్గించుకొని ఆంధ్రదేశం ఉండాలని నేనుకోరితే కోరవచ్చుగాని, నావెనుక వచ్చే క్రొత్త జనరేషన్ మాత్రం ఒప్పుకోదని మనవిచేస్తున్నాను. ఫస్టు ఈ యాజిటేషన్ యిక్కడ రావడానికి కారణం సేఫ్ గార్డ్సు. ఆంధ్రప్రదేశ్ ఫార్మేషన్ అయినప్పుడు కొన్ని ఒప్పందాలు జరిగినాయి.

శ్రీ జి. వి. వెంకన్న : —ఇప్పుడు ఆ కోరికలగురించి ఎవరూ ఆర్యంతరం చెప్పేవారులేరు. అవన్ని తీర్చాలని ఏకకంఠంగా కాసనసభ్యులందరము చెపుతున్నాము

శ్రీ జి. సంజీవరెడ్డి :—వెంకన్నగారు కొంచెం ఓపిక పట్టండి. నేను ఓపిక పడుతున్నాను. ఓపికఉంటే అన్నివిషయాలు అర్థంఅవుతాయి. ఉద్రేకంగా ఆయన ఏంతమాట్లాడుతాడో, అంతకన్న ఎక్కువ ఉద్రేకం నాకు ఉన్నది; అంతకన్న ఎక్కువ ఉద్రేకంగా మాట్లాడేశక్తి కూడ ఉన్నదని మనవిచేస్తున్నాను. ఎంత

ఉద్రేకంతో మాట్లాడినా మా హక్కులను, మా అధికారాన్ని విడిచిపెట్టి పారిపోతాం అనుకోవడం తప్పని చెపుతున్నాను. ఆంధ్రదేశం ఏరోజు ఫార్మేషన్ అయినదో ఆరోజు కొన్ని కండిషన్స్. కొన్ని షరతులవల్ల ఫారమ్ అయిందిగాని ఏమిలేకుండా ఆరోజు తెలంగాణాలో నేను ఉండేవాడిని. ఈ సేఫ్‌గార్డ్సువల్ల ఆంధ్రప్రదేశ్ ఫారమ్ అవుతుంది. ఈ సేఫ్‌గార్డ్సు లన్నీ ఉంటాయి కాబట్టి ఏమిభయంలేదని ఆరోజున చెప్పారు. కాబట్టి ఆంధ్రదేశాన్ని ఆ రోజు ఒప్పుకోవడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఒక చిన్న విషయాన్ని మనవిచేస్తున్నాను. అసలు తెలంగాణా ప్రజల హృదయాన్ని ఆంధ్రదేశంనుంచి వచ్చిన ప్రజలు తెలుసుకోలేదని మనవిచేస్తున్నాను. తెలంగాణా ప్రజలను ఒకసారి గుర్తుంచుకోడానికి ప్రయత్నించేస్తే ఈ విధంగా యిక్కడ మాట్లాడరేమోనని నేను అనుకుంటూ ఉన్నాను. తెలంగాణా ప్రజల చరిత్ర ఒకసారి తిరగవేసినట్లయితే మామీద నిజాంసర్కార్ రాజ్యం ఏలినప్పుడు, యు.పి. నుంచి వచ్చి మా పైన రాజ్యంఏలినా మేము సహించుకొని ఊరుకొన్నాము. తురకలుఅయినా యు.పి. నుంచి వచ్చారు. తెలుగులు అయినా యు.పి. నుంచే వచ్చారు. వారు రాజ్యంఏలినవాడు కూడ మేము శిరసావహించి ఏదోఉందని అని అనుకొన్నాము. దానితరువాత యిక్కడ మళ్ళీ హైద్రాబాద్ స్టేట్ వచ్చినప్పుడు కర్ణాటక మహారాష్ట్రతో కలిసి అన్నదమ్ముల మాదిరి బ్రతికేది మేము నేర్చుకొన్నాము. ఈ రోజు ఆంధ్రదేశంలో ఆంధ్రప్రజలతో కలిసి ఉండము అని అనడానికి ఈ అవకాశము ఎందుకువచ్చినది? ఒకసారి మా చరిత్ర చదవండి. ఇవన్నీ అర్థంచేసుకోడానికి ప్రయత్నించేయండి. ఇతర భాషల వాళ్లతో కలిసి పనిచేసినప్పుడు తోటిసోదరులైన ఆంధ్రప్రజలతో కలిసి ఉండడానికి వీలులేదని ప్రత్యేక తెలంగాణా అడుగుతున్నాము అంటే దానికి కొన్ని కారణాలు ఉన్నాయి. ఇవన్నీ వారి బాగా తెలుసుకొనమని ప్రార్థిస్తున్నాను. ఉద్రేకంలో యివన్నీ తెలుసుకోకుండా స్వార్థపరులు అంటే ప్రతివారు స్వార్థమే. అయితే మీరు స్వార్థమే. స్వార్థం అందరు చేస్తున్నారు. దానికి కొత్త ఏమీలేదని నేను మనవి చేస్తున్నాను. ఆ రోజు మేము అంతా ఆంధ్రదేశం ఆవతరించిననాడు 1956 లో సేఫ్‌గార్డ్సు యిచ్చేశాడు. ఆ పెద్దలు చెప్పిన విషయాన్ని ఒప్పుకొన్న విషయాన్ని అమలులో పెట్టమని కోరుతున్నాం. ఆ పెద్దలుచెప్పిన విషయాలను—ఒప్పుకున్న విషయాలను అమలు జరపవలసినదిగా కోరుతున్నాను. ఎందుకు అమలుజరపలేదో, ముగ్గురు రిజినల్ కమిటీ చైర్మన్లు ఏమిచేశారో అడగవలసిన అవసరం మాకు లేదు. రాజ్యాన్ని పరిపాలిస్తున్న వారిపై ఆ బాధ్యత వుంది. అప్పుడు కొన్ని రక్షణలు యిచ్చామని అక్కడ నుండి వచ్చినవారు చెప్పారు; ఆంధ్ర-తెలంగాణా విషయం వచ్చినప్పుడు వారి బాధ్యత వారు నిర్వహించవలసి వున్నది. వారు ప్రజలను చూసి మాట్లాడాలి, మమ్మలనుచూసి కాదు. తెలంగాణా ప్రజలు వచ్చి మా హక్కులు ఏవీ? మా రక్షణలు ఏవి? అని వారు ఆదిగేవరకూ మీరు వేచి వుంటారా? వారు ఆదిగేవరకూ వేచి వుండకుండానే వాగ్దానాలు చేసినవారు వాటిని అమలు జరుపవచ్చుగదా. అంతేకాదు. రెజిస్లేటర్స్‌లైన మాలో కూడా ఒక విధమైన భావం వున్నది. ఎందుకులే మనలో మనకు తగాదా, ఇవాళ కాకపోతే రేపు, రేపు కాకపోతే కొన్ని మాసాలు తరువాత యివి అమలు జరుగుతాయి అని మేము కూడా దినాలు గడుపుకుంటూ వచ్చాము.

అయితే, యింక యీ తెలంగాణా లెజిస్లేటర్సు, తెలంగాణా మంత్రులు ఎందుకూ పనికిరాలినవారు అని ప్రజలే ఉద్యమాన్ని లేవదీశారు. దానికి నాయకుడు లేడు, ఎవరెన్ని చెప్పినప్పటికీ, నాయకత్వంలేని తెలంగాణా రిక్వెస్టుకి 30 వేల మంది జనం గుమిగూడారు. దానినెవరూ కొట్టిపారెయ్యడానికి వీల్లేదు. నాయకత్వం లేకుండా ఏమీ లేకుండా ప్రజలంతా ఒకచోట చేరి మాట్లాడితున్నారంటే దానికి ఎన్ని రోజులు కళ్ళు మూసుకుని కూర్చోవాలి? రేపు ఎన్నికలు వచ్చినప్పుడయినా ప్రజల ముందుకు మనం వెళ్ళాలిగదా. మళ్ళీ ప్రజలముందుకు వెళ్ళి ఓట్లు అడగవలసి వున్నదిగదా. వారిని చూసి భయపడి ఎన్నిరోజులు కళ్ళు మూసుకుని కూర్చుంటాము. ఆంధ్రప్రదేశ్ ఒక కాంట్రాక్టుపై ఫార్మ్ అయినది ఆ కాంట్రాక్టు ఎవరు మీరిన్ పుటికి డైవోర్సు అడగడానికి అధికారం వున్నదని మనవిచేస్తున్నాను. దానిలో స్వార్థం ఏమీ లేదు. ఆ కాంట్రాక్టులోని కండిషన్సును అమలు జరుపు; లేదా డైవోర్సైనా ఒప్పుకోండి; రెండూ లేపంటే ఎట్లా? 'తెలుగుభాష' అన్నారు. అందరికీ తలుగు భాషపై గౌరవం వున్నది. అంతా తెలుగుబిడ్డలమే; గౌరవం లేదని కాదు ఈ రోజున మధ్యప్రదేశ్‌లో హిందీ మాట్లాడడం లేదా? బీహార్‌లో హిందీ మాట్లాడడం లేదా? యు. పి లో హిందీ మాట్లాడడం లేదా? హరియానాలో హిందీ మాట్లాడడం లేదా? కాని, ప్రేమభావం, ఐక్యత ముందు పెరగడానికి, దాని పెంపొందించడానికి ప్రయత్నం జరగడం లేదని నేను మనవిచేస్తున్నాను. నేను ఆంధ్రప్రదేశ్ ఒకటిగా వుండాలి కోరేవారిలో ఒకడిని కాని, అస్సలు ఆంధ్రప్రదేశ్ వుండాలంటే, అది ఎట్లా వుంటుందో నాకు అర్థం కావడంలేదు. తెలంగాణా యాజిటేషన్ చేస్తున్నవారిలో నమ్మకం, విశ్వాసం కలుగజేసే ప్రయత్నం చేయడం లేదు. తెలంగాణాను అడిగేవారు దొంగలు, వారిని తప్పు జైళ్ళలో పెట్టినట్లయితే తెలంగాణా మూవ్‌మెంటు అణిగిపోతుందనుకుంటే — ప్రభుత్వం ఈ విధంగా అణచలేక పోయినామని మనవిచేస్తున్నాను.

సేవ్‌గార్డ్సు విషయమై నేనొకటి చెప్పదలచుకున్నాను. సేఫ్‌గార్డ్సు దేనికి సంబంధించి వున్నాయి? సర్వీసెస్, ఫినాన్సెస్, ఫినాన్సెస్‌కు సంబంధించి ఏమీ చేయడానికి దబ్బులేదు. సర్వీసెస్‌కు సంబంధించి సుప్రీంకోర్టు స్టే చేసినది. ఇంక సేఫ్‌గార్డ్సు అమలు జరిపేదెలా? త్రోవచూపండి. 'మాకు హృదయం వున్నది. మేము తప్పకుండా సేఫ్‌గార్డ్సును అమలుజరుపుతాం' అనవచ్చు. కాని వాటిని అమలు జరపడానికి త్రోవ ఏమిటి? జి.ఒ. వచ్చిందో లేదో కోర్టుకు వెళ్లారా లేదా? ఎవరు వెళ్ళారు? తెలంగాణా వారు వెళ్ళారా? గవర్నమెంటును అమలు జరపివ్వకుండా చేసింది ఎవరు? ఆంధ్రదేశం నుంచి వచ్చినవారే సర్వీసెస్ విషయం యిట్లా వున్నది. ఇంక ఫినాన్సెస్ లేపు తుమార్‌లలిత్ రిపోర్టు వచ్చింది. ఇప్పుడు దబ్బులేదు కాబట్టి ఆయిదేళ్లలో వాటిని కేటాయింపులు చేస్తామన్నారు. ప్రజలలో యింక విశ్వాసం ఎట్లా వస్తుందని అడుగుతున్నాను. దీనిని గురించి ఒకసారి ఆలోచించవలసినదిగా మనవిచేస్తున్నాను. ప్రజలలో విశ్వాసంపోయినప్పుడు, ఉద్యమంగా ముందుకు వస్తున్నప్పుడు పోలీసులతో వారిని అణచడానికి వీలుకాదని, అది ప్రజాస్వామ్యానికే విరుద్ధమని మనవిచేస్తున్నాను. ఇంక ఆంధ్రులకు ఏమైనా

అన్యాయం జరిగింది అంటే తప్పకుండా మేము వాటిని ఖండిస్తున్నాం. ఎవరైనా సరే అలాంటి పనులు చేయమని చెప్పరు; అంతా తప్పకుండా ఖండిస్తారు.

ఇంక, క్రెడిట్ యూనియన్స్ గురించి మిత్రులు చెప్పారు. ఈనాడు వర్కింగ్ క్లాస్‌లో ఆంధ్ర, తెలంగాణా భేదభావం లేదని మనవిజేస్తున్నాను. అసలీనాడు పోలీసులు కేసులు పెట్టి, ఎక్కడయినా ఏదయినా ఒక సంఘటన జరిగితే దానిని ఆణచడానికి వారిపై కేసులు పెట్టి విపరీతంగా ఆణచడానికి ప్రయత్నిస్తుండడంవలన యీ పరిస్థితి మరింత తీవ్రతరం అవుతున్నదని నేను అనుకుంటున్నాను. ఈ విషయాన్ని రాజకీయ పరిగణనలోకి తీసుకోవాలి. ఈ విషయంలో ప్రజలలో నమ్మకం తిరిగి తీసుకురావడానికి, తెలంగాణా మంత్రులు రాజీనామా యిస్తామని ముందుకువచ్చి, పొలిటికల్‌గా యీ విషయాన్ని డీల్ చేస్తే బాగుంటుందని నేను అనుకుంటున్నాను. నాకీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్ష, ఇందాక మిత్రులు జైపాల్‌రెడ్డిగారు ఆలోచన రేకెత్తించే విధంగా, చాలా జాగ్రత్తగా మాట్లాడారు. విద్యార్థులలో ఫ్రస్ట్రేషన్ ఆర్థిక సంక్షోభం మూలంగా వస్తున్నదని చెప్పారు. అంతవరకు, వారు చెప్పిన విషయాలతో ఏకీభవిస్తాం. అయితే దానికి పరిష్కార మార్గం ఏమిటనే విషయాన్ని మాత్రం వారు విడిచిపెట్టారు. మనం దివాల్యూయేషన్‌ను అంగీకరించిన తరువాతనే, రూపాయి విలువ పడిపోయిన తరువాతనే యీ సంక్షోభం వచ్చిన సంగతి మనకందరికీ తెలుసు. ఆ నాటివరకు అమలు జరుగుతున్న ప్రాజెక్టు కూడా మూలగడిపోవడం, మన ఆర్థిక పరిస్థితి అంతా చిన్నాభిన్నం కావడం, ప్రాజెక్టు కాస్ట్ పెరిగిపోవడం, యితరత్రా ధరలన్నీ పెరిగిపోవడం జరిగింది. చివరకు వున్న డబ్బు సంతా నాగార్జునసాగర్‌పై ఖర్చు పెట్టడం జరిగింది. అందువలన, రాష్ట్రంలోని యితర చిన్న చిన్న ప్రాజెక్టులన్నీ మూలపడిపోవడం జరిగింది. ఇది అందరికీ తెలిసిన విషయమే. ఈ ఎకనామిక్ క్రైసిస్ ఏర్పడడానికి ఇరవై యేళ్ల పరిపాలన సాగిస్తున్నవారి విధానాలే కారణమని మనవిజేస్తున్నాను. అంతేకాక, ఇవాళ వున్న సమస్య తాత్కాలికంగా పరిష్కారం అయినట్లుగా కనిపించినా, అది శాశ్వతంగా పరిష్కారం అయినదని అనుకోవడానికి వీలులేదని చెబుతున్నాను. ఇవాళ అధికారంలోవున్న కాంగ్రెసు ప్రభుత్వం యొక్క ప్రొయింపీరియలిస్టు విధానం మారితేనే మనముందు భయంకరంగా వున్న నిరుద్యోగ సమస్య, ఎకనామిక్ క్రైసిస్ నుండి మనం బయటపడగలమని మనవిజేస్తున్నాను. ఈ విషయాన్ని దేశంలోని ఆయా రాష్ట్రాలలోని ప్రజలు గుర్తించే యీ ప్రభుత్వాన్నికాక, తక్కిన ప్రభుత్వాలను ఎన్నుకోవడం జరుపుతున్నది. దీనొక హెచ్చరికగా యీ ప్రభుత్వం తీసుకోవలసి వుంటుంది. దానిని గమనించి, పాలసీస్‌లో రాడికల్ రిఓరియెంటేషన్ తీసుకువస్తేనే తప్ప, పరిస్థితులలో మార్పురాదని మనవిజేస్తున్నాను.

ఇంక, తెలంగాణా యిస్యూ విషయంలో—యిప్పుడు క్రైసిస్ ఆఫ్ కాన్ఫిడెన్స్ వచ్చిందన్నారు. దానితో నేను కూడా అంగీకరిస్తాను. అయితే ఆ విషయాన్ని

ప్రస్తావిస్తున్నప్పుడు వారు ఏ పార్టీ తరపు మాట్లాడుతున్నారో నాకు అర్థం కాలేదు. సేఫ్‌గార్డ్స్ పెంటనే అమలు కావాలని మేము కూడా అందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. అంతేగాక, ప్రభుత్వం కొద్ది రోజులలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటే తప్ప ప్రజలలో సంతృప్తి రాదని నేను అంగీకరిస్తున్నాను. సుప్రీం కోర్టు ఏమి చెప్పినా, ఏమి చెప్పకపోయినా, ఆడిషనల్‌గా కొన్ని పోస్టులు క్రియేట్ చేయండి. తెలంగాణాలోని యువకులలో పెంటనే నిరుద్యోగం నిర్మూలించడానికి యిది తోడ్పడుతుంది. అతరువాత ఆ ఆర్డరు ఏ విధంగా అమలు జరుగుతుందనే విషయం చూద్దాం. తరువాత, సంజీవరెడ్డిగారు చెప్పినట్లుగా, హామీలు యిచ్చి సంతమాత్రంచేసి డబ్బు లేకపోతే ఏమి చెయ్యడానికి వీలుపుండదు. అందుకుగాను ప్రభుత్వం కొన్ని సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవలసివుంటుంది. ముందుగా, ప్రొహిబిషన్‌ను క్యాన్సిల్ చేయడానికి పూనుకోవలసిందిగా కోరుతున్నాను ఈ 20 కోట్ల రూపాయలు చేతితో పట్టుకొని ఇచిగో మీకు కావలసిన 5 కోట్లో, 6 కోట్లో, 10 కోట్లో ఏదో కొంత మేము ఖర్చు చేయడానికి సిద్ధంగా వున్నాము. ప్రతి సంవత్సరం యిట్లాగ ఖర్చు చేస్తాము. మీరు భయపడవలసిన్‌దిలేదు అన్ని పార్టీలవారూ గ్రామ గ్రామానికీ వెళ్ళి, ఇంతకు ముందు ఏదో కొన్ని కారణాలవల్ల మీకు అన్యాయం జరిగింది. ఇప్పుడు మీకువున్న అనుమానాలను తొలగించడానికి ప్రయత్నం చేస్తాము అని చెప్పడానికి ముందుకు రావడానికి చాలా మంచిది. ఒకాయన చీఫ్ సెక్రటరీని గురించి చెప్పారు. వారిని పెట్టమని మేమంతా పోరాడామా? సీనియారిటీని కూడా ఉల్లంఘించి తీసుకువచ్చి పెట్టమని అడిగినది ఎవరు? ఇంతకు ముందు రికార్డ్ ఆఫ్ సర్వీస్ బాగా లేకున్నప్పటికీకూడా, వద్దని చెబుతున్నప్పటికీ కూడా వారిని తీసుకువచ్చి ఆ స్థానంలో పెట్టినది ఎవరు? పెట్టిన తరువాత అన్యాయం జరిగిందని ఇప్పుడు గోలపెట్టేది ఎవరు? ఇది మా ఏ పార్టీలకూ సంబంధించినది కాదు. అక్కడ కూర్చున్నవారు, బాధ్యత తీసుకోవలసినవారు ప్రభుత్వం యీవేళ ముందుకు వచ్చి చేయవలసిన అవసరం వుంది. కరప్షన్ ఆఫీషియల్స్ విషయంలో గట్టి చర్యలు తీసుకోవలసిందని చెబుతూవుంటే దీనేందు చేసుకోడానికి అడ్డంవచ్చి, వారిని కాపాడడానికి ప్రయత్నం చేసి ఇప్పుడు మమ్మలను తప్పు పట్టితే ఏమి లాభం? ఇది ఒక్క తెలంగాణా సమస్యే కాదు. మేము చెప్పిన హెచ్చరికలు అంగీకరించి తక్షణ చర్యలు తీసుకుంటే కొంత కాన్ఫిడెన్సు క్రియేట్ అవుతుంది. ఆంధ్ర ప్రదేశ్ విచ్ఛిత్తి కాకుండా వుంటుంది. రాయలసీమగాని, విశాఖపట్టణం వంటి వెనుకబడిన ప్రాంతాలన్నిటిలోని వెనుకబడినతనమంతా తొలగించకుండా నిద్రపోతూ కూర్చుని అంతా బ్రద్దలైనతరువాత లేవడం మంచిది కాదు. విశాఖపట్టణం జిల్లాలో 1965 నుంచి 68 వ సంవత్సరం వరకూ—పదేండ్లలో మూడు సంవత్సరాలు వరదలు, నాలుగు సంవత్సరాలు కరువు. దీనితో అక్కడ ఆర్థిక పరిస్థితులు విచ్ఛిన్నం అయిపోయాయి. ప్రజలు రుణగ్రస్తులైపోతున్నారు. పోలవరందగ్గర ఒక ఆనకట్ట కట్టి మాకు వున్న నీరు అనవసరంగా సముద్రంలోకి పోతున్న నీరు మాకు యివ్వండి అని ప్రజలు అడుగుతున్నారు. ఈ హెచ్చరికలను సీరియస్‌గా తీసుకోకుండా నిద్ర పోతే తప్పకుండా కొంతకాలం పోయిన తరువాత అక్కడ కూడా ఇదేరకమైన ఆందోళన ప్రారంభమై, ఆన్నివైపులనుంచీ ఆందోళన వచ్చిన తరువాత యీ ప్రభుత్వం

నిలబడుతుందని అనుకోవలసిన అవసరం లేదు. వెనుకబడిన ప్రాంతాల గురించి ప్రత్యేకమైన దృష్టితో ఆలోచించి తగిన పనులు సమకూర్చి తక్షణం కొన్ని కార్యక్రమాలు తీసుకోకపోతే ఇక్కడ చాలా తీవ్రమైన పరిస్థితులు వస్తాయని మరోసారి ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాను. ఆఖరున ఒక్క విషయం చెబుతాను. లాల్ బహదూర్ శాస్త్రిగారు ఒక రైలు యాక్సిడెంటు అయినప్పుడు వెంటనే రాజీనామా యిచ్చారు. ఇక్కడ గందరగోళం అయిన తరువాత, ఆంధ్రప్రదేశ్ మొత్తంమైన ఇంత గొడవ జరిగిన తరువాత, ఎవరికీ రక్షణ యివ్వడానికి చేతకానప్పుడు, సేఫ్‌గార్డ్సు అమలుచేయడం చేతకానప్పుడు యీ పరిస్థితులలో మేమంతా కోరకుండానే ప్రభుత్వం రాజీనామా యిస్తే హుందాగా వుంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. జి. ఎల్. తిమ్మయ్యశెట్టి (ఆదోని) :—అధ్యక్ష, ఈనాడు ఓట్ ఆన్ అకౌంటు బడ్జెటు సందర్భంలో నేను కొన్ని సూచనలు చేస్తున్నాను. మన కాంగ్రెసు ప్రభుత్వం కొన్నేళ్ళుగా చాలా ప్రజోపయోగమైన కార్యక్రమాలు చేస్తూవచ్చింది. ఇక ముందుకూడా చేస్తుంది అయినా, వెనుకబడిన రాయలసీమ ప్రాంతం విషయంలో ఎక్కువ శ్రద్ధ చూపలేదని అనుకోవలసివస్తున్నది. నా నియోజకవర్గమైన ఆదోని పట్టణంలో ముఖ్యమంత్రిగారు ఇదివరలో ఒక ఓత్ తీసుకున్నారు, లెవెల్ క్రాసింగ్ ముగిసేవరకూ మీ వూరు రావడంలేదు అని, అంతకు తప్పక ఏర్పాటుచేస్తానని చెప్పారు. ఆ లెవెలు క్రాసింగు గురించి కొన్నేళ్ళుగా యాజిటేషను జరుగుతోంది. దానికి దారితెన్ను లేకుండా వుంది. వారు తప్పకుండా ఏర్పాటు చేస్తామన్నారు, మునిసిపాలిటీకూడా రిజల్యూషను చేసింది. ఆ తరువాత కేంద్ర ప్రభుత్వంకూడా ఒప్పుకుంది. కేంద్ర ప్రభుత్వం ఒప్పుకున్న తరువాత నాలుగవ ప్లానులో తీసుకుంటామని మన ప్రభుత్వంవారు అన్నారు. కాని మొన్ననే కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక జాబు వచ్చింది, అది ఒక నిమిషంలో చదివి వినిపించుతాను. "The Andhra Pradesh Government has now proposed the replacement of the existing level crossing at Adoni by an overbridge during the Fourth plan, but they have not given a firm indication of the year in which they will provide funds towards their share of the cost. As soon as the State Government takes a decision the Central Government will undertake the execution of the construction of the Overbridge." అందువల్లే నాలుగవ ప్రణాళికలోనే మొదటి సంవత్సరంలోనే చేర్చాలని, తరువాత ముఖ్యమంత్రిగారు దాని ఇనాగురేషనుకు వస్తారని నేను ఆశిస్తున్నాను. మన ప్రభుత్వం వారు కేంద్రానికి తెలిపి యీ సంవత్సరంలోనే ప్రారంభించడానికి యత్నంచేయాలని కోరుతున్నాను. మంత్రాలయం రైల్వేస్టేషను దగ్గర రోడ్డుబ్రిడ్జి లేదని చాలాఏండ్లుగా యాజిటేషను వుంది. 55-56 సం.లోనే హైదరాబాదు ప్రభుత్వం ప్రపోజుచేస్తే అప్పటి ఆంధ్ర ప్రభుత్వం ఒప్పుకోలేదు కాని మొన్న మన ప్రభుత్వం, మైసూరు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంకూడా ఒప్పుకున్నట్లు తెలిసింది. 45 లక్షలు వెలవు చేయడానికి ఎస్టిమేటువేసి అందులో కేంద్రప్రభుత్వం మూడవ వంతు, మన ప్రభుత్వం మూడవ వంతు, మైసూరు ప్రభుత్వం మూడవవంతు ఖర్చు చేయడానికి ఒప్పుకొనడం జరిగింది. అందుకు మైసూరు ప్రభుత్వం నాందికూడా చేశారు. నగం

బ్రిడ్జి మన ప్రభుత్వం కట్టాలనీ, సగం బ్రిడ్జి మైసూరు ప్రభుత్వం కట్టాలనీ ఒప్పందం వుంది. కాబట్టి మన సగభాగం కూడా త్వరలోనే కట్టడానికి తత్వరితమైన ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను. 18 నెలలలో పూర్తిచేస్తామని మైసూరువారు చెప్పారు. కనుక మనవారు కూడా అంతకు యత్నించేస్తారని ఆశిస్తున్నాను. మాకు మైసూరు రాష్ట్రం బార్డరులో వుంది. రిసరు బార్డరులో యీ చివర కూర్చుంటే ఆ చివర ఆంతా చీకటిస్తుంది. అక్కడ విద్యుద్దీపాలు, పంపులు వుంటే మనవైపు గ్రామాలలో రహదారులు లేవు, వెలుతురు లేదు, పంపులు లేవు, ప్రొడక్షనులు లేవు. మొన్న ఒక స్కీము తయారుచేసి యిచ్చాము. రివరు బార్డరులోవుండే గ్రామాలకు విద్యుచ్ఛక్తి యివ్వాలని, పంపులద్వారా నీటిని వాడుకొనేట్లు చేస్తే రెండుకార్ల పంట పండించడానికి పవర్ సప్లయిచేస్తే గ్రోమోర్ ఫుడ్‌కు కూడా దోహదకారిగా వుంటుందని మేము అడిగాము. అయితే మనవారు ఏన్నెండుస్నర ఎప్పుడు రిటరన్ రావాలని నియమం పెట్టారు. రివర్ బార్డరు విలేజస్‌కు ఆ నియమం నుంచి ఎగ్జంప్షను యిచ్చినట్లయితే పంటలు పండించడానికి సహాయకారిగా వుంటుంది. అక్కడ రహదారులు కూడా లేవు. తుంగభద్ర ప్రాజెక్టు ఆయకట్టు పెచ్చింది కాని రోడ్లులు లేవు, మరమ్మతులు లేవు. ఆ గ్రామాలలో రైతులు పండించిన పంటలు బయటకు పంపి తగు ధరలు రాబట్టుకోడానికి రహదారులు చాలా అవసరం. అక్కడ ఆయకట్టు డెవలప్‌మెంటు క్రింద రహదారులకుకూడా డబ్బు కేటాయించాలని కోరుతున్నాను. ప్రొజెక్టెడ్ వాటర్ సప్లయి స్కీముక్రింద పంచాయతీ సమితులలో ఇలా పరిషత్తులలో డబ్బు యిస్తారని చెప్పారు. కాని, ఇంతవరకు వాటికి డబ్బు యివ్వలేదు. కొన్ని గ్రామాలలో కమిటెడ్ ఎక్స్‌పెన్సెస్ క్రింద పైపులు వేశారు. పెద్ద తుంబం, పెద్ద హరివాణం గ్రామాలలో—ఆదోని తాలూకాలో 25 వేల రూపాయల పరకు పైపులు యిచ్చారు. ఆ తరువాత స్కీము కంప్లీటు చేయకుండా ఆట్లాగే వుండిపోయింది. ప్రొజెక్టెడ్ వాటర్ సప్లయి స్కీముకు మిగతా డబ్బుకూడా యిచ్చినట్లయితే సెలవు చేసినడబ్బు సద్వినియోగం కావడానికి వీలుంటుంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మనమంతా మాట్లాడుతున్నాము, చూస్తున్నాము, వింటున్నాము. పొరపాట్లు జరిగాయి రీజినలు కమిటీగాని, మన ప్రభుత్వంగాని ఆ పొరపాట్లను సవరించుకొని, సక్రమంగా పండ్లు యిస్తామని బ్రహ్మానందరెడ్డిగారి ప్రభుత్వం, మెంబరులు అందరూ హామీ యిచ్చేటప్పుడు యీ తెలంగాణా ఉద్యమం విశాలాంధ్ర ఏర్పాటుచేయడంలోని ఉద్దేశాలకి వ్యతిరేకమవుతుంది. ఇది కేవలం రైటింగ్ హిస్టరీ దాక్కగానే వుంటుంది కాబట్టి విశాలాంధ్ర సక్రమంగా, చిరస్థాయిగా వుండేటట్లు హామీలను అమలుజేసినట్లయితే ఇంకా విశాలాంధ్ర పురోగమించడానికి అవకాశం వుంటుందని విశ్వసిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. వి. అప్పారావు (కాము): —అధ్యక్ష, చాలా విషపూరితమైన వాతావరణంలో విషాదకరమైన పరిస్థితిలో ఉన్నాము. ముఖ్యమంత్రిగారు వారి ముఖారి రాగంతో బడ్జెటును ప్రవేశపెట్టారు. ఇందులో వింతకాని విశేషంకాని ప్రత్యేకతకాని ప్రాధాన్యతకాని ఏమీ కనపడదు. ఒక విషయం తమకు తెలియనిది కాదు. ప్రజాస్వామ్యం దేశంలో వర్ధిల్లాలంటే ప్రజానురాగం పొందాలి. ప్రజానురాగం

పెంపొందాలంటే ప్రభుత్వంలో నిజాయతీ పెరగాలి. ఈనాడు అది మృగ్యం. ఈనాడు ప్రభుత్వం కేవలం బిజినెస్ మైండెడ్ అయిపోయింది. ఇది ప్రజాశీకా రాజ్యం తాలూకు ప్రభావం. ఈ పాపం పండిపోయింది. ఇక అది బద్దలుకాక తప్పదు. వాల్మీకి రామాయణంలో చెప్పారు. పతనాంత: సముత్కర్ష: మీదికి ఎగరడం క్రిందికి పడడంకోసం మాత్రమే. ప్రజాశీక పాపాలు పండిపోయాయి. ముఖ్యమంత్రిగారు కృష్ణా పుష్కరాలు సందర్భంలో ఒకసారి అన్నారు. రాజకీయాలలో పాపాలు చేస్తుంటామని అన్నారు. పాపాలే కాదు, మహా పాపాలు మన గవర్నమెంటులో జరుగుతున్నాయి. ఈ పాపాలు, మహాపాపాలు తెలుసుకోవడం కష్టం. రాజకీయాలలో జరిగే పాపాలు మాత్రం సాధారణంగా ఎవరూ పరిశోధించలేరు, పట్టుకోలేరు. అందరికీ కనిపించే పాపం కానీ పరిశ్రమ తడుముకోవడం. అది పాపం క్రిందరాదు. ఉత్తబెగ్గింగ్-కిరప్షన్ ఈజ్ నథింగ్ బట్ బెగింగ్. మానుషమైన వారు ఆ పని చేయలేరు. అమానుషమైన వారు, నికృష్టానికి దిగజారిన వారు ఇటువంటివి చేస్తారు. పాపం క్షమార్పణీయం కాదు. దేవుడు క్షమించడు. ఈనాడు అది బాగా ప్రబలమై పోయింది. తప్పుచేసిన వారిని శిక్షించకపోవడం పాపం. తప్పుచేసిన వారికి ప్రమోషన్ ఇవ్వడం మహాపాపం. అది మనరాజ్యంలో జరుగుతోంది. ఒప్పుచేసిన వారిని సమర్థించకపోవడం పాపం. ఒప్పుచేసిన వారిని శిక్షించడం మహాపాపం. అది మన రాజ్యంలో జరుగుతోంది. ప్రభుత్వంలో చెప్పింది చేయకపోవడం పాపం. చెప్పిన దానికి భిన్నంగా చేయడం మహాపాపం. అది మన రాజ్యంలో జరుగుతోంది. ఇదంతా ప్రజాశీకా రాజ్యం తాలూకు ప్రభావం. పాపం పండిపోయింది. ఇది ఏమైనా బద్దలుకాక తప్పదు. మనవారు పాపం ఎవో ఆలోచనలతో ధైర్యంతో ఉంటున్నారు ఈ సందర్భంలో వారికి హెచ్చరిక చేయదలచుకున్నాను. కాంగ్రెసు నాస్తి. ప్రజాశీకా పరిపాలనా నాస్తి. నాస్తి పర్మిట్-కోటా రాజ్, కంట్రోల్సు నాస్తి, కైంకర్యం నాస్తి, తస్మాత్ జాగ్రత్త. జాగ్రత్త అని మనవిచేయదలచుకున్నాను. ఈ సందర్భంలో వారు చేసేపనికి చెప్పే మాటలకు ఊహించే ఊహలకు ఎక్కడా సందర్భం కనబడదు. భర్తృహరి ఒకసారి అన్నాడు. కూర్చు ప్రియురెవ్వతో ముద్దు గుమ్మలతోను ఒకనితో కూడి భాషింతురొక్కనరుని చూతురు వేరొక్కని దలతురు—అన్నాడు. మన ప్రభుత్వం మనస్సు కూడా ఆ ముద్దుగుమ్మల మాదిరే ఉన్నది. ఒకటి ఊహిస్తారు, ఒకటి చెబుతారు, ఒకటి ప్రకటిస్తారు, మరొకటి చేస్తారు. ఇటువంటివి ఉంటే ఈ రాజ్యం ఏమి బాగుపడుతుంది. ఏమి నడుస్తుంది. ఏమి పురోగమిస్తుంది. ఈ పాపం బద్దలు కాకతప్పదు. ప్రస్తుతం ఈనాడు మనలను ఎదుర్కొనే తీవ్రమైన సమస్య తెలంగాణా ఉద్యమం. చాలా హృదయ విదారకమైన పరిస్థితి, విషాదకరమైన పరిస్థితి. ఒక ప్రక్క ఉత్తరాంధ్ర ఉద్యమం. మరొక వంక రాయలసీమ ఆందోళన. మరొక వంక తెలంగాణా విప్లవం. ఇవన్నీ చూస్తుంటే ఆంధ్ర మాత తాలూకు నికృష్ట శిథిలావస్థ, జీర్ణావస్థ చూస్తుంటే ఈనాడు ఐశ్వర్య పోతవగారు బ్రతికి ఉంటే 'కాయిక కంటి వీరు వసుగట్టు పయింబడి ఏం ఏడ్చెదో' అని ఆంధ్ర మాతను ఉద్దేశించి మాట్లాడి ఉండేవారేమో. ఈనాడు శ్రీనాథుడే బ్రతికి ఉంటే తిరిపెమునకు ఇద్దరాంధ్ర భరమేలా గంగ విడువని పార్వతి దానో అన్నట్లు ఈ తడుక్కు తిరగడానికి 517 కోట్ల రూపాయలు అప్పు పుట్టుకోవడం కోసం ప్రత్యేక తెలంగాణా ఎందుకు అనే వాడేమో.

ఇటువంటి పరిస్థితులలో ఆంధ్ర మాత తాలూకు వ్యవహారం ఎట్లా ఉందంటే ఒక ప్రక్క ఉత్తరాంధ్ర చెంగు పట్టుకుని లాగుతూంటే మరొక పంక రాయలసీమ కొంగు లాగుతూంటే తెలంగాణా కంఠం నొక్కుతూంటే ఆంధ్ర మాత కృశించి క్రుంగిపోయి ధూళి దూసరమై ధూమ జాల నిబద్ధమైన అగ్నిప్రభవలె ఆంధ్ర మాత కనబడుతోంది. ఇటువంటి పరిస్థితులలో ముఖ్యమంత్రిగారి పరిస్థితి ఎట్లా ఉందంటే నిర్గమద్వార శూన్యంబైన మందిరంబులో వెడలెడు పాటవంబు చాలక చిక్కువడు కీటకంబు చందంబున కొట్టుమిట్టాడుతున్నారు. ఈ ఆంధ్ర తెలంగాణా ఉద్యమం క్రొత్తది కాదు. పూర్వం ఒకప్పుడు ఇట్లా జరిగింది. అనాడు సురాసురులకు మధ్య సముద్రం మర్దించినప్పుడు ఏర్పడ్డ పరిస్థితులే ఈనాడు ఏర్పడ్డాయి. శేష లాంధ్రలో కాంగ్రెసు సాగరాన్ని మర్దించినప్పుడు ఈనాటి పరిస్థితులే ఉత్పన్నం ఐనవి. అనాడు క్షీర సాగర మధనంలో లక్ష్మీదేవి పుట్టింది. నాకు కావాలని ఒక మహానుభావుడు తీసుకు పోయాడు. ఐరావతం వస్తే మరొకరు పట్టుకుపోయారు. కామధేనువు వస్తే మరొకరు పట్టుకుపోయారు. కాంగ్రెసు సాగర మధనంలో ముఖ్యమంత్రి కావాలన్నారు ఒకరు. దాని వెనుక పుట్టింది అయోధ్య, సయోధ్య. వాటిని దేశం మీద వదలి పెట్టింది అన్నారు. తరువాత తెలంగాణా ఆంధ్ర ఉద్యమం వచ్చింది. దీనిని దేశం మీద వదలిపెట్టారు. అనాడు అమృతాన్ని పంచడానికి మహావిష్ణువు జగన్మోహిని అవతారం ఎత్తారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు జగన్మోహిని అవతారంలో ఉన్నారు. ఆ జగన్మోహిని పరిస్థితి వేరు. ఈ జగన్మోహిని పరిస్థితి వేరు. ఆమెది ఎక్స్‌టర్నల్ నగుల్. ఈ జగన్మోహినిది ఇంటర్నల్ నగుల్. ఆ జగన్మోహిని ధైర్య సాహసాలతో వ్యవహరించింది. ఈ జగన్మోహిని అంత ధైర్య సాహసాలతో వ్యవహరించడానికి వీలులేదు. చాలా ప్రమాదమైన పరిస్థితి వచ్చింది. జగన్మోహిని అవతారంలో విష్ణువు చాలా సునితంగా వ్యవహరించాడు. బట్ అఫర్ జగన్మోహిని ట్రిక్‌జం ప్లే చేయడానికి వీలులేదు. ఆ జగన్మోహినికి అవకాశం చిక్కింది. హిట్లరిజం పట్టుకుందామంటే ప్రజాస్వామ్యం కాబట్టి వీలులేదు. సి. వి. కె. రావుగారు చెప్పినట్లు ముఖ్యమంత్రిగారి సర్ప్ ఎక్జాషన్ చేయాలి కాని దురాహ్యం. ఇటువంటి పరిస్థితులలో కొంచెం ప్రశాంతంగా ఓర్పుతో నేర్పుతో వ్యవహరించుకొని మన తాలూకు లక్ష్యం సాధించుకోవాలి. అది ఏమైనా ఒకటి సత్యం. తెలంగాణాకు అన్యాయం జరగడం వాస్తవం. దానిని సరిదిద్దకపోతే ప్రభుత్వం మనజాలదు. ఎంత మాత్రం క్షమించడానికి లేదు. దానికి మార్గాలు తక్షణమే అన్వేషించాలి. అది ఒక్కటే గత్యంతరం. ఇటువంటి పరిస్థితులలో దీనిని ఎట్లా పరిష్కారం చేయాలనేది ప్రధానమైన సమస్య. ప్రత్యేక తెలంగాణా అని ఆంధ్ర రాష్ట్రాన్ని శిధిలం చేయడం ఉమార్షణీయం కాదు, హర్షణీయం కాదు, సమర్థనీయం కాదు. తెలంగాణా తాలూకు హక్కులు కోసం ఎంత పని ఐనా చేయాలి. దీనికి మార్గం ఆలోచించాలి. ఎవో ఉద్యోగాలవల్ల రబ్బు ఖర్చు చేసినందువల్ల ఈ సమస్య పరిష్కారం కాదు. దీనికి వెనుక చాలా శక్తులున్నాయి. ఆ శక్తులు అన్నీ సమర్థించుకొనడం శేష లేకపోయింది. రాజకీయాలలో పాపాలు చాలామంది చేస్తారు. ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ఒక పాపం చేసాడు. అర్థంటైనా, ఈ పాపం చేసారని ఊహించి ఉంటారో లేదో కాని ఇంత ఉద్యమం జరిగిన తరువాత ఊహించి ఉంటారనే అనుకుంటాము. ది సీక్రెట్ ఆఫ్ గర్ల్స్

మెంట్ లైన్ ఇన్ ఛూజింగ్ ది రైట్ మినిస్టర్స్. కాని అది జరుగలేదు. ఈ మహా పాపం ఆయన చేసాడు. దాని ఫలితం ఆయన అనుభసిస్తున్నాడు. పాపం అనే నేను ఊహిస్తున్నాను. ఈ పాపాన్ని సవరించుకోవాలంటే రాజకీయ శక్తులన్నీ కూడకట్టుకుని పోవాలంటే ఒక్కటే మార్గం. మనకు ముఖ్యమంత్రులుగా చేసినవారు ముగ్గురున్నారు. వారిలో ఇద్దరు అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షపదవి చేసినవారు. ఇక పోన ముఖ్యమంత్రిగారున్నారు. వారు ముగ్గురు కాక తెలంగాణాకు సంబంధించి ఈనాడు మంత్రిమండలిలో సమర్థులు, యోగ్యులు, అర్హులు, ప్రాజ్ఞులు ఐన వి. వి రాజు గారి వంటి వారు ఒకరు, ప్రతిపక్ష నాయకులైన లచ్చన్న గారు—ఈ ఐదుగురు కూర్చుని తక్షణమే ఈ సమస్య పరిష్కారం చేసుకోకపోతే ప్రమాదం. ఇంక మనం ఎన్ని అనుకున్నా సరే కార్చిచ్చు ఆగదు. ఈ కార్చిచ్చు ఆరాలంటే శాశ్వత పరిష్కారం జరగాలంటేమాత్రం ఆ రాజకీయశక్తులను ముందుగా ఆరికట్టాలి. దీనిని సరిదిద్దుకోలేకపోతే చాలా ప్రమాదకరమైన పరిస్థితి వస్తుంది. ఇందాక మనవి చేసినట్లు సాగరమథనంలో వచ్చిన మంత్రిపదవులను పుచ్చుకొనడానికి తయారయినవారు హాలాహలం వచ్చినప్పుడు ఎవరిమట్టుకు వారు ఇంటికి వెళ్లిపోయారు కుషన్ చైర్స్ మీద కూర్చున్నారు. ఇదీ వచ్చిన ప్రమాదం. తెలంగాణా ఉద్యమం గురించి మాట్లాడినవి వినడానికి హృదయవిదారంగా వున్నవి. వారు చెప్పిన సలహాలు ఎంత వరకు ఆచరణీయమో చెప్పలేను. కాని సాధ్యమైనంతమట్టుకు శీఘ్ర కాలంలోనే ముఖ్యమంత్రిగారు పరిష్కారమార్గం చూడకపోతే చాలా ప్రమాదమైన పరిస్థితి వస్తుంది. ఇంకొక విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. విశాఖపట్నం జిల్లా గురించి అనేకసార్లు చెప్పాను. నేను మొట్టమొదట మనవిచేసినట్లు ప్రభుత్వం చెప్పిన దానికి ఆమలుపరచిన దానికి ఎక్కడా సంబంధం లేదు. విశాఖపట్నం జిల్లాలో నాలుగవ సంవత్సరం కరువు నడుస్తున్నది. త్రాగడానికి నీరులేదు. తినడానికి తిండి లేదు. దుర్భరమైన దౌర్భాగ్య పరిస్థితిలో ప్రజలు వున్నారు ఈ విషయాన్ని రెవెన్యూ మినిస్టరుగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రొక్యూర్‌మెంటు పద్ధతి చాలా దారుణంగా వుంది. దీనిని తక్షణమే ఆపుచేయకపోతే తెలంగాణా కంటె పెద్ద విప్లవం వస్తుందని మనవిచేస్తున్నాను. గోదావరి నీటిని తక్షణమే విశాఖపట్నానికి తరలించి విశాఖపట్నంలో ఉన్నటువంటి తాటిపూడి రిజర్వాయరును ఇరిగేషను ప్రాజెక్టు క్రింద డిక్లేరు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మూడు సంవత్సరాల నుంచి పంటలు లేకుండా పోయిన రైతులకు తక్షణమే రెమిషను ఇవ్వడం, తరువాత వారికి కానలసిన విత్తనాలు వగైరాల సదుపాయాలకోసం వెంటనే ప్రభుత్వం ఆసుకోక పోతే విశాఖపట్నంలో విషమ పరిస్థితి వస్తుందని మనవిచేస్తున్నాను. చాలా విషయా లున్నాయి చెప్పడానికిగాని కాని, మీరు టైము యివ్వరు. అందుచేత కలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. నారాయణస్వామి :—అధ్యక్ష, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెటును సమర్థిస్తూ నా ప్రాంతాలకు సంబంధించినటువంటి కొన్ని సూచనలు చేయ దలచాను. నెల్లూరు జిల్లాలో ఈ సంవత్సరం డెల్టా ప్రాంతమే వర్షాలు లేని కారణం చేత సక్రమంగా వ్యవసాయంపని జరగలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మీరు ఒక నిముషం కూర్చోండి. I have to announce to the House that the hon. Speaker has taken a decision that whatever references were made on the disturbance caused here inside the premises of the House should be expunged. And, therefore, they are expunged. The Press also will kindly note it.

శ్రీ సి. వి. కె. రావు :—అంతానా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—హౌసులో రిఫరెన్సు ఏమి చేసినామో అన్నీ ఎక్స్‌పంజ్ చేయటం అయినది.

శ్రీ కె. నారాయణస్వామి (పొదిలి) :—డెల్టా ప్రాంతాలలో కూడా సక్రమమైన ఆదనులో పైరులు వేయడం కానందువల్ల సక్రమమైన పంట లేకుండా పోయింది. మెట్ట ప్రాంతాలలో బొత్తిగా ప్రజలు లేని కారణంచేత ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో మెట్ట ప్రాంతాలైన సూళ్ళూరుపేట, గూడూరు ప్రాంతాలు, దర్శి, పొదిలి, కనిగిరి తాలూకాలలో పంటలు లేవు. మనం మార్చినెలలో వున్నాం. ఇప్పుడే గ్రామాలలో త్రాగడానికి నీళ్ళు లేకుండా యిబ్బంది పడుతున్నారు. దీని గురించి కలెక్టరుగారికి యెన్నో పర్యాయాలు నివేదించడం జరిగింది. పోయిన సంవత్సరంకూడా సరియైన వర్షాలు లేకపోవడంవల్ల బావులలో నీరులేదు. మోట బావులలో వర్షాలు లేక నీరులేని కారణంచేత పైరులు పండడానికి అవకాశం లేదు. ఇప్పటికి ఎన్నో దఫాలు మంత్రి వర్యులకు అసెంబ్లీలో చెప్పినా డ్రిల్లింగ్ ఎక్విప్మెంట్ సప్లయి చేస్తున్నామని చెప్పారు. ఇంతవరకు ఎక్కడా కూడా వాటిని ఉపయోగించిన సందర్భం కనిపించడం లేదు. ఇప్పటికైనా సరే త్వరలోనే డీప్ డ్రిల్లింగ్ ఎక్విప్మెంట్ పంపించి మెట్ట ప్రాంతాలలో బావులను వ్యవసాయానికి ఉపయోగపడేటట్లు చేయాలి. వచ్చే సంవత్సరంలో నయినా బావులకు ఎలక్ట్రిసిటీ అందించాలని కోరుతున్నాను. పొదిలి ప్రాంతంలో మంచినీటి బావులలో ఫ్లోరిన్ అనే విషపదార్థం ఉన్నది. దానిని త్రాగినందువల్ల 25 సంవత్సరాల వయసునుంచి జాయింట్సు అన్నీ బిగుసుకుపోవడం జరిగి ఎందుకూ ఉపయోగం లేకుండాపోతున్నారు. విషపదార్థం గురించి 30–40 సంవత్సరాల క్రింతం తెలుసుకున్న తరువాత కూడా స్వతంత్రం వచ్చిన 20 సంవత్సరాల తరవాతయినా విషపదార్థం లేని నీటిని అందించలేని పరిస్థితిలో ఉన్నాం. ఆ జబ్బు మనిషిని ఆసుపత్రిలో చేర్చిన తరువాత వైద్యం కూడా పని చేయడం లేదని డాక్టర్సు ఆ రోగులను యింటికి పంపిస్తున్నారు. వైద్య శాస్త్రం యింత అభివృద్ధి సాధించిన తరువాత ఈ జబ్బు బాగుపడదని తెలిసి కూడా...

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—బాధ్యత గలిగిన మినిస్టర్సు ఒక్క రామస్వామి గారే హాజరై ఉన్నారు. మరి కొంత మంది మంత్రులు హాజరు కావాలి.

శ్రీ టి. ఎన్. మూర్తి :—రెండున్నర గంటలవరకు కూర్చుంటామని చెప్పి మంత్రులు హాజరుకాకపోవడం బాగు లేదు. నోట్ చేసుకోకపోతే మాట్లాడి ప్రయోజనం ఏమిటి?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—వస్తారు.

శ్రీ కె. గోవిందరావు :—వారందరు వచ్చేవరకు అడ్జర్న్ చేయండి.

Sri P. Subbiah :—Some Minister should take down the notes and then reply. Every hon. Member who is speaking will anticipate some reply.

Mr. Deputy Speaker :— I will find out whether they are there or not.

(శ్రీ కె. నారాయణస్వామి :—వైద్యము చేసి బాగు చేయడానికి మార్గము వీలులేని జబ్బు ఈ నీటివల్ల వస్తున్నదని తెలిసిన తరువాత మంచి నీరు సప్లై చేయాలని ఎన్ని సార్లు represent చేసినప్పటికి ప్రభుత్వము గమనించకుండా వున్నది అంటే చాల అక్రమమని చెప్పవలసివుంటుంది. ఫ్లోరిన్ లేని నీటిని ఆ ప్రాంత ప్రజలకు ఈ సంవత్సరమైనా అందించడానికి మార్గము ఆలోచించాలని మనవి చేస్తున్నాను. చాల ప్రాంతాలలో రోడ్సు లేకపోవడము అట్లా వుండగా, వాగులు, వంకలపైన బ్రిడ్జీలు లేకపోవడము వల్ల వర్షాకాలములో 2, 3 రోజులు కూడ ప్రయాణాలు చేయలేని పరిస్థితి ఏర్పడుతున్నది. ఒంగోలు, కర్నూలు రోడ్డుపైన మూసినది వుంది. వర్షాకాలములో కనీసము 5,6 రోజులైనా సరే traffic నిలిచి పోతుంది. 2,3 సార్లు estimates తయారు చేసికూడ నిలిచిపోయినది. ఈ ఏడు కూడ ఈ బ్రిడ్జికి ఈ బడ్జెటులో ప్రొవిజను కల్పించడము లేదు. ఒకసారి అసెంబ్లీలో ప్రశ్న వేస్తే ఈ సంవత్సరం పూర్తి చేస్తాము అని చెప్పారు కనీసము ఈ ఏడు అయినా పూర్తి చెయించాలని కోరుతున్నాను. మెట్ట ప్రాంతాలకు electricity వచ్చేటట్లుగా చూడలని కోరుచున్నాను.

(శ్రీ ధనేంకుల నరసింహం (ఉదయగిరి) :—అధ్యక్ష, ఈ బడ్జెటును వ్యతిరేకిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత తెలంగాణా, రాయలసీమ, ఉత్తర సర్కారులు అనే పేరుతో ప్రతిపాదనలు తీసుకొనిరావడము, మన రాష్ట్రాన్ని విభజించి పరిపాలన చేసే విధానము చూస్తే బ్రిటిష్‌వారి కంటె మనవారు ఏమీ తీసిపోవడము లేదని బుజువు అవుతున్నది. పేదరికాన్ని పోగొట్టడానికి ఈనాటివరకు చర్యలు తీసుకొనలేదు ఈ జరిగిన లోటు పాట్లకు శాసన సభ్యులందరూ జవాబుదార వహించవలసి వుంటుందని కాంగ్రెసు సభ్యులు చెప్పడము చాల హాస్యాస్పదము. పేదరికము వున్నచోట సరిదిద్దడానికి ప్రయత్నం చేసి వుంటే ఈనాడు ఆంధ్ర, తెలంగాణా అని అభిప్రాయాలు తల ఎత్తి వుండేవి కావు. పాలకుల అసమర్థతవల్ల ఈ విభేదాలు తలఎత్తినవి, తెలుగు ప్రజలు కొట్లాడుకోవలసిన పరిస్థితి ఈ ప్రభుత్వమే కల్పించినదని చెప్పడానికి సాహసిస్తున్నాను. స్వతంత్ర పార్టి ప్రణాళికలకు విరుద్ధమని, అభ్యుదయానికి విరుద్ధమని, సామ్యవాదానికి విరుద్ధమని చెప్పి ముందుకు వస్తున్నారు. కాని తలకు మించిన ప్రణాళికలు పేసుకోవద్దని మాత్రమే స్వతంత్ర పార్టి చెబుతున్నది. అసలు ప్రణాళికలు వద్దు అని చెప్పడములేదు. ఈ ప్రణాళికలు నిర్వహించడానికి తగిన సత్తా, సామర్థ్యము ప్రభుత్వానికి లేనప్పుడు ప్రతిపక్షాలు నుంచి వచ్చే నిర్దుష్టమైన సలహాలు ప్రభుత్వము వినకుండా పోతున్నది అంటే ఏమి అనుకోవాలో అర్థము కాకుండా వున్నది. ఈ దేశములో కావలసినంత సంపద వున్నది. కృష్ణా, గోదావరి, తుంగభద్రా మొదలైన నదులున్నవి. అవసరమైనధనాన్ని సేకరించడానికి అనేక మార్గాలు మన రాష్ట్రములో వున్నవి. వాటి

పైపు ప్రభుత్వము వెళ్ళడములేదు. వ్యక్తుల రక్షణకు ప్రభుత్వము ప్రయత్నము చేస్తున్నది కాని ప్రజల అభ్యుదయానికి కృషి చేసే పరిస్థితిలో లేదు. ప్రొహిబిషన్‌ను ఎత్తివేయాలని ప్రతిపక్షాలు సూచిస్తున్నప్పటికి ప్రభుత్వ పక్ష సభ్యులు అవహేళనచేస్తూ ఇంకా సమర్థిస్తున్నారంటే ప్రభుత్వపక్షము విపేరము కల్గివున్నదా అనేది ఆలోచించవలసివుంటుంది. Prohibition ని scrap చేస్తే సంవత్సరానికి సుమారు 20 కోట్లవరకు రావచ్చు. గిన్నులు నడిపేవారు అందరూ ధనవంతులే. వేలము వేసినందువల్ల ఆనేకకోట్ల రూపాయలు సంపాదించడానికి అవకాశము వున్నప్పుడు ఈ సూచనలను ప్రభుత్వము ఎందుకు గ్రహించడము లేదు? జిల్లాపరిషత్తులు పంచాయతీ సమితులు దేశాన్ని దివాలా తీయిస్తున్నవి. అప్రతిష్టపాలు చేస్తున్నవి అని బుజువు ఆయిన తరువాత ఎందుకు వాటిని రద్దుచేయరు? దానిద్వారా వచ్చే డబ్బును ఎందుకు మిగుల్చుకోరు? దేశములో వున్న పేదరికాన్ని పోగొట్టడానికి ఎందుకు ప్రయత్నము చేయరు? ధనము ఆర్జించడానికి అవకాశములేకాదు. ప్రభుత్వము యొక్క మొండితనము ప్రభుత్వ పక్షమువారు చేసే వితండవాదము ఈ దేశములో అభిప్రాయభేదాలు రావడానికి కారణమైనది. ప్రభుత్వపక్షము చేస్తున్న లోటుపాట్లకు ప్రతిపక్షము సమాధానము చెప్పుకోవలసిన అవసరము వున్నదా? ఈనాడు తెలుగుజాతి చిన్నా భిన్నమైపోయి ఇతర రాష్ట్రాలలో అవహేళన కావలసిన పరిస్థితి ఏమి కల్గినది. ఇరుగు పొరుగున కాపురాలు చేసే దానికి, సహకరించు కోడానికి. అన్నదమ్ములుగా మసలడానికి వున్న అవకాశాలు దూరము కావలసిన ఆపసరము ఎందుకు పెచ్చినది? ఎవరో మంత్రులుగా వుండి, పరిపాలనలో జరిగిన లోటు పాట్లకు విశాలాంధ్రను విచ్ఛిత్తి చేసుకోవలసిన అవసరము వున్నదా విడి పోవలసిన అవసరము వున్నదా? ఒకరిని ఒకరము ద్వేషించు కోవలసిన అవసరము వున్నదా? ఆసియా ఖండములోని మలయా, జావా, డచ్చి, ఈస్టు ఇండీస్ దీవులు, బర్మా మొదలైన దేశాలలో బౌద్ధ సిద్ధాంతాలను శాంతి ప్రచారమును నాగార్జునాచార్యుని శిష్యగణము చేసినది. అటు వంటి తెలుగు ప్రజలు స్వరాష్ట్రములో శాంతిని స్థాపించు కోడానికి తట పటా యిస్తున్నారంటే ఏమి అనుకోవాలో అర్థము కాపడము లేదు.

శ్రీ ఇ. వాడవల్లి (తాళ్లరేవు):—అధ్యక్ష, ఈబడ్జెటును బలపరుస్తున్నాను. మనరాష్ట్రములో ఈ మధ్య చెలరేగిన అల్లర్లు గురించి మనవి చేయాలను కుంటున్నాను ఆంధ్రప్రదేశ్ అనే పేరుతో రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకొన్నాము. ఆంధ్ర, తెలంగాణా అనే భేదాభి ప్రాయాలు రావడము, అనేక మంది ఆస్తులకు నష్టము కల్గడము, కొంత మందిని కాల్చడము జరిగినది. ఇట్టి సందర్భంలో మొట్ట మొదటగా ఆంధ్రప్రదేశ్ అనే పేరుతో ప్రకటించబడడం చేతను అనేక సంబంధాలుకూడా యిక్కడ ఏర్పాటు చేసుకున్నారు. అంటే వారి బంధుకోటికూడా అంతా రెండు ప్రాంతాలలోను ఉన్నారు. భార్య ఆంధ్రా అయితే భర్త తెలంగాణా, భర్త ఆంధ్రా అయితే భార్య తెలంగాణా ఇలాంటి సంబంధాలుకూడా వున్నాయి. తెగతెంపులు ఎట్లా తేలుతాయో తెలవడం లేదు. మొట్టమొదట 34 కోట్లు సుమారు వరకు ఖర్చు పెట్టాలంటున్నారు. అధమ స్థితిలో ఉండే మెనుకబడేటటువంటి ఈ ప్రాంతాలలో ఖర్చుపెట్టడానికి తగిన అవకాశాలు ఉంటే ఖర్చు పెట్టవచ్చును. తప్పలేదు. అలాగే దేశంలోనున్న అన్ని ప్రాంతాలలో

కూడా ఎక్కడైతే వెనుకబడిన ప్రాంతాలున్నాయో అక్కడకూడా అందరికొరకూ ఖర్చు పెట్టవచ్చును. అందుపల్ల తప్పులేదు. తెలంగాణా రీజియనల్ కమిటీ అని ఒకటి వుంది. అది చిరకాలంగా పనిచేస్తూవుంది, అది పనిచేయడంలో ఎంతవరకు అది నిమ్నజాతుల సంక్షేమానికి పనిచేస్తూవుందో అనేది ఒకసారి తెల్సుకోవాలని నేనను కుంటున్నాను. 34 కోట్ల రూపాయలు కేటాయించి ఖర్చుపెట్టే డబ్బుతో తెలంగాణా నిమ్నజాతులకు ఏ రూపంలో ఖర్చు పెడుతున్నారని నేను అడగదల్చుకున్నాను. అయితే ఈ తెలంగాణాలో వుండే పట్టణాలలో వుండే నిమ్నజాతుల వారు తప్ప గ్రామాలలోవున్న నిమ్నజాతులు ఏ విధంగాకూడా అభివృద్ధిలోనికి చెప్పవలసినస్తుంది. వారు పూరిగుడిసెలలో వుండివుంటూ పెద్దపెద్ద భూస్వాముల దగ్గరికి కానివ్వండి. మిగతా ప్రజల దగ్గరికి కానివ్వండి వెళ్లి వొంగివొంగి సలాములు పెట్టి కష్టపడి పని చేసినప్పటికినీ తినడానికి తిండి, కట్టడానికి బట్ట యివ్వలేని స్థితిలోవున్నారు. వారిని కూలి అడిగితే కొడుతూవున్నారు, బాధ పెడుతున్నారు, కాలుస్తున్నారుకూడాను. ఈ తెలంగాణా గొడవలకు ముందే మీ కందరకూ తెలుసును. వారిని చాలా హింసించారు, ఆడవారిని కూడా గుడ్డలు యిప్పించి వారిని బాధలుపెట్టి తిట్టిన సంగతులు అనేక రిపోర్టులు వచ్చాయి. ఈ నిమ్నజాతులు ఏ విధంగా బాధపడుతుంటే తెలంగాణా ప్రాంతమునకు యిచ్చే ఈ కేటాయించిన 34 కోట్లలో ఏదో 14 పెర్సెంటో, 12 పెర్సెంటో వాళ్ళకు తప్పనిసరిగా కేటాయించి వాళ్ళకు ఖర్చు పెట్టవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వుంటుందనీ, ఏదో తెలంగాణాకు విడిచిపెట్టాము, వారి యిష్టానుసారంగా ఖర్చు పెట్టుకుంటారని అనడానికి వీలులేదని నేను మనవిచేస్తున్నాను. అయితే తెలంగాణా ఏరియాలో పెద్దపెద్ద పట్టణాలుంటే నిమ్నజాతుల వారు ఏదో ఫర్లెటి గ్రామాలలోకి వెళ్లడం, ఏదో లెజిస్లేటివ్ కౌన్సిలుకో, లేకపోతే ఎసెంబ్లీకో లేకపోతే యింకొదానికో ఉద్యోగాలు సంపాదించుకోవడం, తరువాత ఇక్కడకూర్చొని హాయిగా కాలం గడపడం కొంతవరకు వుంటుందన్న మాట వాస్తవమై వుండవచ్చు కాని గ్రామాలలో మాత్రం అనేక గ్రామాలలోవి వాళ్లకు తినడానికి తిండిలేదు కట్టడానికి బట్టకూడా లేదు. కష్టపడినప్పటికినీ ఫలితాలుకూడా వాళ్లకు దక్కడంలేదని నేను చెప్పేమాట యధార్థం అవునోకాదో పరిశీలన చేసి అన్ని గ్రామాలలోవుంచే వాళ్లందరికీ యిళ్ళవున్నాయో, వాళ్లకు ఎంత ఆస్తులున్నాయో, వాళ్ళ ఆస్తులేవిధంగా దోపిడి చేయబడుతున్నాయో ఆ విషయాలన్నిటిని కూడా వివరంగా పరిశీలించి ఒక రిపోర్టు తయారుచేయవలసిందిగా ఈ రీజియనల్ కమిటీ వారికి నేను మనవిచేస్తున్నాను. ఇట్టి నిమ్నజాతుల వారి పరిస్థితినంతా గమనించి వారి పరిస్థితిని బాగుచేసేదానికి, వారి safeguards ను కాపాడేదానికిగాను వారికివ్వవలసిన పన్ను యివ్వాలని కోరుతున్నాను. నేను నా కళ్లదేవు నియోజకవర్గంలో 50 గ్రామాలున్నాయి. ఆ 50 గ్రామాలలోను 25 గ్రామాలకు అసలు electricity supply యింకా యివ్వడం లేదు. కొంగోడు స్కీము అని ఒక స్కీమువుంది. అది 6 సంవత్సరాల క్రితమో, 7 సంవత్సరాల క్రితమో దానిని శాంక్షన్ చేశారు. కాని ఈ 7 సంవత్సరాల మంచి కూడా ఒక గ్రామానికికూడా electricity ఇవ్వలేదు. అంతేకాక శ్రీలోళ్ళు, కానుంపాడు, మంకన్నపాలెం, చేదువాడ గ్రామాలకుకూడా electricity లేదు. ఇదికాక అద్దంకి 14 గ్రామాలలో మూలమాదిగ వీటిలో electricity లేదు. అయితే వున్న ఈ

50 గ్రామాలలో యిన్ని గ్రామాలు లెక్క చెప్తున్నాడయ్యా అంటే ఇన్ని గ్రామాలకు electricity ఎందుకు యివ్వకూడదు? ఒక్కో గ్రామానికి రెండేసి మూడేసి హామ్ లెట్సు వుంటే ఈ electricity యే లేకుండావుంది. చాలా దుర్భరస్థితిలో వుంది. కనుక వాటి schemes sanction అయిన్నప్పటికిన్నీ ఏ కారణంచేతను overlook చేస్తున్నారు కనుక యిది గమనించి వాటికి న్యాయం కలుగచేసేటట్లు చేస్తారని కోరుతున్నాను. మాకు ఏటిగట్టు canal అని ఒకటి వుంది. అది 90 సంవత్సరాల క్రితం ఆ కాల్వ త్రవ్వించారు. అప్పుడుండే ఆయకట్టును బట్టి ఆ కాలవలో ప్రవహించే నీరు సరిపోయేటట్లు త్రవ్వించారు. అపుడది సరిపోయేది. ఇప్పుడు అదనంగా కోరంగి, మల్లవరం, పత్తిగొంది గ్రామాలకు, సముద్రం నెనుకకుచెల్లి అచ్చటి భూమి పెరుగుటచేతను, అదనంగా యింకా ఆ కాలువక్రింద ఆయకట్టు 14 వేల ఎకరాల భూమి సాగుకు వచ్చింది. 90 సంవత్సరాల క్రితం త్రవ్వించిన కాలవనీరు యింకా అదనంగా 14 వేల ఎకరాలకూ సరిపోయే పరిస్థితిలేదు. అదనంగా, అందువల్ల, ఇంకొకకాల్వ త్రవ్వించాలి, లేకపోతే ఈ కాలువను వెడల్పుచేసి అదనంగా యింకా ఎక్కువ నీరైనా అందులో పారేటట్లుచేసి రైతులకు సరఫరా చేసినట్లయితే వారు యింకా ఎక్కువ పంట పండించడానికి రైతులకు అనుకూలంగా వుంటుంది. ఆ విధంగా సహాయం చేస్తారని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపురం) :- అధ్యక్ష, ఈ రోజు దురదృష్టవశాత్తు ఒకే భాష మాట్లాడేటటువంటి, ఒకే జాతి విద్దలమైనటువంటి తెలుగు పిల్లల మధ్య ఈ తగాదాలు రావడం జరిగింది. ఇది చాలా దురదృష్టకరమైనటువంటి విషయం. గాంధీగారుకూడా భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడితే ఎక్కడో వేర్వేరు రాష్ట్రాలలో వున్నటువంటి ఒకే భాష మాట్లాడేటటువంటి ప్రజానీకమంతా ఒకేచోట చేరి వారి వారి భాష సర్వతోముఖాభివృద్ధి పొందేదానికిని, అంతేకాకుండా రాష్ట్రంలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు సమైక్యంగా నెరవేర్చుకొని అభివృద్ధి కావడానికి అవకాశం వుంటుంది అనేటటువంటి దృష్టితోనే భాషాప్రయుక్త రాష్ట్రాలు కావాలని అందరూ కోరారు. ఆ చరిత్ర ఎంతో త్యాగంతో కూడినటువంటిది. భాషాప్రయుక్త రాష్ట్రాల చరిత్రే ఎన్నో త్యాగాలతో కూడినది అందులో ఆంధ్రులు ముందునిల్చి దానిని సాధించుకోడానికి ఎన్నో త్యాగాలు చేశారు. కాని దురదృష్టవశాత్తు మొన్న December Sessions లోనే మరొక 5 సంవత్సరాలు తెలంగాణాకు యిచ్చినటువంటి హామీలను అమలు జరుపాలి అనేటటువంటి నిర్ణయం ఏకోన్ముఖంగా తీసుకున్నప్పటికికూడా తరువాత జరిగినటువంటి అల్లరులు చూస్తే చాలా దురదృష్టకరమైనటువంటిదిగా భావించవలసిన పరిస్థితి ఏర్పడింది. కాని ఈ అల్లర్లకు కారకులైనటువంటివారు ఎక్కడున్నారు? ఏమిటి? అనేటటువంటిదానిని మనం యింత మంది బలగాన్ని C I. D. వారిని వుంచుకొనిగూడా వారినివట్టి సకాలంలో శిక్షించి వాటిని, అణచేటటువంటి పద్ధతి అనుసరించకపోవడమనేటటువంటిది జరుగుతున్నది. ఎన్నో చట్టాలున్నాయి. Preventive Detention చట్టం మొదలైనవి వున్నప్పటికీకూడాను వాటినికూడా వినియోగించకుండా కొంత పక్షపాతవైఖరిని చూపించడం చాలా దురదృష్టకరమైన పరిస్థితి అని భావించవలసి వస్తుంది. మనం గాంధీగారి శాంతియుత పద్ధతులద్వారా దేశాన్ని పునర్నిర్మించుకోవాలి అన్నా మా ఏ గాంధీజీ నాయకత్వంలో అయితే స్వాతంత్ర్యాన్ని స్థాపించు

కొన్నటువంటి దానిని పదిలపరచుకోవాలని మనం భావించామో ఆ గాంధీగారిని ఎన్నికలలలో మాత్రమే అవసరమైనప్పుడు ఉపయోగించుకోడమే జరుగుతూ వుంది. కాని యిటువంటి విషత్కర పరిస్థితులలో గాంధీగారు చెప్పినటువంటి పద్ధతులను అనుసరించడమనేటటువంటిది దురదృష్టవశాత్తూ లేకపోవడం చాలా చింతించవలసినటువంటి విషయం. అకాలీ, నౌకాలీ యాత్రల సందర్భంలో వెళ్ళేటప్పుడు గాంధీగారికి "మీరు అక్కడికి పోకండి, తప్పకుండా మిమ్మల్ని చంపుతారు. మీ ప్రాణం పోతుంది. మీరు వెళ్ళకూడదు" అని ఎంతో మంది చెప్పినప్పటికీకూడా అక్కడ మానవ కళ్యాణంకోసం, మానవ హత్యాకాండను ఆపడానికి నేను ఆపదలపాలైనా సరే వెళ్ళితీరుతామని" చెప్పి గాంధీగారు వెళ్ళారు. వీరు గాంధీగారి శిష్యులని చెప్పుకొనేటటువంటివారు యిటువంటి ఆరాచకం బయలుదేరినప్పుడు వెంటనే ప్రజల మధ్యకు వెళ్ళి, యిదీ పరిస్థితి, మేము వున్నాం తప్పకుండా మిమ్మల్ని సమర్థించడానికి కావలసినటువంటి చట్టాలను చేయడానికి పూనుకుని మీ హక్కులను సమర్థిస్తామని చెప్పి శాంతియుత వాతావరణాన్ని ఏర్పాటుచేయడానికి ప్రయత్నించడం మాని ఎక్కడెక్కడో కూర్చుని అల్లరులు ముగిసిన తరువాత, కొంత మంది ముసుగు వీరులు అల్లరులు రెచ్చకొట్టి ఆ అల్లరులు ముగిసిన తరువాత ప్రశాంతం కావాలని సమైక్యంకోసం స్టేట్ మెంట్లు యివ్వడమనేటటువంటిది చాలా దురదృష్టకరమైనటువంటి విషయం. అంతేకాదు. ఇటువంటి పరిస్థితులలో, యిప్పటికైనా మించింది లేదు. సమైక్యంగా అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులూ చేరి ఆంధ్ర ప్రదేశ్ సేన అనో, లేకపోతే తెలుగు బిడ్డల సేనఅనో, లేకపోతే ఒక సేనగా గ్రామగ్రామాన బయలుదేరతీసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జరిగినటువంటి అభివృద్ధి ఏమిటో.....

శ్రీ సి. వి. కె. రావు :—సేన అనే పేరు వద్దు యింకోపేరు పెట్టండి.

శ్రీ కె. అంజనరెడ్డి :—శాంతిదళం అంటారా పోనీ.

శ్రీ సి వి. కె. రావు :—బాగుంది.

శ్రీ కె. అంజనరెడ్డి :—ఆ విధంగా ఒక శాంతిదళాన్ని ఏర్పాటుచేసి అందరమూ కూడాను గ్రామగ్రామాన కాలినడకనైనాసరే పయనించి ప్రబోధం చేస్తూ యిది జాతి సమైక్యతకోసం ఎంత మంది త్యాగం చేశారు, ఆ త్యాగధనంతో సాధించుకున్నటువంటి రాష్ట్రం చిన్నాభిన్నం కావడానికి వీలులేదు. వారిని సమర్థిస్తూ మనం పురోభివృద్ధి గాంచడానికి ప్రయత్నించాలి. ఈ హక్కులను రక్షించడానికి "యిదిగో మీకు రావలసినటువంటిది 84 కోట్ల చిల్లర మీకు వెంటనే ఈ ప్రణాళికలోనైనా సరే కేటాయించి మొత్తం మీ ప్రాజెక్టులకోసం ఖర్చు పెడతాం. మీకు రావలసినటువంటిది యింకేమైనా వుంటే దానిని మీకు యిస్తామని వాటి వన్నిటినీకూడా యివ్వడానికి సిద్ధంగా వున్నామని చెప్పాలి. అంతేకాదు, కొన్ని ప్రత్యేక తెలంగాణా అనేటటువంటి తీర్మానాలు ముందు మంత్రులుగా నున్నటువంటి వాళ్లు M. L. A లుగా వున్నటువంటి వాళ్ళే పదవ్వులుగా అధ్యక్షతవహించి, చేస్తున్నారంటే వారు యింతకాలం మంత్రులుగా నున్నప్పుడు ఈ తెలంగాణా పరిస్థితినిగురించి, ఆ పనులు దుర్భినిదొరకనప్పుడు ఏమి చేశారనేటటువంటి ప్రశ్న కాదు, యిది స్వార్థంతో అధికారం రాలేదనేటటువంటి అధికార వ్యామోహంతోటి, బాధతోటి ఈ రకమైనటువంటి విచ్ఛిత్తికి దారి తీయడం

చాలా చింతించవలసినటువంటి విషయం. ఇక ముందైనాసరే ఆ పద్ధతిని మాని జాతి పురోభివృద్ధికి ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను; ఈ బడ్జెట్ విషయంలో రాయలసీమకు కేటాయించినటువంటి మొత్తం ఎక్కడో ఒక మూలకి గురిపెట్టి బాధపడుతుండేటటువంటి ప్రాంతాల పురోభివృద్ధికి సంబంధించినంతవరకు తక్కువ అని చెప్పబడుతుందనేటటువంటి ఆశ మాకు ఏమాత్రం కన్పించడం లేదు. దురదృష్టవశాత్తూ క్రితం సంవత్సరమున్నటువంటి 45 కోట్ల చిల్లర లోటు కూడా సంవత్సరం కూడా కొనసాగడం అనేటటువంటిది చూస్తే ముందు ప్రణాళికలోకూడా అభివృద్ధి జరుగుతుందనేటటువంటి ఆశ లేదు. ఆ పరిస్థితిలో కాకుండా కేంద్రంతోపోటీ వచ్చినా సరే, 6 వందల కోట్ల రూపాయలు వారు యివ్వడానికి సిద్ధంగా లేరు కనుక, వారితో పోరాడి ఆ డబ్బును సాధించుకొని మా వెనుకబడిన జిల్లాల అభివృద్ధికోసం ప్రయత్నిస్తారని, ప్రత్యేకించి రాయలసీమ జిల్లాలోని కరువు నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని నేను ఆశిస్తూ ముగిస్తున్నాను.

శ్రీ జి. సత్యనారాయణరావు (యల్లంకి): అధ్యక్ష, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును సమర్థిస్తూ తమద్వారా ప్రభుత్వానికి కొన్ని విషయాలు మనవి చేస్తాను. మనం ఒకే భాష, ఒకే సంస్కృతి అనే నినాదాలు చేసి ఎంతో మహత్తర కృషిద్వారా ఆంధ్రప్రదేశ్‌ను సంపాదించగలిగాము. 1956 లో ఒక జెంటిల్‌మన్ ఆగ్రిమెంటును సూత్రంగా చేసుకుని ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగింది. తదనంతరం ఈ రోజు ప్రజానీకందృష్టికి వచ్చే విషయాలకు ముఖ్యకారణమేమంటే 1956 జంటిల్‌మన్ ఆగ్రిమెంటు సక్రమంగా క్రియారూపంలో జరగలేదని ప్రజానీకంలో ఆవేశం వస్తోంది. ఇక్కడున్న నిధులను తెలంగాణాలో ఖర్చుచేయలేదని, ఆంధ్రలో ఖర్చుచేశారని సర్వి సెస్‌లోన్యాయం జరుగలేదనే విషయాలు మా దృష్టికి తెస్తున్నాను. ముఖ్యంగా 19వ తేదీన అన్ని పార్టీలు జడ్జిమెంటు ప్రకారం ఒక అగ్రిమెంటు జరిగిన తరువాత ఇది ఎందుకు జరిగిందంటే ఎపుడయితే కౌంటర్ ఏక్షన్ గుంటూరుకు కేపిటల్ పోవాలి ఇంకా ఏమో కావాలనే నినాదాలమూలంగానే అల్లరులు జరిగాయని చెప్పగలను. కేపలం కమిషనుద్వారా అయితేనేమి, గెజిటెడ్ పోస్టులు అయితేనేమి, డైరక్టరు పోస్టులయితేనేమి, సెక్రిటరిలపోస్టులయితేనేమి వాటికి కూడ యస్. జి. ఒ పోస్టులకున్న రేషియో ఎందుకుండరాదని విద్యార్థులు, ప్రజలు మాదృష్టికి తెస్తున్నారు. అందుచేత విద్యార్థులు సెపరేట్ తెలంగాణా అనే నినాదాలు చేస్తున్నారు. అది జాగ్రత్తగా ఆలోచించాలి. కేవలం సర్వి సెస్‌లో న్యాయంకలుగచేస్తున్నామనుకుంటే మాత్రం ప్రజలలో సైకాలజీ పోయేట్లులేదు. ఒక రోగికి జబ్బుపోవాలంటే సరిగా పరీక్ష చేయాలి. అలాగే ప్రజలలో విశ్వాసం తీసుకురావలసిన అవసరముంది. అది తీసుకురానంతవరకు ఇపుడున్న ఉద్రిక్త పరిస్థితులు తగ్గేట్లులేవు. కనుక పెంటనే ప్రజలలో సైకాలాజికల్ ఎఫెక్టు వచ్చేట్లు చూడాలని కోరుతున్నాను. నాకు తోచిన సజషనులు ప్రభుత్వం దృష్టికి తెస్తాను. తెలంగాణా రీజినల్ కమిటీ రిపోర్టు ఇచ్చినప్పటికి సభానదురు క్రిటిసైజు చేస్తూ స్టేటుమెంటు ఇచ్చినప్పటికి ఏదో కేబినెట్టులో ఇది ఛాలెంజ్ చేయలేదనే దృష్టి విద్యార్థులలో వచ్చింది. కనుక సైకలాజికల్ ఎఫక్టు క్రియేట్ చేయాలంటే తెలంగాణా రీజినల్ కమిటీ చైర్మనుకు కేబినెట్‌లో ఒక ప్లేసు కల్పించాలి. ఒక ఎక్స్ అఫిషియో మెంబరుగా అందులో పార్టిసిపేటు చేసేట్లు

చూచాలి. రెండవది తెలంగాణా కాన్‌స్టిట్యూటివ్ కమిటీ ఒకటివేసి అందులో ఉస్మానియా యూనివర్శిటీ స్టూడెంట్సుకు, తెలంగాణా పేపర్లను కోరేవారిని, యన్. జి ఒ లను, యం యల్. ఎలను ఆ కమిటీలో వేసి యీ రోజు ప్రజల డిమాండ్సు ఏమిటి తెలంగాణా వారు కోరేదేమిటి జాగ్రత్తగా పరిశీలించాలని కోరుతున్నాను. మూడవది : ఇప్పటివరకు తెలంగాణా బడ్జటు ఇమ్మని కోరుతున్నాము. కాని ఇంతవరకు ఆచరణలో లేదు. కన్‌సాలిడేటెడ్ బడ్జటువస్తే మేముకూడ ప్రజల ముందుకువెళ్లి ఆయ్యా ప్రభుత్వం చేస్తున్నారు, మీరుపొరపడుతున్నారు అని చెప్పడానికి అవకాశముంటుంది కాబట్టి పెండరేటు బడ్జటు తెలంగాణాకు ఉండాలనికోరుతున్నాను. నాలుగవది : సర్వీసెస్‌కి 2:1 రేషియో అంటున్నారు. గెజిటెడ్ ఆఫీసరుల విషయంలో హెడ్స్ ఆఫ్ ఆఫీసరుల విషయంలో తెలంగాణాకు న్యాయం జరగాలి. వారికికూడ ఇదే రేషియో పెట్టాలని కోరుతున్నాను. మేము కోరేది విశాలాంధ్రే, కాని తెలంగాణాకు ప్రొటెక్షన్ తప్పకుండా ఉండాలి. కాబట్టి ఇమిడియట్ స్టెప్స్ తీసుకోవాలనికోరుతున్నాను. కొత్తగూడెంలో ఫెర్టిలైజరు ఫ్యాక్టరీ కావాలని నిపుణులకమిటీ రికమెండ్ చేసింది. కాని ఆ ఫ్యాక్టరీ మా ఖమ్మం జిల్లానుంచి ఎక్కడికో పోతున్నట్లు కనిపిస్తోంది. నాలుగయిదు వందల ఎకరాల భూమి తీసుకున్నారు. కనుక న్యాయంగా ఫెర్టిలైజరు ఫ్యాక్టరీ కోల్ బేసిన్ మీద వచ్చేట్లు చూడాలని కోరుతున్నాను. ఆలాగే బయ్యారం, ఇల్లందు తాలూకాలలో పిగ్ ఐరన్ ఫ్యాక్టరీ కావాలని కోరుతున్నాను. ఒక వైపు అధికోత్పత్తి కావాలంటూ వ్యవసాయ దారులకు దారుణమైన పరిస్థితులను కలుగచేస్తున్నాం. పంటలభీమా పథకం చూద్దాం. అది వచ్చినప్పుడే రయితులు న్యాయం జరిగిందని అనుకుంటారు. కాని ఏదో ఒకటి చేస్తే కుదురదు. ఇల్లందులో ప్రతి సంవత్సరం సుమారు 30–40 గృహదహనాలు జరుగుతాయి. ఇదివరకే ఫైర్ స్టేషనుకావాలని కోరుతూ అర్జీపెట్టినాను. ప్రభుత్వం వెంటనే చర్యతీసుకోవాలని కోరుతున్నాను. మాకు పూరి ఎక్స్‌ప్రెస్‌లేనందువలన ప్రతిస్టేషనునుంచి కంప్లయింట్సువస్తున్నాయి. పూరీ ఎక్స్‌ప్రెస్ లేనందువలను, గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లేనందువలన ప్రజలు కష్టపడుతున్నారు. పూరీ ఎక్స్‌ప్రెస్ తక్షణమేవేసి ప్రజల కష్టాలు తీర్చమని కోరుతున్నాను.

శ్రీ వి. రామారావు (విజయనగరం) :—అధ్యక్ష, ఇపుడు ఈ కల్లోలాలకు కారణం ఎవరెన్ని చెప్పినా నాకుమాత్రం ఒకటే తోస్తున్నది. అదేమంటే 95వ మోషన్‌క్రింద ముఖ్యమంత్రిగారు ఇచ్చిన జవాబు ఆయనచెప్పినట్లుగాకాకుండా ఇంకొక రకంగాచెబితే చాలచక్కగా ఉండేది. ఇంతమంది ఇన్నిరకాలుగా చెప్పినప్పుడు ఆయన ఆలోచించి రిజైన్ చేయడంలో విజ్ఞత చూపిస్తే ఆయన ఉండే స్థానానికి, ఆయన పదవికి చాల పన్నె తెచ్చేది. ఎందుకంటే ఇపుడు వచ్చే శాసనసభ్యులకుగాని, కొత్తగా వచ్చిన శాసనసభ్యులకుగాని ఏమీసంబంధంలేని అగ్రిమెంటు జరిగి దానిపరిణామాలు అనేకరకాలుగా ఉన్నప్పుడు ఆయన ఒకటే చెప్పవలసివుండేది. ప్రజలుగాని యీ జరిగేవిషయాలకు ప్రభుత్వమే బాధ్యత అన్నప్పుడు నేను తప్పకుండా రిజైన్ చేస్తానని ఒకమాట అని ఉంటే ఈ విధమయిన పరిణామాలకు కారణం అయేదికాదు. అట్లాగ చేయనందువలన పొరపాటుఅని చెప్పడమేకాకుండా ఆయనచేసేది అనందర్భం అనికూడా చెప్పాలి. ఇవాళటినుంచి లెక్చరర్సుకూడ స్ట్రయికు ప్రారంభించారు.

విజయవాడలో విద్యుత్ ఉద్యోగులు చేస్తున్నారు. అక్కడ ఒక వ్యక్తి ప్రాణం చాల అపాయకరపరిస్థితిలో ఉన్నట్లు రిపోర్టు వచ్చినా అయన రయిగజేసుకోకుండా సరయిన హామీగా చక్కనిమార్గంగాని సూచించనంచువలన ఆయనే దీనికి కారణమని మనవి చేస్తున్నాను. ఇక మాకు సంబంధించినంతవరకు విశాఖజిల్లాకు జరిగిన అన్యాయం మామిత్రులు చాలమంది చెప్పారు. దానికి కావలసిన వనరులుగాని, అది ఎక్కడున్నదో ఏమూలనున్నదో దాని ప్రగతిగాని, అభివృద్ధిగాని ఏమంత్రికూడ ఒట్టిందుకున్నట్లు కనిపించడంలేదు. ఇప్పటికి లెక్కలుచూస్తే ఆహారధాన్యాల విషయం ఎలాగఉన్నా సీటికి చాల కటకటగా ఉన్నది. అది చాలప్రమాదస్థితిలో ఉన్నది. ఇప్పటికి చెప్పినటువంటి లెక్కచూస్తే ఆహారధాన్యాల విషయం ఎట్లాఉన్నా సీటివిషయం కటకటగా ఉన్నది. ముఖ్యమంత్రిగారు చెప్పిన లెక్కలప్రకారం—రిగ్గు విషయమై విశాఖపట్టణం జిల్లాకు 1 కోటి 20 లక్షలు కేటాయించామని 1 రిగ్ పంపామని చెప్పారు. కాని అది ఎక్కడపనిచేస్తున్నదో తెలియులేదు. ముఖ్యమంత్రిగారు భేదభావంలేకుండా ప్రతిపాంతమందు, ప్రతిజిల్లాయందు సమగ్రమైన దృష్టిఉంచి యీ కార్యక్రమానికి తోడ్పడాలి. లేనిచో యీనాటి ఆందోళనకు యిపన్నీ అగ్నిలో ఆద్యం పోసినట్లు తోడవుతాయి; అటు తెలంగాణా-ఆంధ్ర విభేదాలకు కారకులైనారని ఇతరులు కూడ వారికి 'ఆంధ్ర జిన్నా' అనడం తటస్థిస్తుందేమో. అట్లాంటి భావన ఎవరికీ కలగకుండ వారు 'ఆంధ్ర జిన్నా' కాదు, 'రాయలనాటి తిమ్మరుసు' అనే ప్రఖ్యాతి సంపాదించి సమగ్ర ఆంధ్రప్రదేశ్‌కు మూలకారకులనేమాట చక్కించుకొని ప్రజల మన్ననలను పొందాలని ప్రార్థిస్తున్నాను. గోదావరినదీ జలాలగురించి అనేకసార్లు చెబుతున్నాము. అది శాంక్షన్‌చేస్తే మానమస్యలు తీరిపోతాయి. ఆహారసమస్య, మంచినీటికొరత యిపన్నీ తీరిపోతాయి. అది యీ ప్రణాళికలో చేర్చి ప్రారంభిస్తామని హామీయిచ్చి ప్రారంభిస్తే మాజిల్లాకు కావలసినన్ని సదుపాయాలు లభిస్తాయని భావిస్తున్నాను.

శ్రీ టి. యస్. మూర్తి :—అధ్యక్ష, ఈ Vote on Account Budget మీద మవంచేపే చర్చ అవాస్తవికంగా కనబడుతోంది. తాడూలేదు, బొంగరంలేదు; ఏదో వస్తుందని, మేము అడిగినది వారయిస్తే యింత ఆదాయంవస్తుందని, యింత deficit వస్తుందని, యింత ఖర్చుపెట్టుతామని అనే hypothetical budget మీద యిది అవాస్తవిక చర్య అవుతుంది. ప్లానింగ్ కమీషన్ మనకు ఎంతయిస్తుందో, 5వ ఫైనాన్సు కమిషన్ రిపోర్టువల్ల మనకు ఎంతవస్తుందో తెలియదు. ఏదోవిధంగా యిది సాధిస్తామని అనుకొని అంకెలుతయారుచేసి యీ బడ్జెటు తయారుచేశారు. దీనిలో పస లేదని వారికితెలుసు. ఈ స్టేట్సు, సంటర్లు రిలేషన్సు గురించి చాల కాలంనుంచి నడుస్తోంది. కాన్‌స్టిట్యూషన్‌లో స్టేట్సుకు, వున్నలుపేసే అధికారాలు చాలతక్కువ. యూనియన్‌కు అన్నిరకాల అధికారాలు పెట్టుకొన్నారు. కొన్నింటిని స్టేట్సుకు develop చేయకపోతే మన మున్సిపాలిటీస్‌యొక్క ఆర్థికస్థితివలె ఉంటుంది. స్టేట్సు కూడా గ్రాంట్సుకోసం భిక్షాపాత్ర పుచ్చుకొని సెంటర్‌చుట్టూ తిరుగుతూఉండాలి— అక్కడ ఎవరోమంచివారు ఉంటే యివ్వవచ్చు. లేకపోతే tight fisted మొదార్జీ వంటివారయితే 'ఎవరికీయిచ్చేమ, నాస్తి, ఏమీదొరకదు' పొమ్మంటారు. అటువంటి వారిమీద ఆధారపెట్టుకొని మనం బడ్జెటు తయారుచేస్తే జరిగేది ఏమీఉండదు. ఈ

తెలంగాణా—ఆంధ్ర సమస్యగురించి మొన్న చెప్పాను. ఇప్పుడు తెలంగాణా సర్‌ప్లసెస్ 34 కోట్లు యీ రిపోర్టు ప్రకారం అన్నారు. అది సరిగాచూసి లెక్క చెప్పలేదు. 42 కోట్లు అన్నారు. కాదు, యింకా చూస్తే 45 కోట్లు కూడ ఉన్నదని అన్నారు. ఇదిగాక 12 కోట్లు సెక్యూరిటీస్ ఉన్నవి. అవి ఆంధ్ర ప్రదేశ్‌కు అప్పు తెచ్చుకొనడం కోసం రిజర్వు బ్యాంకుకు చూపించి అప్పులు తెస్తున్నారు. ఇవన్నీ కలిపి 57 కోట్లు అవుతున్నవి. వీటిని తొందర తొందరగా మూడు నాలుగు సంవత్సరాలలో ఖర్చు పెట్టుతామని మొన్న మాట్లాడుతూ బ్రహ్మానంద రెడ్డిగారు చెప్పారు. ఏది ఏమైనాసరే ఖర్చు పెట్టడానికి ప్రయత్నం చేయాలి. ఇక్కడ నుంచి ఎన్నిసార్లో చెపుతున్నాము—ఆంధ్రలో ప్రొహిబిషన్ రద్దు చేయమని. ప్రొహిబిషన్ మీద అక్కడా యిక్కడా ఎవరికీ నమ్మకంలేదు. సాయంత్రానికి అందరూ సీసాదాసులే; ఇది ఎవరిని సంతోష పెట్టను; మొరార్జీగారిని సంతోష పెట్టితే ఏమి యిచ్చాడు; ఇక్కడ కూడా బంద్ చేయమని సలహా యిచ్చాడేగాని సెంటరు నుంచి సహాయం లేదు. ఆయన యివ్వడు, యిచ్చే మనిషి కాదు. ఫైనాన్సు మినిస్టరుగా మన కర్మానికి ఉన్నాడు. ఆయన పోయేవరకు మనకు కష్టాలు తప్పవు. ఈ ప్రొహిబిషన్ మీద ఎవరికీ నమ్మకంలేదు. ఇక లివ్‌సింపతీ ఎందుకు; ప్రొహిబిషన్ తీసివేస్తే మంచిది. ఈ ప్రాంతంలో ప్రొహిబిషన్ లేనందువల్ల యిక్కడ వచ్చిన ఆదాయం అక్కడ ఖర్చు పెట్టుటవల్లనే యింత యీ సర్‌ప్లసెస్ వచ్చాయి. ఆంధ్ర ప్రాంతంలో కూడ ప్రొహిబిషన్ తీసేసి అక్కడ వచ్చే ఆదాయం సంవత్సరానికి 20 కోట్లు చొ।। యిక్కడే ఖర్చు పెట్టితే మూడు సంవత్సరాలలో తీరిపోతుంది. తొందరగా ఆ పని చేయాలి. గోవిందరావుగారు చెప్పినట్లు నాలుగు వేల సూపర్ న్యూమరీ పోస్టు క్రియేట్‌చేసి తెలంగాణా వారికి యివ్వండి. ఇంకొక సూచన: తెలంగాణా మంత్రులు అందరూ తెలంగాణాలో తిరిగే పరిస్థితి లేదు. ఆంధ్ర మంత్రులు ఆంధ్రలో తిరిగే పరిస్థితి లేదు. అది సాధ్యంగాదు. తెలంగాణా మంత్రులందరూ అపోజిషన్‌లోని పెద్దలను కూడ తీసుకొని ఆంధ్ర ప్రాంతం వెళ్ళి అక్కడ ప్రజలకు యీ విధంగా మాకు యిటువంటి అన్యాయాలు జరిగాయని డబ్బు ఖర్చు పెట్టుటలో, ఉద్యోగాలలో అన్యాయాలు జరిగాయని నచ్చచెప్పడానికి ప్రయత్నించండి. అదే విధంగా ఆంధ్ర మంత్రులు బ్రహ్మానందరెడ్డిగారితోసహా లచ్చన్నగారు మొదలైనవారిని కూడ తీసుకొని తెలంగాణాలో తిరిగి, యీ ప్రాంతానికి జరిగిన అన్యాయాలు వప్పుకొన్నామని, యీ విధంగా చర్యలు తీసుకొంటామని, యింతకాలంలో చేస్తామని పల్లెపల్లెలకు తిరిగి ప్రజలకు చెప్పి తగిన నమ్మకం కలగజేయడానికి ప్రయత్నం చేస్తే యీ సమస్య పరిష్కారం అవుతుంది.

మా నియోజకవర్గంలో water supply గురించి చూస్తే ఒక్క ఆర్డగంట పేపు ప్రొద్దున నీరు వదులుతున్నారు. రెండు రిగ్స్ వచ్చాయి. 24 బోరింగ్ చేస్తామన్నారు; అందులో 8 అయినాయట. 4 లక్షల గ్యాలన్సు నీరు వస్తుంది అంటున్నారు. మాకు 20, 30 లక్షల గ్యాలన్సు కావాలి. రిగ్స్ వస్తే సబ్‌మెర్జిబుల్ పంప్స్ ఉండవు; అవి ఉంటే electricity ఉండదు. దానికి కాగితాల మీద మూడు లక్షలు, నాలుగు లక్షలు శాంక్షన్ అయిందంటారు. క్రింద release కాదు. పెద్దలైనవారు Agro-Industries Corporation పెద్ద, Electricity Board పెద్ద, అక్కడకు వచ్చి

మకాం పెట్టి తొందరగా చేయిస్తే తప్ప అది జరగదు. ఇది జరగకపోతే మాబోటి వారు బజారులో కూర్చొని, సత్యాగ్రహం చేసే పరిస్థితి ఏర్పడుతుంది. ఉన్నదానితో బాటు యింకొక కొత్త ఆందోళన బయలుదేరుతుంది. ఏనుక యిది తొందరగా పరిష్కారం చేయాలని కోరుతున్నాను. అక్కడ పోస్టుగ్రాడ్యుయేట్ సెంటర్‌కు 8 లక్షలు యిస్తామన్నారు. వారికి కొంపలు లేవు, అద్దె కొంపలలో ఉంటున్నారు. 4 లక్షలే release చేశారు. తొందరగా అంతా release చేస్తే జూలై వరకు బిల్డింగ్సు వస్తాయి. హాస్టల్ అవసరం ఎంతైనా ఉన్నది. తగిన డబ్బు యివ్వకపోతే యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ యిచ్చేది ఉండదు. ఉస్మానియా యూనివర్శిటీ మాదిరి Foundation Grant ఏర్పాటు చేస్తే ప్రతి సంవత్సరం పెంచితే కాకతీయ యూనివర్శిటీ వస్తుంది. అది యీ లాంటిని చల్లబరచడానికి ఉపయోగిస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వర్లు (గురజాల) :—అధ్యక్ష, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నేను బలపరుస్తున్నాను. కొందరు మిత్రులు మన ముఖ్యమంత్రిగారు రాజీనామా చేయాలని చెబుతున్నారు. అయితే మొన్ని అవిశ్వాస తీర్మాన ప్రతిపాదనలో—ముఖ్యమంత్రిగారికి ఎంతవరకు బలం ఉన్నదో ప్రజలు తెలుసుకొన్నారు. అది తెలిసిన తర్వాతకూడ కొంతమంది సభ్యులు ముఖ్యమంత్రిగారు రాజీనామా ఇవ్వాలని ప్రతిపాది అనటం బాగా లేదని అనుకొంటున్నాను. ఆంధ్ర-తెలంగాణాకు సంబంధించి జనవరి 19 వ తేదీనాడు అన్ని పార్టీలవారు పెద్దలు ఒక నిర్ణయం తీసుకొన్నారు. ముఖ్యమంత్రిగారు ఆ నిర్ణయం ప్రకారం హామీ ఇచ్చి కాను చేస్తానంటున్నారు. ఇక తతిమ్మావారు అందరూ దానికి తోడ్పడి ఐక్యతగా చేయాలని నా ప్రార్థన. మా కాన్‌స్టిట్యుయన్సీలో కృష్ణా బోర్డర్‌లోని కొన్ని గ్రామాలలో మంచినీటి బావులలో నీరు లేదు. వాటికి రిగ్స్ ద్వారా మంచినీరు ఇప్పించవలసిందిగా కోరుతున్నాను. నాగార్జునసాగర్ ఆయకట్టుకు ఏప్రియల్ 15 వరకు నీరు ఇస్తామని ఇదివరకు చెప్పారు. రెండవ పంటకుగాను ఏప్రియల్ ఆఖరువరకు నీరు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. కాబట్టి ఏప్రియల్ ఆఖరువరకు నీరు ఇప్పించాలని కోరుతున్నాను. ఇపుడు కొత్త నీటి వనరులు వచ్చాక, బండ్లు పశువులు పోవటానికి మార్గం లేక, ఆయకట్టు రోడ్స్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎరువులు తెచ్చుకోటానికి, ధాన్యం తోలుకోటానికి వీల్లేక బాధపడుతున్నారు. ఆయకట్టు రోడ్సు వెంటనే పూర్తి చేయాలని ప్రార్థిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞత తెలుపుతున్నాను.

శ్రీ జి. సూర్యనారాయణ (పాయకరావుపేట) :—అధ్యక్ష, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును బలపరుస్తున్నాను విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో గత నాలుగైదు సంవత్సరాలనుండి వర్షాలు లేకపోవటంవల్ల యీ సంవత్సరం ఆ జిల్లాలో మంచినీటి కొరత ఏర్పడింది. నాలుగైదు సంవత్సరాలనుండి పంటలు పోవటంవల్ల ఆహారధాన్యాల విషయంలోకూడ ప్రజలు చాలా ఇబ్బందులకు గురౌతున్నారు. విశాఖ, శ్రీకాకుళం జిల్లాలు కొస జిల్లాలు అయిపోయాయి. ఈ కొస్త జిల్లాలను చూడటానికి మంత్రులుగాని, ప్రభుత్వ అలా కాలాధికారులుగాని చాతీతం చేస్తున్నారు. ఆ జిల్లాలో ఉన్నటువంటి ప్రజల కష్టాలు పెరుగు రోజు రోజుకు తున్నవి. ప్రభుత్వం ఆ రెండు

జిల్లాలలో ఉన్న పరిస్థితి గమనించి—ఆ రెండు జిల్లాలకు కలిపి ఒక అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఈ జిల్లాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నాను. గోదావరి నదిలోని నీరు మూడుపంతులు సముద్రంలోకి వెళ్ళిపోతున్నది. ఒక భాగమే వ్యవసాయానికి అందుబాటులో ఉండి—మిగతా మూడు భాగాలు వృధాగా సముద్రంలోకి పోతున్నది. అందుచేత గోదావరికి పోలవరం దగ్గర బేరేజి కట్టాలని ప్రజలు ఆందోళన చేస్తున్నారు ఈ బేరేజికి కొన్ని వందల కోట్లు ఖర్చుకాదు. 30 కోట్లతో యీ బేరేజి తయారవుతుంది. దానివల్ల తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖ జిల్లాలకు నీరు బాగా సప్లయి అవుతుంది. ప్రభుత్వం వెంటనే అందుకు ఎస్టిమేట్స్ వేయించి తొందరగా యీ బేరేజి కట్టి యీ జిల్లాలలో ఉన్న నీటి కొరత తీర్చాలి. విశాఖ జిల్లాలో పాయకరావుపేట నియోజకవర్గంలో 120 గ్రామాలు ఉన్నవి. ఆ గ్రామాలన్నింటిలో మంచినీటి కొరత ఏర్పడింది. ఇక వేసవికాలం రాబోతున్నది. ఈ ఎండలలో అక్కడ మంచినీరు లేకపోతే ప్రజలు ఇబ్బంది పడతారు. ఆ దగ్గిర ప్రాంతాలలో నదులు లేవు. 20 మైళ్ళు పోతేగాని మంచినీరు దొరకదు. పాయకరావుపేట పంచాయతీసమితివారిని అడిగితే డబ్బులేదంటున్నారు. కలెక్టర్ ఆఫీసులో అడిగితే డబ్బు లేదంటున్నారు. ఈ సమస్య పరిష్కరించటానికి ప్రభుత్వం ఆలోచించాలి.

హరిజనుల అభివృద్ధికి చెందిన కార్యక్రమాలు యీ నాలుగు సంవత్సరాలనుండి తుంటుపడిపోయింది. ఒక ప్రక్క డబ్బు లేదంటున్నారు. ఇంకొక ప్రక్క సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంట్‌లో ఎడిషనల్ పోస్టులు ఏర్పాటు చేశారు. అది చాలా అన్యాయం హరిజనులకు కావలసిన సౌకర్యాలు మాత్రం జరగటం లేదు. ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నట్లు ఉంది. నేను 17 సం. ల నుండి శాసనసభ్యుడిగా ఉండి విశాఖజిల్లాలో 10 గ్రామాలలో కూడ హరిజనులకు ఇండ్లస్థలాలు ఇప్పించలేకపోతే, నేను ఎందుకు మెంబర్‌ను అయినానో తెలియదు. ప్రభుత్వం వెంటనే హరిజనాభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. విశాఖ, శ్రీకాకుళం—యీ రెండు జిల్లాలకు కలిపి ఒక అభివృద్ధి బోర్డు వేయండి. రాయలసీమకు బోర్డు ఉంది. తెలంగాణాకు ఉంది. ఇక, శ్రీకాకుళం, విశాఖ జిల్లాలు ఏమి పాపం చేసినవి. ఆ జిల్లాలలోని 50 లక్షల జనాభాకు నిలవటానికి వీడలేకుండా పోతున్నది. ఆ జిల్లాలో రైతులు తక్కువమంది ఉన్నారు. అక్కడ ఎక్కువమంది హరిజనులు, వ్యవసాయ కూలీలు ఉన్నారు. ఆ వెనుకబడిన జిల్లాంవారికి తక్షణమే ఆహార ధాన్యాల సరఫరా చేయించి, పశువులకు గ్రాసం ఏర్పాటు చేయించి, మంచినీటి బావులు త్రవ్వించి యీ కార్యక్రమాలు వెంటనే చేయాలని కోరుతున్నాను. రిగ్స్ ఇచ్చామన్నారు. అవి ఎక్కడ ఉన్నవో తెలియదు. ఆ జిల్లాకు రిగ్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. బుచ్చిరాయుడు :—అధ్యక్ష, ఈ బడ్జెట్—వోట్ ఆన్ ఎకౌంటు పై మాట్లాడటానికి ఏమీ లేదని అనుకొంటున్నాను. మన రాష్ట్రంలో "మాకు అన్యాయం జరిగిందంది మాకు అన్యాయం జరిగింది" అని ఆందోళన చేస్తున్న పరిస్థితి మనం చూస్తున్నాము. ఇట్టి పరిస్థితి మొత్తం భారతదేశంలోనే ప్రతి రాష్ట్రంలోను ఉంది. ఇదంతా చూస్తే నాకు ఒకటి జ్ఞాపకం వస్తున్నది. కొందరు ఒక ఓడలో ప్రయాణం

చేస్తుంటే—ఆ ఓడ శిధిలం అయిపోతే —ఆ ఓడలోనే అందరూ తిండిలేక చాలా నెలలు బాధపడితే, అందులో చాలామంది చనిపోతే—అఖరుకు ఒక తండ్రి కొడుకు బ్రతికిఉంటే, వారు కూడ ఆకలితో చచ్చిపోయే పరిస్థితి వచ్చినప్పుడు తండ్రియే కొడుకును చంపుకొని తినిప్రసక్షుద్బాధ తీర్చుకొన్న కథ గుర్తుకు వస్తున్నది. మనం ఈ విధంగాఉన్నాము. ఈ అల్లర్లకు ఆది కారణము, ఇవాళ ఎవరికీ ఉద్యోగాలులేవు, ఎవరికి తినటానికి లేదు. ఎవరికీ భావి మీద ఆశలేదు. ఇవాళ వీరుమన సోదరులు అంత ఒకటి—అన్న భావంపోయి, సంకుచిత భావంతో ఎవరి మటుకు వారు ''నేను ఎట్లా బ్రతకాలి''అనేభావంతోఉండి తగాదాలాడుకొంటున్నారు. మనది భారతదేశము,మనమందరం ఆంధ్రులం అన్న భావం పోయి—సంకుచితభావం వస్తున్నది. మనకు స్వతంత్రం వచ్చి 20 సంవత్సరాలైనా, భారతదేశంలో ఏటువంటి అభివృద్ధి జరగలేదని మనకు తెలుసు. పారిశ్రామికంగా మన రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదు. ఏ దేశమైనా ముంచుకుపోవాలంటే, చదువుకొన్నవారందరికి ఉద్యోగాలు దొరకాలంటే ఆర్థికంగా అభివృద్ధి కావాలంటే ఆ దేశం పారిశ్రామికంగా అభివృద్ధి కావాలి. మనరు స్వతంత్రం వచ్చి 20 సంవత్సరాలైనా మన రాష్ట్రానికి సెంట్రల్ గవర్నమెంటునుండి ఒక పెద్ద పరిశ్రమగాని, ఒక పెద్ద ప్రాజెక్టుగాని రాలేదు. ఇక, ఇక్కడ చదువుకొని ఉన్న విద్యార్థులంతా ఏమి చేయాలి, ఎక్కడకు వెళ్ళాలి? ప్రతీ ప్రాంతంలోను ప్రజలలో నిరుత్సాహం నిస్పృహ వస్తున్నది. అభివృద్ధి చెందిన అమెరికా, రష్యా దేశాలలో అనేక భాషలవారు ఉన్నారు. అమెరికాలో 39 రాష్ట్రాలు వున్నవి. అక్కడ ఒక భాషవారికి యింకో భాషవారికి తగాదా లేదు. అక్కడ పుల్ ఎంప్లాయిమెంటు వుంది. మనకు ఎంప్లాయిమెంటుకు అవకాశం లేకపోవటంవల్ల మన బ్రతుకు కోసం ప్రక్కవారిపై దెబ్బలాడటం జరుగుతున్నది, బొంబాయిలో జరిగిన శివసేన వగాదా, హైదరాబాదులో జరుగుతున్న తెలంగాణా కోర్కెలు—వీటన్నింటికి మూల కారణం మన దేశ పురోభివృద్ధి జరగకపోవటమే కారణమని మనవిచేస్తున్నాను. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు, ఆంధ్రులంతా కలిసినప్పుడు జనరల్ అగ్రిమెంటు యిచ్చారు. ఆ అగ్రిమెంటును అమలు జరపలేదనే విషయం మన అందరికి తెలుసు. దానికి బాధ్యులైనవారు ఏవరుఅనేది గమనించవలెనని తెలంగాణాప్రాంతం నాయకులను, ఎమ్. ఎల్. ఏ లను కోరుతున్నాను. వాటిని అమలు జరపడానికిగాని, తెలంగాణా అభివృద్ధికిగాని ఆంధ్ర ప్రజలు ఎవరూ అడ్డు పడలేదు. ఆ రూపాయలు అక్కడ ఖర్చుపెట్టమని ఎవరూ చెప్పలేదు. ఎవరైతే బాధ్యులో వారిని విమర్శించి దానిని సరైన మార్గంలోకి తీసుకురావాలని మనవిచేస్తున్నాను. 19 వ తారీఖున అఖిలపక్ష అగ్రిమెంటు జరిగింది. జరిగిన తరువాత మాకు ప్రత్యేక తెలంగాణా కావాలని కోరుతున్నారు. అది అర్థరహితమని మనవిచేస్తున్నాను. వాళ్ళకు కావలసింది రాష్ట్రం యొక్క అభివృద్ధియా, లేక ప్రత్యేక తెలంగాణా రాష్ట్రమా? అన్యాయాలు జరిగినాయని చెపుతున్నాము. ఆ అన్యాయాలను అన్ని పార్టీలవారు ఒప్పుకొన్నారు. కాబట్టి ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలనే వాదనలో పసలేదని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రి బడ్జెటు పరిస్థితి చూసినట్లయితే ప్రత్యేక తెలంగాణ యిస్తే మాత్రం తెలంగాణ ప్రజలందరికి ఉద్యోగాలు ఇవ్వగలరా అని అడుగుతున్నాను. అది జరగని

విషయం అని మనవిచేస్తున్నాను. మనకు రెవెన్యూ రావడానికి అవకాశం వున్న మద్యనిషేధాన్ని తీసివేయమని చెపుతున్నాను. పంచాయతీరాజ్ ఇన్‌స్టిట్యూషన్స్. పంచాయతీరాజ్ డిపార్టుమెంటులో ఎటువంటి నిధులు లేవు. చాల వేస్టుగా ఉన్నాయి. ఏమి పనిలేదు. ఆ పంచాయతీరాజ్ డిపార్టుమెంటును ఇండియట్‌గా తీసివేయవలెనని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్ష, మంత్రులు ఎవరో ఒకరు ఉన్నారనుకుంటాను. వారికి నా థాంక్స్. అసలు ఈ హౌస్ మీద మంత్రులకు, ఈ కాబినెట్‌కు ఎంత గౌరవం ఉన్నదో ఈ శాసన సభలో వాళ్ళ హాజరుగావడం బట్టి చూస్తే చాల విషాదం కలుగుతున్నది. బహుశ ప్రభుత్వంమీదే కాకుండా దేశంమీద కూడ అంతే అభిమానంతో వ్యవహరిస్తున్నారా అని అనిపిస్తున్నది. అందుచేత ఒకసారి నా విషాదం చెప్పక తప్పదు

ఈ బడ్జెటు ఫిగర్స్ చూస్తే అన్నీ చాల ఆశ్చర్యంగా అవుపడతాయి. క్రిందటి సంవత్సరం మనం బడ్జెటు పాస్ చేశాము. దానిలో నడుస్తున్నాము. దానిలో రూ. 388 కోట్ల బడ్జెటు పాస్ చేస్తే రూ. 99 కోట్లు అప్పులు తీర్చడానికి సరిపోయినాయి. ఈ సంవత్సరం బడ్జెటు రూ. 255 కోట్లలో రూ. 130 కోట్లు అప్పులు తీర్చడానికని అక్కౌంటులో యున్నది. ఇప్పుడు మనలను వోట్ ఆన్ అకౌంటు 187 కోట్ల రూపాయలకు అడుగుతున్నారు. అందులో రూ. 65 కోట్లు అప్పులు తీర్చడానికి సరిపోతుంది. ఈ బడ్జెటు ఫిగర్స్ యిచ్చేటప్పుడు సరైన పద్ధతిలో యిస్తారేమోననుకున్నాను. మనకు సెంట్రల్ గవర్నమెంటు నుంచి వచ్చే డబ్బు అంతా రూ. 12 కోట్లు మాత్రమే వస్తుందని వారు ఎక్స్‌ప్లనేటరీ మెమొరాండంలో చూపించారు. అది ఒక్క ఇన్‌కం టాక్స్. ఎస్టేట్ డ్యూటీ అని నేను అడుగుతున్నాను; కేంద్ర ప్రభుత్వం తమ బడ్జెటులో ఇన్‌కం టాక్సుమీద ఆంధ్రప్రదేశ్‌కు 1969-70 సంవత్సరమునకు అలాట్ చేసిన మొత్తం రూ. 13,49,00,000. బేసిక్ ఎక్సైజ్ డ్యూటీస్ రూ. 19 కోట్ల 27 లక్షలు. అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీస్‌లో రూ; 3 కోట్ల 99 లక్షలు. ఎస్టేట్ డ్యూటీ రూ. 61 లక్షలు. ఇన్‌కం టాక్సు ఎస్టేటు డ్యూటీ యిచ్చేశారు. దాదాపు 22 కోట్లుగా ఉన్నటువంటి బేసిక్ ఎక్సైజ్ డ్యూటీస్‌లో రావలసిన మొత్తం చెప్పలేదు. అవి వస్తాయనుకున్నారా, రారనుకున్నారా? ఇదంతా బడిలో పిల్లలు చెప్పినట్లుగా యున్నది. ఒక సంఖ్య అనుకో. అనుకున్నంత అప్పు యివ్వు. పీకేమి మిగులుతుంది అని. ఇంకేమి మిగులుతుంది? నా నెత్తికాయ మిగులుతుంది. అంతకన్న యింకేమి అవుపడడం లేదు. ఈ బడ్జెటులో ఉన్నది అంతా మేము వస్తుందనుకుంటున్నాము. అది అయినా సరిగా వేయలేదు. మీకు ఎక్కడ నుంచి వచ్చినాయి ఫిగర్స్. సెంట్రల్ గవర్నమెంటు బడెటు వచ్చిన తరువాత మీకు చెప్పినది 22 కోట్ల రూపాయలు. దీనిలో నుంచి మీకు రాకపోవడానికి కారణం ఏమిటి? ప్లానింగ్ మీద ఆశ చూపిస్తున్నారు, మేము నిన్నటివరకు ప్లానింగ్‌మీద చాల ఆశతో ఉన్నాము. నిన్న పేపరు చూసిన తరువాత ప్లానింగ్ ఆశ తీరిపోయింది. ఇవ్వాళ్టి వరకు మన స్టేటుకు పోర్తు ప్లాన్ రాలేదు. సరిగదా, యాన్యుయల్ ప్లాన్ కూడ రాలేదు. రాలేదని

యెందుకు అనుకుంటున్నామో యిప్పుడు తెలిసిపోయింది. మార్చి 22 వ తారీఖున జరపాలి అనుకున్న సమావేశం ఏప్రిల్ నెలకు పోస్ట్‌పోన్ చేశారు. అసెస్ట్‌మెంటు, షిప్ట్ నుంచి పోర్ట్‌ప్లాన్ వస్తుందని చెపుతున్నారు కాబినెట్‌లో డెసిషన్ లేదు. ప్లానింగ్ పుస్తకం తయారు చేయలేదు. యాన్యుయల్ ప్లాన్ తేలలేదు. అసలు అయోమయ పరిస్థితిలో ఉన్నాము. ఆంధ్ర దేశంలో ఉన్న రాజకీయ పరిస్థితి ఎట్లా ఉన్నదో కేంద్రంలో కూడ అంతే అయోమయ పరిస్థితిలో ఉన్నది. అప్పుతెచ్చుకొని తిన్నవాడు అప్పు రాకాపోతే అయోమయ పరిస్థితిలో పడతాడు. ఇప్పుడు మిత్రులంతా మాట్లాడారు. రాయలసీమకు అన్యాయం జరిగింది బాక్‌వర్డ్ ఏరియాస్ సర్కారు జిల్లాలలో అన్యాయం జరిగింది. తరువాత ఉన్న ప్రాజెక్టులనైనా కట్టండి. 12 సంవత్సరాల నుండి ప్లానింగ్ నడుపుతూ రాష్ట్రం నడుపుకూ డబ్బు అంతా ఏమి చేసినదని అడుగుతున్నాను. ఎవరైనా తిన్నారా, బొక్కేశారా, నెక్కలలో తప్పులు ఉన్నాయా. అసలు ఈవిధానమే తప్పా, ఇందుకే ఈ ప్రభుత్వం నిలవబడ్డదా? ప్రభుత్వం యొక్క వ్యవహారం, అకౌంటెన్సీ, అడ్మినిస్ట్రేషన్ సరిగా లేదు. వ్యవహారం సరిగా లేదు. నేను ఒక మాట అడుగుతున్నాను. ఇవ్వాల్టికైనా ఆంధ్ర ప్రదేశ్ వచ్చినప్పటి నుంచి యింతవరకు అయిన ఖర్చు ప్లానింగ్ క్రింద గాని యితరత్రాగాని ఏ ఏ ఏరియాస్‌కు ఏ ఏ అసెంబ్లీ మెంబర్స్‌కు, ఏ ఏ కాంగ్రెస్ అసెంబ్లీ మెంబర్స్ ఏ ఏ మినిష్టర్లు ఎక్కడ ఉన్నారో ఖర్చు వేసి చూపిస్తారా? లేకపోతే ఎవరెవరు తిన్నారో లెక్క చూపిస్తారా? దేశానికి ఏమీ అయింది? రాష్ట్రంలో అభివృద్ధి అవు పడడం లేదనేది మాత్రం ప్రదర్శన అవుతున్నది. మూడు ప్రణాళికల యొక్క ప్రయోజనం, మూడు యాన్యుయల్ ప్లాన్స్ యొక్క ప్రయోజనం, యివ్వాళ మనకై మనం పోట్లాడుకొని డబ్బు ఏదిరా అనుకొనే స్థితికి వస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, మహాత్మగాంధి, జవహర్‌లాల్ నెహ్రూ, దాదాభాయ్ నౌరోజి దగ్గర నుంచి వచ్చిన ప్రభుత్వం స్వరాజ్యాన్ని నిరహించి అందరికి చేస్తాము అన్నటువంటిది కాంగ్రెస్ ఎంత మిజరబుల్ ఫెయిల్యూర్ అయిపోయి భారత దేశాన్ని అధోగతి చేసినదో కంటికి అవుపడుతున్నది. ఆనాడు త్యాగాలతో ఉన్నది. ఈనాడు పంపకాలతో ఉన్నదని క్లియర్‌గా తెలుస్తున్నది. ఇప్పుడున్నటువంటి ఆర్థిక విధానం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు దిచ్చిన ఆర్థిక విధానం యొక్క చిక్కు, ఒకరికి ఒకరికి అనుమానం. యిదంతా రైలులో ఇర్‌క్లాస్‌లో జనం ఎక్కువై కూర్చున్నట్లు, అసలు ఎక్కవలసింది 16 అయితే 50 మంది ఎక్కి, రైల్వే వాడితో పోట్లాడడం పోయి ఒకరు తన్నుకొని ఎట్లా బాధపడుతున్నారో అదే విధంగా యివ్వాళ భారత దేశంలో జనం అంతా బాధ పడుతున్నారు. ఇది కాంగ్రెస్ యొక్క అధ్వాన్నపు పరిస్థితి. దురదృష్టంగా కాంగ్రెస్ స్వరాజ్యం తెచ్చామని చెప్పుకొంటున్నది. గాని వాళ్లలో పంచుకోటానికి తేలక మంత్రులకు తేలక మంత్రులలో మంత్రులకు విశ్వాసం లేక ఈ అయోమయ పరిస్థితిలో భారతదేశాన్ని ఆంధ్రదేశాన్ని కూడా చేశారు. ఒక పద్యం చదివి వినిపిస్తాను. ఆంధ్ర దేశ స్థితి అర్థం అవుతుంది. సీమ సర్కారు మన్యం విజాము వలన దాస్య జనిత వివేదాల వల్ల ఆంధ్ర జాతి మేల్కొని విశాలాంధ్ర కొరకు రొమ్ము విరవక యున్న ఆంధ్రమే మన్న. అక్కడ ఏజన్సీ ప్రాంతం వాడి గతి, యిక్కడ తెలం గాణలో యిదివరకు వెట్టిచాకిరి పరిస్థితిలో నుంచి వచ్చినది, యిక్కడ రాయలసీమలో

ఉన్న పరిస్థితి, ఖర్చు చేయకుండా అంతా ఖర్చు చేస్తున్నాము. ఖర్చు చేస్తున్నాము అంటున్నాను డబ్బు అవుపడుతున్నది. కాని ఏమి అయిపోయింది. ఆ ధాన్య జనిత మనోభావం ఏది ఉన్నదో దానిని కాంగ్రెస్ బలపరచుకొని తమ దాస్యంగా ఉంచుకోవడం వల్ల ఈ పరిణామాలన్నీ వచ్చినాయి. దీనిని వ్యతిరేకించిన ప్రజా స్వామిక శక్తులు కాంగ్రెస్ ఉద్యమాన్ని కాంగ్రెస్ బలాన్ని కొట్టి మళ్లీ ఉద్ధరణ చేస్తే భారత దేశ ప్రజాస్వామ్యం బ్రతుకుతుంది. ఆర్థిక విధానంలో మార్పు వస్తుంది. లేకపోతే ఇంగ్లండ్ అమెరికాకు ఎల్లుండి అమ్ముడుపోయే దురదృష్టకరమైన స్థితి వస్తుంది. అది మాత్రం హెచ్చరికగా ఉండాలని నా సోదర మిత్రులకు చెపుతున్నాను. రైలులో థర్డు క్లాస్‌లో కూర్చొని మనం బాధపడుతూ ఒకరిని ఒకరం తిట్టుకుంటున్నాము. అందరం కలిసి ముందు రైలును ఆపి, బండ్లు సరిచేసుకొని మన యొక్క వస్తువులు వాళ్లు కాజేసినారని తీసుకోగలిగినట్లయితే అప్పటికి మార్పు వస్తుంది. 18 సంవత్సరాలు, 20 సంవత్సరాల పరిపాలనా విధానం ఏ స్థితికి పోయింది అంటే ఒకరిని ఒకరు తన్నుకొనే స్థితికి. ఒకరి మీద ఒకరికి విశ్వాసం లేకుండా పోయే స్థితికి రావడానికి ప్రధానమైనటువంటి కారణం ప్రభుత్వ విధానంలో ఉన్న లోపం అని నేను మనవిచేస్తున్నాను.

(The House then adjourned till Half-past Eight of the Clock on Saturday, the 15th March, 1969).

INDEX TO THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

CONTENTS

Vol. III—No. I

14th Mareh, 1969 (Friday 23rd Phalgun 1890 S. E.

	PAGES
Oral Answer to Questions	1
Business of the House	28
Calling attention to matters of Urgent Public Importance	
re : Maintenance of Buckingham canal from mileage 36 to 175.	24
re : Release of water for Dalva crop in Krishna western delta.	25
Papers laid on the Table :	
